# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 132 | ఆదివారం 11-05 -2025 | పేజీలు : 12 | వెల - 3




# ఖాకీల కలెక్షన్

- పోలీస్ స్టేషన్లలో వసూళ్ల పర్వం
- సీపీ హెచ్చరికలు బేఖాతరు
- మద్యం దుకాణాలు, బార్ల నుంచి నెలవారీలు...
- పిటిషన్ వస్తే పండగే...
- కాసులు ఎవరు ఇస్తే వారికి సపోర్టు
- గుట్టుచప్పుడు కాకుండానే తంతంగం పూర్తి
- మహిళా పోలీస్ స్టేషన్ ఉదంతంతో ఖాకీల అవినీతిపై చర్చ
- చాలా పోలీస్ స్టేషన్లలో అదే పరిస్థితి
- చోద్యంచూస్తున్న స్పెషల్ బ్రాంచి




# పైరవీకారులు!

- ఉమ్మడి తూ.గో. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లకు యమా పైరవీలు
- అయిదేళ్ల తర్వాత పథకం మొదలవడంతో ఎలాగైనా దక్కించుకోవాలని పాట్లు
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల వద్దకు వెళ్లి యూనిట్ల కోసం కొందరు తెగ ప్రయత్నాలు
- పోటీ తీవ్రంగా ఉండడంతో ఉమ్మడి జిల్లాలో 2,732 యూనిట్లకు 13,317 దరఖాస్తులు రాక
- కాకినాడ జిల్లాలో 5,498, కోనసీమ 3,265, తూర్పుగోదావరిలో 4,555 మంది పోటీ
- రూ.10 లక్షల రుణం విభాగంలో ఇచ్చే కారు, గూడ్స్ట్రక్, ఆటోల కోసం అప్పుడే ఖర్చీఫ్‌లు
- నలభై శాతం సబ్సిడీ,బ్యాంకు రుణం 55శాతం వస్తుండడంతో తెగ తాపత్రాయం
- ఇదే అదనుగా రుణం వచ్చేలా చేస్తామంటూ కొందరు చోటా నేతలు కమీషన్ల వసూలు
- రూ.4 లక్షలు సబ్సిడీగా వస్తుండడంతో రూ.లక్ష ఇవ్వాలంటూ దళారుల బేరాలు

నిరుపేద ఎస్సీ సామాజిక వర్గంలో యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ఇటీవల ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ యూనిట్లను మంజూరు చేసింది. అర్హులైన వారికి వీటిని సబ్సిడీ, రుణం ద్వారా ఇవ్వడానికి దర ఖాస్తులను ఆహ్వానించింది. మొత్తం 32 రకాల స్వయంఉపాధి యూనిట్లు, వ్యాపారాలు చేసుకునేం దుకు వీలుగా సబ్సిడీ ప్రకటించింది. అందులోభా గంగా ఐఎస్‌బీ సెక్టార్ టైప్-1 కింద ఫ్లవర్‌బొకేలు, వర్మీకంపోస్ట్ యూనిట్, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, ఎల్‌ఈడీ బల్బుల అసెంబ్లీ యూనిట్, ఫ్లంబింగ్, వా టర్ బాటిల్ రీసైక్లింగ్, వాటర్ రీసైక్లింగ్ యూనిట్లకు రూ.3 లక్షలు ఖర్చుకానుండగా, ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ ఇవ్వనుంది. బ్యాంకు నుంచి 35శాతం రుణం, లబ్ధిదారుడు ఐదుశాతం పెట్టుబడి పెట్టాల్సి ఉంది. టైప్-2 కింద ఫిష్ ఫార్మింగ్, అడ్వంచర్ టూరిజం, సబ్బుల తయారీ, మొబైల్ కార్‌వాష్, బేకరీ, ఫ్లైయా ష్ బ్రిక్ యూనిట్, సెరికల్చర్, వెల్డింగ్, బ్యూటీపా ర్లర్, మెడికల్ ల్యాబ్ వంటి వ్యాపారాలు చేసుకునేవి ధంగా ఒక్కో యూనిట్‌కు రూ.3 లక్షలు కేటాయిం చింది. ఇందులో 40 శాతం సబ్సిడీ, 55 శాతం బ్యాం కు రుణం, ఐదుశాతం లబ్ధిదారుడి వాటా కింద ఈ యూనిట్లను ప్రకటించింది. టైప్-3 కింద రూ.10 లక్షలకంటే ఎక్కువ రుణం విభాగంలో ఈవీ బ్యాటరీ చార్జింగ్ యూనిట్ ప్రకటించింది. రవాణా రంగం విభాగంలో రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల రుణం కింద మూడు చక్రాల ప్యాసింజర్ ఈ-ఆటో, నాలుగు చక్రాల ఆటో, కారు, గూడ్స్‌ట్రక్, వ్యవసాయ విభా గంలో డ్రోన్లు రుణం కింద అందించాలని నిర? యిం చింది. వీటిలో ప్రభుత్వ సబ్సిడీ 40 శాతం, బ్యాంకు రుణం 55 శాతం కింద ఉంది. ఈ నేపథ్యంలో ఈ యూనిట్లు పొందేందుకు మే 10లోగా దర ఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశిం చింది. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలల్లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. వైసీపీ ప్రభుత్వం గడచిన అయిదేళ్లలో ఎస్సీ కార్పొ రేషన్‌ను పూర్తిగా మూసేసి ఎవరికీ రుణం అనేదే మంజూరు చేయలేదు. అయితే ప్రభుత్వం మారడంతో సీఎం చంద్రబాబు ఆదేశాలతో మళ్లీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు ఆదేశించింది. దీంతో ఇన్నేళ్ల తర్వాత పథకం తిరిగి ప్రారంభం కావడంతో భారీగా ఆశావహులు దరఖా స్తులు చేశారు. కాకినాడ జిల్లాకు 798 యూనిట్లు మంజూరవగా శనివారం నాటికి 5,497 మంది దరఖాస్తు చేశారు. కోనసీమ జిల్లాకు 1,043 యూనిట్లకుగాను 3,265 మంది, తూర్పుగోదావరి జిల్లాలో 891 యూనిట్లకు 4,555 మంది పోటీపడ్డారు.ఇన్నేళ్ల తర్వాత పథకం అమలవుతుం డడంతో ఈ యూనిట్లను దక్కించుకునేం దుకు అప్పుడే పైరవీలు తీవ్రస్థాయిలో మొదలయ్యాయి. ఎలాగైనా తమకు పథ కం వచ్చేలా చేయాలంటూ అనేకమంది దరఖాస్తుదారులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఎంపీలతో పైరవీలు చేయిస్తున్నారు. తమకు తెలిసిన నేతలను వెంటబెట్టు కుని అధికారులతో చెప్పాలంటూ తెగ ఒత్తిళ్లు తెస్తున్నారు.




# అమ్మ కల ఇది!

## తిరుపతి నగర కమిషనర్ మౌర్య - కలెక్టర్ వెంకటేశ్వర్

అమ్మకి మరోపేరే త్యాగం. ఓర్పు, నేర్పు.. అమ్మదనంతో అలవోకగా అలవడే లక్షణాలు. బిడ్డల కోసం జీవితంతో పోరాడే ధీశాలి. భూదేవితో తప్ప అమ్మను మరిక దేనితోనూ పోల్చలేం. అందుకే.. 'తానుండలేని తావులో తనకు బదులుగా దేవుడు అమ్మని స ృష్టించాడు' అని చెబుతారు. కని, పెంచిన కష్టం మాత్రమే కాదు.. బిడ్డల బంగారు భవిష్యత్తుకూ అమ్మ రూపశిల్పి. అమ్మ పట్టుదలకూ, ప్రేమకూ, అమ్మకన్న కలలకూ ప్రతిరూపాలే పిల్లలు. అమ్మ తీర్చిదిద్దిన ఈ బిడ్డలు ఐఏఎసలు అయ్యారు. వెంకటేశ్వర్.. తిరుపతి జిల్లాకు పరిపాలనా సార?థ్యం వహిస్తున్నారు. మౌర్య తిరుపతి నగర పాలన బాధ్యతల్లో ఉన్నారు. వీరిద్దరు అమ్మల గురించి ఆంధ్రజ్యోతితో పంచుకున్న సంగతులు.. వారి మాటల్లోనే..

**అమ్మ కల : కలెక్టర్ వెంకటేశ్వర్** నేను చిన్నప్పటి నుంచీ చదువులో చురుకుగా ఉండేవాడిని. అది గమనించిన అమ్మ.. నువ్వు ఐఏఎస్ చేయాలి అనేది. అది చిన్నపుడే నాలో నాటుకుంది. అమ్మకి ఆ కోరిక ఎందుకు కలిగిందంటే.. 2001లో మా సొంత మండలం కొమరోలు (ప్రకాశం జిల్లా) జడ్పీటీసీ స్థానం బీసీ మహిళలకు రిజర్వు అయింది. బీసీ జనరల్ అయివుంటే నాన్న వెంకటయ్య పోటీ చేసివుండేవారు. మహిళకు రిజర్వు కావడంతో అమ్మ పోటీ చేసి జడ్పీటీసీగా గెలిచారు. నాన్న కూడా సర్పంచుగా, జట్పీటీసీగా పనిచేశారు. ప్రజాప్రతినిధులు కావడం వల్ల వారికి కలెక్టర్ వంటి ఐఏఎస్ అధికారులను కలిసే అవకాశం ఉండేది. దాంతో నన్ను ఐఏఎస్ ఆఫీసర్‌గా చూడాలన్న ఆశ, పట్టుదల అమ్మకు ఇంకా ఎక్కువైంది. ప్రతి సందరరేలోనూ ఆ విషయాన్ని గుర్తు చేస్తూ ఉండేవారు. అందుకే మెడిసిన్ పూర్తి చేసినప్పటికీ డాక్టర్‌గా కొనసాగకుండా కేవలం అమ్మకోసమే సివిల్స్

# నిరంతరం నిఘా..




- 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా అప్రమత్తం
- జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు
- ఆలయాల్లో పూజలు, హెూమాలు..
- సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీలు
- జిల్లాలో హెూరెత్తుతున్న జై హింద్ నినాదాలు

దేశ సరిహద్దుల్లో యుద్ధ పరిణామాల నేపథ్యంలో శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలో నిరంతరం నిఘా పెంచి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎస్పీ మహేష్ బీ గితే నేతత్వంలో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో విస్త ృతంగా తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి

# భారత్-పాక్ కాల్పుల విరమణపై సీఎం చంద్రబాబు

- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో సర్వమత సమ్మేళనం
- భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన సీఎం చంద్రబాబు
- "దేశమే ప్రథమం" నినాదంతో సమైక్యంగా ఉండాలని పిలుపు

భారతదేశం, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం శుభపరిణామమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా 'దేశమే ప్రథమం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ దేశాన్ని కాపాడుకోవాలని,



# ఖాకీల కలెక్షన్

కొంతమంది పోలీస్ అధికారుల తీరుతో ఆ శాఖ ప్రతిష' మసకబారుతోంది. న్యాయం కోసం స్టేషన్‌కు వచ్చేవారికి అండగా నిలవాల్సింది పోయి...స్వప్రయోజనాలే పరమావధిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని స్టేషన్లలో అధికారులే స్వయంగా వసూళ్ల బాధ్యతను పర్యవేక్షిస్తుంటే...మరికొన్ని స్టేషన్లలో ఆ బాధ్యతను ప్రత్యేకంగా సిబ్బందికి అప్పగిస్తున్నారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొందరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లతోపాటు కిందిస్థాయి సిబ్బంది బరితెగించి వ్యవహరిస్తున్నారు. ఎవరైనా స్టేషన్‌కు వస్తే వారికి ఏ విధంగా న్యాయం చేయగలమనే దానిపై కాకుండా, ఆ పిటిషన్‌పై ఎలా వ్యవహరిస్తే తమకు డబ్బులు వస్తాయనే దానిపైనే ద ృష్టిపెడుతున్నారు. కమిషనరేట్‌లో ఒకటి, రెండు స్టేషన్లలో మినహా మిగిలినచోట్ల పెద్దఎత్తున వసూళ్ల దందా సాగుతోందని ఆ శాఖ సిబ్బందే చెబుతున్నారు. స్టేషన్‌కు వచ్చే పిటిషనర్ల పట్ల గౌరవంగా వ్యవహరించకపోయినా, న్యాయం చేయడంలో తాత్సారం చేసినా, అవినీతికి పాల్పడినా కఠిన చర్యలు తప్పవని సీపీ శంఖబ్రతబాగ్చి ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నారు. మొదట్లో అందరూ ఎంతో కొంత భయంతో విధులు నిర్వర్తించినప్పటికీ కొంతకాలంగా సీపీ ఆదేశాలను బేఖాతరుచేస్తూ జేబులు నింపుకునే పనిలో నిమగ్నమయ్యారు. కొన్ని స్టేషన్లలో నేరుగా సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులే వసూళ్ల పర్వాన్ని పర్యవేక్షిస్తుంటే, మరికొన్నిచోట్ల నమ్మకమైన ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుల్/కానిస్టేబుల్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నారు. స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాలు, బార్‌ల నుంచి నెలవారీ మామూళ్ల వసూలుకు రెండు నెలల కిందటే శ్రీకారం చుట్టారు. స్టేషన్‌కు వచ్చే సివిల్ కేసులు, కుటుంబ కలహాలు, చీటింగ్ కేసుల్లో బాధితులకు చేయాల్సింది పోయి, తమను ఎవరు ప్రసన్నం చేసుకుంటే వారికి మద్దతుగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇటీవల మహిళా పోలీస్ స్టేషన్‌లో ఒక అధికారిణి వ్యవహారశైలిపై బాధితురాలు నేరుగా సీపీకి ఫిర్యాదు చేయడంతో పోలీస్ శాఖలో వసూళ్ల అంశం మరోసారి చర్చకు దారితీసింది. తన భర్త కుటుంబాన్ని సక్రమంగా పట్టించుకోవడం లేదని, తనను ఇబ్బంది పెడుతున్నందున సన్మార్గంలో పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేస్తే, తనను విడాకులు తీసుకోవాలని సదరు అధికారిణి ఒత్తిడి చేయడంతోపాటు, ఆమె భర్త స్నేహితుడైన వ్యక్తి ద్వారా కూడా ఒత్తిడి చేయించారంటూ బాధితురాలు ఫిర్యాదు చేశారు. సీపీ స్పందించి సదరు అధికారిణి నుంచి ఆ కేసును మరొకరికి బదిలీ చేయడంతోపాటు విచారణ జరిపి తనకు అసలు విషయం తెలియజేయాలని నార్త్ ఏసీపీ అప్పలరాజును ఆదేశించారు. ఈస్ట్ సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న ఒక స్టేషన్ సీఐ నైట్ రౌండ్స్ ఉన్నప్పుడు ఒక హోటల్‌లో కూర్చొని వసూళ్ల గురించి హెడ్‌కానిస్టేబుల్‌తో చర్చించుకుంటారని ఆ స్టేషన్ సిబ్బందే చెబుతున్నారు. స్టేషన్‌లో వసూళ్ల బాధ్యతలు చూస్తున్న సదరు హెడ్‌కానిస్టేబుల్ గతంలో కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో పనిచేసినప్పుడు కూడా ఇలాంటి ఆరోపణలే వెల్లువెత్తడంతో ఈస్ట్ సబ్‌డివిజన్‌కు బదిలీ చేశారు. ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఉన్న ఒక స్టేషన్‌లో ఏఎస్ఐ ఒకరు వసూళ్ల బాధ్యతను భుజానవేసుకున్నారు. వెస్ట్ సబ్‌డివిజన్‌లో జాతీయ రహదారికి అనుకుని ఉన్న ఒక పోలీస్ స్టేషన్‌లో బ్లూకోట్స్ బాధ్యతలు చూస్తున్న కానిస్టేబుల్ వసూళ్ల బాధ్యత చూస్తున్నారు. ద్వారకా సబ్‌డివిజన్‌లోని వాణిజ్య సముదాయాలు కలిగివున్న ఒక స్టేషన్‌లో మరొక కానిస్టేబుల్ వసూళ్ల బాధ్యతలు చూసుకుంటున్నారని ఉన్నతాధికారులకు ఇప్పటికే ఫిర్యాదు అందినట్టు తెలిసింది. ఈ వ్యవహారాలపై సీపీ శంఖబ్రతబాగ్చికి సమాచారం అందించాల్సిన స్పెషల్‌బ్రాంచి విభాగం తన బాధ్యతలను నిర్వర్తించడంతో విఫలమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి స్టేషన్ పరిధిలో జరిగే అన్నిరకాల వ్యవహారాలతోపాటు శాఖాపరంగా అంతర్గత వ్యవహారాలు, అవినీతిపై సమాచారం సేకరించేందుకు స్పెషల్‌బ్రాంచి విభాగం నుంచి ఒక్కో కానిస్టేబుల్ ఉంటారు. అయినప్పటికీ వారు కూడా స్టేషన్ సిబ్బందితో కుమ్మక్కు అయిపోవడం, గతంలో వారు స్టేషన్‌లో అలాంటి విధుల్లో పనిచేయడం వల్లే అవినీతి, నిర్లక్ష్యాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సీపీ స్టేషన్లలోని అవినీతిపై ద ృష్టిసారించాలని నగరవాసులు కోరుతున్నారు. నగరంలోని మద్యం దుకాణాలు, బార్‌ల నుంచి పోలీసులు నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నట్టు నిఘా వర్గాల విచారణలో నిర్ధారణ అయినట్టు తెలిసింది. పోలీసులు తమ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాల నుంచి నెలకు రూ.5,000–8,000, బార్‌ల నుంచి రూ.7,500–10,000 చొప్పున వసూలు చేస్తున్నట్టు గత నెల ఏడో తేదీన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరపాల్సిందిగా స్పెషల్‌బ్రాంచి అధికారులను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి ఆదేశించారు. వారంతా నేరుగా మద్యం దుకాణాల వద్దకు వెళ్లి ఎవరికైనా నెలవారీ మామూళ్లు ఇస్తున్నారా?...అని ప్రశ్నించారు. పోలీసులకు ఇచ్చిన మామూళ్లు గురించి పోలీసులే అడుగుతుండడంతో తమ వ్యాపారానికి ఎక్కడ ఇబ్బంది వస్తుందోననే భయంతో చాలామంది తాము ఎవరికీ ఏమీ ఇవ్వడం లేదని చెప్పారు. మరికొందరు మాత్రం ఆ విషయం తమకు తెలియదని, వేరేవాళ్లు చూసుకుంటున్నారని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. అయితే ఇంటెలిజెన్స్ వర్గాలు మాత్రం దీనిపై లోతుగా విచారణ జరిపినట్టు సమాచారం. వారంతా సాధారణ వ్యక్తుల్లా మద్యం వ్యాపారులతో మాటలు కలిపి మద్యం దుకాణం/బార్ నిర్వహణకు సంబంధించిన సాధకబాధకలను ఆరా తీసినట్టు తెలిసింది. ఈ క్రమంలో పోలీసులకు నెలవారీ మామూళ్లు ఇవ్వాలని ఒత్తిళ్లు పెరగడంతో తప్పనిసరి పరిస్థితిలో చేయాల్సి వస్తోందని చెప్పినట్టు సమాచారం. దీంతో ఆయా వివరాలను ఉన్నతాధికారులకు చేరవేశారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంలో పేర్కొన్నట్టు మద్యం వ్యాపారుల నుంచి పోలీసులు మామూళ్లు గుంజుతుండడం వాస్తవమేనని నిర్ధారించి, సమగ్ర నివేదిక తయారుచేసి ఇటీవల ప్రభుత్వానికి పంపించినట్టు తెలిసింది.

# భారత్-పాక్ కాల్పుల విరమణపై సీఎం చంద్రబాబు





సమస్యలు ఎదురైనప్పుడు భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన ఉదాటించారు. ప్రపంచ శాంతికి ఉగ్రవాదం పెను సవాలుగా మారిందని, ఇది దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో నేడు రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వమత ప్రార్థనా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై ప్రసంగించారు. శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు భారత్, పాకిస్థాన్ దేశాల ఆర్మీ ఉన్నతాధికారులు చర్చించుకుని కాల్పుల విరమణకు నిర?యం తీసుకోవడం ఒక సానుకూల పరిణామమని చంద్రబాబు అన్నారు. ఈ ప్రతిపాదన తొలుత పాకిస్థాన్ నుంచి రావడం, దానికి భారత్ అంగీకరించడం గమనార్హమన్నారు. "మన దేశానికి యుద్ధం చేయాలనే ఉద్దేశం లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది," అని ఆయన తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు 12వ తేదీన పరిస్థితిని సమీక్షించుకుంటారని వెల్లడించారు. ఉద్రిక్తతల కారణంగా నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం చేయాలని సూచించారు. "దేశ సమగ్రత పరిరక్షణకు ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర?యం తీసుకున్నా తెలుగుజాతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంపూర?ంగా అండగా ఉంటారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుదాటించారు. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు అందరూ మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదంపై మన దేశం చేస్తున్న పోరాటానికి అందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పహల్గామ్ ఘటన అనంతరం సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయని కొనియాడారు. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారని, వారిలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ కూడా ఉన్నారని గుర్తుచేశారు. 25 ఏళ్ల వయసులోనే దేశ రక్షణ కోసం, తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని వీరమరణం పొందుతానని చెప్పి, పాకిస్థాన్‌తో జరిగిన పోరులో మురళీనాయక్ అసువులు బాశారని ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఇతర దేశాలను దెబ్బతీయాలనే ఆలోచన భారతదేశానికి లేదని, అయితే మన సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని సీఎం స్పష్టం చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని ఎన్నటికీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశం కోసం పనిచేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, విభిన్న సిద్ధాంతాలు ఉండవచ్చని, కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్తు ద ృష్ట్యా ఎప్పుడూ వెనుకంజ వేయలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మత విద్వేషాలకు తావులేదని, అందుకే అన్ని మతాల ప్రతినిధులతో కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, భారతదేశం చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల్లో ప్రజలు బాంబుల మోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, విద్యార్థులు స్వస్థలాలకు తిరిగి వచ్చారని గుర్తుచేశారు.



# ఊరెళ్తున్నారా...కాస్త చెప్పి వెళ్లండి!

## ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలపై కాకినాడ జిల్లా పోలీసుల విస్తృత ప్రచారం

## ఇళ్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని పిలుపు

## నిఘా కెమెరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచన

పరీక్షలు పూర్తయ్యాయి. స్కూళ్లకు వేసవి సెలవులు ఇచ్చేశారు. సమ్మర్ టూర్లకు చాలా మంది సిద్ధమవుతుంటారు. పిల్లలను తీసుకుని సరదాగా గడిపేందుకు ఊర్లు వెళ్తారు. కొంతమంది నగరాలు, పట్టణాల నుంచి సొంతూళ్లకు వెళితే.. మరికొందరు పుణ్యక్షేత్రాలు, వేసవి విడిదులకు వెళ్లి వస్తుంటారు. ఇక ఇదే అదునుగా చోరులు కూడా రెచ్చిపోతుంటారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుల్ల చేస్తుంటారు. ఏటా వేసవి వచ్చిందంటే చాలు దొంగలకు పండగే.. పొద్దున్న రెక్కీ నిర్వహించడం.. రాత్రికి ఇళ్లను కొల్లగొట్టడమే వీరి పని. అయితే ఇటువంటి చోరీలకు పాల్పడేవారికి చెక్ పెడుతున్నారు కాకినాడ జిల్లా పోలీసులు. ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టం)తో వారి ఆటకట్టిస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈ ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై పోలీసు యంత్రాంగం విస్త ృత ప్రచారం చేస్తోంది. సెలవుల్లో ఊర్లకు, టూర్లకు వెళ్లే వారు కచ్చితంగా ఈ సేవలను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు. మరోవైపు ఈ సిస్టమ్‌పై అవగాహన ఉన్న వారు ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. కాకినాడ జిల్లాలో ప్రస్తుతం 44 కెమెరాలను అందుబాటులో ఉంచారు. కాకినాడ వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, సర్పవరం, ఇంద్రపాలెం, పోర్టు, గొల్లప్రోలు, పెద్దాపురం, సామర్లకోట, తుని పోలీసు స్టేషన్లలో ఈ కెమెరాలను అందుబాటులో ఉంచారు. గతేడాది ఈ సేవలను సుమారు 38 ఇళ్ల యజమానులు వినియోగించుకున్నారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలను అమర్చడమే కాదు.. ఇద్దరు కానిస్టేబుళ్ల నిఘా కూడా ఆ ఇంటి పరిసరాల్లో ఉంటుంది.

**యాప్ కూడా ఉంది...** ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీసు అనే యాప్ కూడా అందుబాటులో ఉంది. ఈ యాప్‌ను మీ మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసి ముందుగా రిజిస్టర్ అవ్వాలి. రిక్వెస్ట్ పోలీస్ వాచ్ అని ఉంటుంది. దానిపై క్లిక్ చేసి మీ వివరాలు, ఇంటి చిరునామా వివరాలు, మొబైల్ నెంబరు పొందుపరచాలి. మీరు ఉండే లోకేషన్ చూపిస్తుంది. తర్వాత మీ మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. అలాగే మీ రిజిస్ట్రేషన్ విజయవంతమైనట్టుగా సాధారణ మెసేజ్ రూపంలో రిజిస్ట్రేషన్ నెంబరు వస్తుంది. ఆ నెంబరును వాచ్ రిక్వెస్ట్ ఫామ్‌లో ఎంటర్ చేసి.. ఎప్పుడు ఊరెళుతున్నారు? ఎప్పుడు వస్తారు? తేదీలను నమోదు చేయాలి. ఆ సమాచారం ఆధారంగా ఎల్‌హెచ్‌ఎంఎస్ సర్వీస్ యాక్టివేషన్ ప్రారంభమవుతుంది.

**ఏమిటిది...ఎలా పనిచేస్తుంది?** ఎల్‌హెచ్‌ఎంఎస్.. ఇది ఓ నిఘా కెమెరా. ఇంటికి తాళం వేసి ఊరెళ్తున్న వారు పోలీసులకు సమాచారం అందిస్తే దానిని ఆ ఇంట్లో ఏర్పాటుచేసి వెళతారు. ఈ సేవలు పూర్తిగా ఉచితం. గరిష'ంగా 15 రోజుల వరకు ఇంట్లో ఈ సిస్టమ్ ఉంచే అవకాశం ఉంది. ఇంటి యజమానులు ముందుగా తమ ఏరియా పరిధిలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తమ ఇంటికి ఎల్‌హెచ్‌ఎంఎస్ సిస్టం అమర్చాలని కోరాలి. అప్పుడు వారు ఈ కెమెరాను ఇంటిలోపల అమర్చుతారు. దొంగలు ఎవరైనా ఇంట్లోకి ప్రవేశిస్తే పోలీసు కేంద్ర కార్యాలయంలో అలారం మోగుతుంది. అంతే కాదు.. ఇంటి యజమాని, సమీప పోలీసు స్టేషన్‌కు కూడా సమాచారం వెళ్తుంది. దీంతో పోలీసులు ఐదు నిమిషాల వ్యవధిలో ఘటనా స్థలానికి చేరుకుని చోరీని అడ్డుకునే అవకాశం ఉంది. దొంగలను కూడా పట్టుకుంటారు.

# పైరవీకారులు!

ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కష్టపడ్డామని, ఇప్పుడు పథకానికి ఎంపికయ్యేలా చేయాలంటూ అధికారులకు ఫోన్లు చేయిస్తున్నారు. ప్ర ధానంగా రూ.10 లక్షల యూనిట్ కింద ఇవ్వనున్న కార్లు, గూడ్స్‌ట్రక్, ఆటోల కోసం పైరవీలు ఎక్కువగా నడుస్తున్నా యి. కాకినాడలో అయితే ఇప్పటికే దర ఖాస్తు రసీదుతో ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి మండలస్థాయి అధికారులకు చెప్పి తమ పేర్లు నమోదు చేయించాలని ప్రదక్షిణలు చేస్తున్నారు. కోనసీమలో యూనిట్లు కొం తవరకు ఎక్కువగా ఉండడంతో గడచిన వారం రోజులుగా ఎమ్మెల్యేల వద్దకు పైర వీకారులు పరుగులు తీస్తున్నారు. అటు తూర్పుగోదావరి జిల్లాలో ఉదయం లేచిం ది మొదలు పలువురు ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి కారు, ట్రక్కు, ఆటో తమకే వచ్చేలా చేయాలంటూ వెంటబడుతున్నారు. దీం తో కొందరు ఎమ్మెల్యేలు చేసేదిలేక అక్క డికక్కడే అధికారులకు ఫోన్లు చేసి ఫలా నా వ్యక్తి తమవారని, కాస్త చూడండం టూ చెబుతున్నారు. ఇదే అదనుగా అధి కారుల వద్దకు సైతం కొందరు దరఖా స్తుదారులు వెళ్లి ఎమ్మెల్యే చెప్పిన వ్యక్తి తామేనంటూ గుర్తుచేస్తున్నారు. ఇలా ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రవాణా రంగం విభాగంలో ఇచ్చే యూనిట్ కోసం తెగ పైరవీలు చేస్తున్నారు. పథకం కింద రూ.10 లక్షల కారు తీసుకుంటే ఎలాగూ రూ.4 లక్షలు ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తుండడంతో ఎక్కువమంది వీటికోసం తెగ పావులు కదుపుతున్నారు. అయితే అనేక నియోజకవర్గాల్లో దరఖాస్తుదారు లపై గురిపెట్టి కొందరు చోటామోటా నేతలు పథకానికి ఎంపికయ్యేలా చూస్తా మంటూ అప్పుడే సెట్టింగ్‌లు చేసుకుంటు న్నారు. రూ.4 లక్షలు ఉచితంగా వస్తున్న నేపథ్యంలో తమకు రెండు విడతలుగా లక్ష ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకుంటు న్నారు. ఇలా ఉమ్మడి జిల్లాలో అనేకచోట్ల ఈ తంతు నడుస్తోంది. అటు పోటీ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రూ.లక్ష ఇచ్చు కుంటే కచ్చితంగా ఎంపికవుతామని కొం దరు నమ్ముతుండడం విశేషం. ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీతో చెప్పి పనిచేయిస్తామం టూ దళారులు వీరికి ఎరవేస్తున్నారు.

# నిరంతర నిఘా..

నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుండడంతో వేములవాడ దేవస్థానంతో పాటు నాంపల్లి గుట్ట, జిల్లాలోని సందర్శన ప్రాంతాలను పోలీసులు తనిఖీ చేశారు. జిల్లాలోని మిడ్ మానేరు ప్రాజెక్టు, అన్నపూర? ప్రాజెక్ట్, ఇతర జనసంచారాలు ఉండే ప్రాంతాలను తనిఖీలు చేశారు. ప్రధానమైన సిరిసిల, వేములవాడ బస్‌స్టేషన్లలో తనిఖీలతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో లాడ్జిలు, హోటళ్లు అనుమానిత ప్రాంతాలపై ద ృష్టి సారించారు. ప్రత్యేకంగా పోలీస్ బ ృందాలు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. హోరెత్తుతున్న 'జై హింద్' నినాదాలు 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావాలి.. దేశం సత్తా చాటాలి, సైన్యం సురక్షితంగా ఉండాలని కాంక్షిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో హోమాలు పూజలు, సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని పలు దేవాలయాల్లో రాజకీయాలకతీతంగా స్వఛ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సైన్యానికి అండగా జిల్లా వ్యాప్తంగా జై హింద్, భారత్ మాతాకీ జై.. నినాదాలతో సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఎటు చూసినా జిల్లాలో ఆపరేషన్ సిందూర్ ఎలా సాగుతోందనే చర్చ కొనసాగుతోంది. బార్డర్‌లో మన జవాన్లు.. ఆపరేషన్ సిందూర్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా జవాన్లు వివిధ హోదాల్లో ప్రాణాలను ప్రాణంగా పెట్టి యుద్ధభూమిలో ముందుకు సాగుతున్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదంపై భారత్ తలపెట్టిన యుద్ధంలో జిల్లాకు చెందిన జవాన్లు భాగస్వాములు అవుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌లో జిల్లా జవాన్లు ఉండడాన్ని తలచుకుంటూ వారి కుటుంబ సభ్యులు, ప్రజలు భావోద్వేగాలకు లోనవుతున్నారు. జిల్లాలో ప్రతి మండలం నుంచి దాదాపు 30 నుంచి 50 మంది వరకు జవాన్లు ఉన్నారు. వీరంతా బార్డర్లలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. కాశ్మీర్, లద్దాక్ తదితర ప్రాంతాల్లో సేవలందిస్తున్నారు.

**తనిఖీలు ముమ్మరం చేశాం.. ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు**

**– జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే** దేశవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం పరిస్థితుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిఘా పెంచామని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని ఎస్పీ మహేష్ బీ గితే కోరారు. శనివారం జిల్లాలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. ప్రజలు ఎక్కువగా గుమిగూడే పర్యాటక ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడిన వెంటనే 100 డయల్ లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూపుల్లో ఫార్వర్డ్ చేయవద్దని, పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్ని నమ్మాలని కోరారు.

# అమ్మ కల ఇది!

వైపు ద ృష్టి మళ్లించా. తొలి రెండు ప్రయత్నాలలో ఆలిండియా సర్వీస్‌సకు ఎంపికైనా అమ్మ కోసమే పట్టుదలగా ప్రయత్నించి మూడవసారి ఐఏఎస్ సాధించా. ఆ క్షణం అమ్మ పడిన సంబరం, సంతోషం వరి?ంచలేను. తనే ఐఏఎస్ సాధించినట్టు ఫీలయ్యారు. ట్రైనీ కలెక్టర్‌గా విధుల్లో చేరిన రోజు నా కుర్చీలో కూర్చోబెట్టినపుడు అమ్మ కళ్లలోని ఆ మెరుపులు చాలు నా జీవితానికి అనిపించింది. అలాగే రిపబ్లిక్ డే ఉత్సవాలలో రాష్ట్రపతి ప్రతినిధిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం, పోలీసు గౌరవ వందనం స్వీకరించడం వంటి సందరాలే ప్రత్యక్షంగా చూసిన అమ్మ గర్వపడిన క్షణాలను ఎప్పటికీ మరచిపోలేను. పిల్లల కోసం ఇన్ని త్యాగాలు చేసిన అమ్మకు సంతోషం కలిగించడం తప్ప ఇంకేం ఇవ్వగలం.. అమ్మ రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది.. ఏ బిడ్డలకైనా!

**పెళ్లికాక ముందే పుట్టినింటి భారం** అమ్మ పేరు కాశమ్మ. నర్సింగ్ కోర్సు చేశారు. ఇంటి పరిస్థితి అమ్మని పెళ్లి కాక ముందే సౌదీ అరేబియాకు చేర్చింది. అప్పటికి అమ్మ వయసు 19 ఏళ్లట. అక్కడ నర్స్‌గా ఉద్యోగం చేస్తూ అమ్మ నాన్నా అమ్మలకు, తోబుట్టువులకు అండగా నిలిచారు. పెళ్లి తర్వాత కూడా చాలా వరకూ వారి మంచిచెడ్డలు పట్టించుకున్నారు.

**చిన్నతనంలో అమ్మను బాగా మిస్సయ్యా!** అమ్మ ఇరవై ఏళ్లు సౌదీ అరేబియాలో ఉద్యోగం చేశారు. పెళ్లయ్యాక, మేము పుట్టాక కూడా అక్కడే కొనసాగారు. ఏడాదికి రెండుసార్లు వచ్చి మమ్మల్ని చూసి వెళ్లేవారు. చిన్నతనంలో అమ్మను బాగా మిస్సయ్యా. నేనే కాదు మా అన్న, అక్కలు అందరికీ ఆ వెలితి ఉండేది. అప్పట్లో అమ్మ మాతో లేకపోవడం వల్ల ఒకటవ తరగతి నుంచే నన్ను హాస్టల్‌లో చేర్చారు. తర్వాత నా చదువంతా అలానే హాస్టల్‌లోనే గడిచింది.

**మాకోసం కెరీర్‌నే వదులుకున్నారు!** మా కోసం అమ్మ తన ఉద్యోగాన్ని, కెరీర్‌ను పూర్తిగా వదులుకున్నారు. నేను హైస్కూలు చదువు స్థాయికి వచ్చేసరికి ఎదిగే వయసులో పిల్లలతో గడపాలని, మా మంచి చెడ్డలు చూడాలని సౌదీ అరేబియాలో ఉద్యోగం వదిలిపెట్టేసి వచ్చేశారు. నిజానికి సౌదీలో ఇరవై ఏళ్ల అనుభవం ఉన్నందున ఇక్కడికి వచ్చాక సిటీల్లో ఏ కార్పొరేట్ ఆస్పత్రిలో అయినా మంచి ఉద్యోగంలో చేరే అవకాశం ఉండింది. కేవలం మా కోసమే అమ్మ అలాంటి ప్రయత్నం చేయలేదు. మాతోనే ఉండిపోయి తన కెరీర్‌నే పూర్తిగా వదులుకున్నారు.

**ఆమె కష్టాలూ, త్యాగాలూ వెలకట్టలేను !** మాది పెద్ద కుటుంబం. ఐదుగురు పిల్లలం. ఒక అన్న, ముగ్గురు అక్కల తర్వాత నేను. అంతమందిని చదివించి పెంచి పెద్ద చేయడం అంటే మాటలు కాదు. అమ్మ ఉద్యోగం వదులుకుని వచ్చేశాక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడ్డాం. వాటి తీవ్రత, అమ్మ పడిన కష్టాల గురించి అంతకుమించి చెప్పలేను. మా కోసం తను పడిన కష్టాలు, చేసిన త్యాగాలకు వెలకట్టలేను.

# తారలు దిగి వచ్చిన వేళ

దివిలో ఉండే తారలంతా భువికి దిగి వస్తే! అందులోనూ హైదరాబాద్‌కు వస్తే!! శనివారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్–2025 పోటీల ప్రారంభ కార్యక్రమం సరిగ్గా అలాగే కనిపించింది. 110 దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొంటున్న ఈ పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దాదాపు రెండున్నర గంటలపాటు ఈ కార్యక్రమం జరిగింది. ఈ పోటీలతో.. ఉద్యమగడ్డ తెలంగాణపై ప్రపంచ దేశాలన్నీ సాక్షాత్కరించాయి. ఆయా దేశాల జెండాలతో వారంతా కలిసి ఒకేసారి ర్యాంపుపైకి రాగా.. భారత్ తరఫున మిస్ ఇండియా నందినీ గుప్తా జాతీయ జెండాతో అందరికీ అభివాదం చేశారు. ఆ ఘట్టం ఉద్విగ్నభరితంగా సాగింది. పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. ప్రపంచ దేశాలు పాల్గొనే మిస్ వరల్డ్ పోటీల్లో భారతదేశ జెండా కనబడగానే "భారత్ మాతాకీ జై" అనే నినాదంతో స్టేడియం మార్మోగింది. తెలంగాణ గేయంతో ప్రారంభమైన 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ కార్యక్రమం.. జాతీయగీతం జనగణమనతోపాటు అంతకుముందు మిస్‌వరల్డ్ గీతం ఆలాపనతో ముగిశాయి. మరోవైపు అందాలబామల ప్రదర్శన మధ్యలో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, వాటి ఔన్నత్యం తదితర అంశాలతో కూడిన కొన్ని వీడియో సందేశాలను ప్రదర్శించారు. మిస్ వరల్డ్–2025 పోటీల సందరరేగా తెలంగాణ సంస్కృతి, పాశ్చాత్య దేశాలకు చెందిన కొన్ని కళలను కూడా ప్రదర్శించారు. పలువురు కళాకారులతో తెలంగాణ రాష్ట్ర గేయం ఆలాపనతో కార్యక్రమం ప్రారంభం కాగా, ఆ తరువాత 250 మందితో ప్రదర్శించిన పేరిణి

# మాతృ దేవోభవ.పితృదేవోభవ ఆచార్య దేవోభవ. అతిథి దేవోభవ

మంత్రాలయం మే10 పల్లె వెలుగు (ప్రతినిధి) మాతృదేవోభవ,పితృదేవోభవ, ఆచార్యదేవోభవ,అతిథిదేవో భవ. చదువులు పూర్తి చేసుకొని వెళ్లే విద్యార్థికి గురువుగారు చేసే ఉపదేశాలు. వేదం ఈవిధంగా చెప్తుందని ఆవిధంగా నడుచుకో అని చెప్పి పంపుతాడు ఆయన.

**ఇవి బహువ్రీహి సమాసాలు.** మాతృదేవో భవ అంటే మాతయే దైవంగా కలవాడు. పితృదేవోభవ అంటే తండ్రియే దైవంగా కలవాడు. ఆచార్యదేవోభవ అంటే చదువు నేర్పిన గురువు దైవంగా కలవాడు. తల్లి దైవంతో సమానం అని కాదు. 1)తల్లియే దైవంగా కలవాడివిగా నడుచుకో అని అలాగే 2.తండ్రియే దైవంగా కలవాడిగా నడుచుకో అని, 3. ఆచార్యుడే దైవంగా నడుచుకో, 4.అతిథులే దైవంగా నడుచుకో ఏపునరాలోచన లేకుండా వీళ్ళ మాట నిర్వర్తించు అది (రాజాజ్ఞ). అనుసరించక పోతే శిక్షే. ఇష్టం ఉన్నా లేకపోయినా చేసి తీరవలసిందే అని అంత గట్టిగా శాస్త్రం చెప్తుంది. జీవితంలో వాళ్ల కష్ట నష్టాల వల్ల తమ ప్రతిరూపమైన బిడ్డలను తమకు ఇష్టమైన పని అది. అధర్మమైనా చేయమని కోరుతారు. అవి చేయడమేనా? మన బుద్ధి ఉండేది ఎందుకు అనిపిస్తుంది.

**భారతంలో తొట్టతొలి కథే ఇది.** కద్రువ అన్యాయంగా వినతను మోసగించడానికి కన్నబిడ్డలను వాడుకొంటుంది . వాళ్లు ఏకంగా ఎరుకగలరె మగువ లెందు అని అంటూ ధిక్కరిస్తారు. ఐనా వినత దాస్యం అనుభవించ వలసి ఉన్నందువల్ల ఒక చోట కొంత మంది నాగులు తల్లిని ప్రాధేయపడి శాపం తగలకుండా ఉచ్చైశ్రవం తోక నల్లగా కనబడేట్టు తోకకు వేలాడి వినతను మోసగించి ఆమెకు దాస్యం కలిగేట్టు చేశారు. తల్లి కద్రువ తన మాట వినని వాళ్ళంతా జనమేజయుడి సర్పయాగంలో భస్మమై పోయేట్టు శపిస్తుంది. కాబట్టి ఇష్టం లేకపోయినా, తల్లి మాట శిరసావహించడం మనుష్య ధర్మం అని ఈకథ సూచిస్తూ ఉన్నది. భీష్ముడు జనకునకున్ స్వామిత్వం తనయోద్దేశమున కలిమి నిత్యము అని అంటాడు. అంటే తండ్రికి కొడుకు మీద ఎపుడూ సర్వాధికారాలూ ఉంటాయి. తండ్రి కొడుకును అది ఎలాంటి పని ఐనా సరే చేయమని ఆజ్ఞాపించవచ్చని. కొడుకు ఆశాసనం అనుసరించ వలసినదే. తప్పదు అని స్వర్గస్థుడైన తండ్రి ఆదేశం పాటించి ధర్మరాజు ఆయన సద్గతి కోసం రాజసూయమే చేశాడు. శ్రీరాముడు సమస్త రాజ్య భోగాలూ విడిచి అరణ్య వాసంచేసి, సత్కీర్తిపొందాడు . తన గురువుగారైన శుక్రాచార్యుల మాటవిని, యజ్ఞం చేసి బలి చక్రవర్తి దేవతలనూ జయించి, త్రిలోకాధిపతి అయ్యాడు. ధిక్కరించి అధోగతి పొందాడు. ఆత్మ హనన కారణమైన దానం చేయడం తప్పు. చేయవద్దని పురోహితుడుగా ఆవంశ శ్రేయస్సుకోరి వామన స్వామికి దానం ఈయవద్దు అంటాడు ఆగురువు. కాదు. ఇచ్చేదే. ఏది ఏమైనా ఇవ్వక ఆగను అంటూ తన మాట మీరిన కారణాన పదవీభ్రష్టుడౌతావుడని ఆగురువు శపించాడు.అది అనుభవించక తప్పలేదు. విష?వుకు ఇచ్చిన దానం అయినందువల్ల ఆయన అనుగ్రహం చేత ఆ సుతల లోకంలో భగవద్రక్షణ లభించింది. గురువైన విశ్వామిత్రుడి ఆదేశం పాటించి స్త్రీ అవధ్య అనే సాధారణ ధర్మం వదలి, లోక కంటకులైన వాళ్లను ఎవరినైనా సరే శిక్షించడం రాజుకర్తవ్యం అనే విశేష ధర్మం అనుసరించాడు శ్రీరాముడు. తల్లిదండ్రులు, ఎపుడూ బిడ్డల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యం చూపుతారు. సుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా న భవతి అని శంకరుల మాట. ఇది ఈ కలియుగంలో చెప్పినదే. మనకాలానికి ఉద్దేశించినదే. కానీ కాలవైపరీత్యం తోఅన్ని ధర్మాలూ అస్తవ్యస్తం ఔతున్నాయి. అవిధేయత యుగధర్మంగా పరిణమిస్తూ ఉన్నది. తల్లిదండ్రులూ,



గురువులూ, ప్రజలకు ఆదర్శంగా కనబడక, అకార్యాలు చేస్తూ దర్శనం ఇస్తూ ఉన్నారు. రాజును చూచి ఇది ధర్మం అని తెలుసుకొనే రోజులు అవి. ఇపుడు ఆపరిస్థితి గూడా లేదు. ఎప్పటికప్పుడు తనకు తోచినది చేయడమే. అర్థచింతనే గానీ ఇహం, పరం అనే విశ్వాసం సడలిపోతూ ఉన్నది. పాప భీతి లేదు. దానికి తోడు తప్పులకు శిక్ష పడదు. అనే ధైర్యమూ. ఇవి పెరిగి పోతూ కడకు తల్లిదండ్రులను, తాతలనూ ఎవరినైనా తిరస్కరించడం, ధక్కరించడం క్షణికావేశంలో అంతం చేయడం వంటి వికృత ప్రకృతి పెరిగి పోతూ ఉన్నది.

# మర్రిపాడులో టిడిపి సభ్యత్వాల కార్డులు పంపిణీ

## 25 బూత్ ఇంచార్జ్ శాఖాపురం.సురేష్



మర్రిపాడు మే 10 పల్లె వెలుగు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం. రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు,మర్రిపాడు మండల మాజీ టీడీపీ అధ్యక్షులు శాఖమూరి.నారాయణ ఆదేశాల మేరకు మర్రిపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు మరియు25 బూత్ ఇంచార్జ్ శాఖాపురం.సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు 25 బూత్ లో టీడీపీ సభ్యులకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా టిడిపి సభ్య త్వాలు కార్డులు ఆపద కాలంలో అమృత వర్షిని వలే ఉపయోగపడతాయని..ఇది కేవలం సభ్య త్వం మాత్రమే కాదు ౦ రాష్ట్ర అభివృద్ధికి, నైతిక రాజకీయాలకు, ప్రజాస్వామ్యానికి చేసిన ప్రతిజ్ఞ అని..సభ్యత్వాల నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలుగు యువత యువనాయకులు కన్నెలూరి. ఏడుకొండలు, కన్నెలూరి. చంద్ర బాబు,కన్నెలూరి. సురేష్,కన్నెలూరి.రమేష్,కన్నెలూరి.మహేంద్ర,పొంగూరు.ప్రసాద్ పాల్గొన్నారు.

# పాకిస్తాన్ దేశం అనేది తప్పుడు సిద్ధాంతాల ప్రాతిపదికగా తయారు చేయబడినదేశం.

మంత్రాలయం మే10 పల్లె వెలుగు (ప్రతినిధి) అవిభాజ్య భారతదేశంలో ఆఫ్ఘన్, తుర్కి,ఇరాన్ తదితర దేశాల మూలాలున్న ముస్లిం జమీందారులు, నవాబులు తదితర సవర? ముస్లింలు బ్రిటిషు వాళ్ళతో స్నేహంగా ఉండే వాళ్ళు. దేశస్వాతంత్ర్యం వచ్చి తమ అస్థిత్వంప్రశ్నార్థకం అవుతుందని గ్రహించి కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకుడైన జిన్నాను రాడికలై జ్ చేసి ముస్లింలకు ప్రత్యేక దేశం కావాలని డిమాండు బ్రిటిష్ వారి ముందుకు తెచ్చారు. నిజానికి కాంగ్రెస్ కి ఇప్పటి ముస్లిం జనాభా ఉన్న భారత్లో కన్న ఎక్కువ ఓట్లు పాకిస్తాన్, బంగ్లాదేశ్ ప్రాంతాలలో ఎక్కువగా వచ్చాయి.అంటే పాకిస్తాన్ బంగ్లాదేశ్ లోని జనాభా కన్నా భోపాల్, జునాగర్ లాంటి ప్రాంతాలలోనే ద్విజాతి సిద్ధాంతం ఎక్కువ మందికి ఆమోదయోగ్యం అయింది. అయినా కానీ బ్రిటీషువారు ముస్లింలీగ్ కు అనుకూలం కాబట్టి దేశాన్ని విభజించారు. ఎక్కువ మంది పేద మధ్యతరగతి ముస్లింలు దేశీయ మూలాలు కలిగిన వారు, పాకిస్తాన్ సవర? పాలక గణం వారిపై అరబ్బు సంస్కృతిని రుద్ది మత విద్వేషం ద్వారా భారత సంస్కృతి మూలాల నుండి వేరుచేయ సంకల్పించింది. కేవలం మతం ఆధారంగా మాతృభాష,వేలసంవత్సరాల చరిత్ర, ప్రాచీన సంస్కృతి వారసత్వాన్ని కాలదన్ను కోవటం ఏజాతికైనఆత్మహత్యా సదృశ్యం. ఇవన్నీ ఎందుకు చెప్తున్నాను అంటే, ఆర్యులు వైదిక ధర్మం, ప్రాచీన సింధూ నాగరికత విలసిల్లిన ప్రాంతం నేటి పాకిస్తాన్ లో ఉంది కానీ వాళ్ళు ఇది మాదే మా పూర్వీకుల సంస్కృతి అని గర్వంగా చెప్పుకోలేరు. కేవలం ఇస్లాంవల్ల వాళ్ళు బిన్ కాసిం అనే అరబ్బు దురాక్రమ దారుడుని గజని మహమూద్ ను, మొఘలును ఎంచుకుని తమ మూల పురుషులుగా భావిస్తారు. పాకిస్తాన్ అణ్వాయుధ రాకెట్ పేరు గోరి?. ఇండోనేషియా అత్యధిక జనాభాఉన్న ముస్లిందేశం అయినా వాళ్ళు తమ పూర్వీకుల హిందూ సంస్కృతిని ద్వేషించి అరబ్బులమనే భావనలో లేరు. ఇదిఉపఖండంలో ఉన్న ముస్లింల దౌరగ్యం మాత్రమే. ముస్లింలే కాదు క్రైస్తవులు దేశం మతం మధ్య అంతరాన్ని గుర్తించక ప్రాచీన సంస్కృతి వారసత్వాన్ని ద్వేషిస్తారు.ఇది సైద్ధాంతిక ద్వేషం. ఈరాచ పుండు మాత్రమే తీవ్రవాదం, యుద్ధాలకు కారణం.

# భారత సైన్యానికి విజయం చేకూరాలని పూజలు



నంద్యాల ప్రతినిధి. మే 10 . పల్లె వెలుగు ):నిమ్మకాయల సుధాకర్ బిజెపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శనివారము ప్రాంతంలో భారత సైన్యానికి విజయం చేకూరాలని మోడీ తీసుకునే ప్రతి నిర?యం విజయపతంలో ముందుకు సాగాలని నంద్యాలలోని స్వయంభు దేవాలయం అయినటువంటి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఇంటి ఆదినారాయణ మరియు అడ్వకేట్ నర్సింగ్ రావు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో అతిథులు డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడిఅమానుషమని ,హేయమైన చర్యని ఈ చర్యకు ప్రతిచర్యగా భారత ప్రధానమంత్రి నాయకత్వంలో సింధూర్ పేరుతో ఉగ్రస్తావరాలను ఏరిపారడం జరిగిందని, ఈ సందరరేగామోడీ కి కృతజ్ఞతలు వారు తెలియజేశారు.మరో అతిథి నర్సింగరావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ఎంతో సుభిక్షంగా, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి పరిస్థితిని చూసి మింగుడు పడలేక దాయాది దేశమైన పాకిస్తాన్ దుశ్చర్యలకు పాల్పడి 26 మంది నీ పొట్టన పెట్టుకున్నటువంటి విషయం అందరికి విధితమే. సింధూర 1.0 విజయవంతంగా నిర్వహించి సింధూర్ 2.0 విజయవంతంగా నిర్వహించాలని మరియు భారతదేశంలోని సైనికులకు గాని పౌరులకు గాని ఎటువంటి ప్రాణనష్టం కానీ ఆస్తి నష్టం కానీ జరగకూడదని వారు కోరుకుని ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించడం జరిగినది. వారు తెలియజేశారు.ఈ కార్యక్రమ నిర్వాకులు నిమ్మకాయల సుధాకర్ మాట్లాడుతూ పాకిస్తాన్ భారతదేశం మీద అనేకసార్ల కవ్వింపు చర్యలకు పాల్పడి సిగ్గు వచ్చినప్పటికీ మరల మరల అలాంటి చర్యలకు పాల్పడుతూ ఉగ్రవాదులను ప్రేరేపిస్తూ అమాయక ప్రజలను ఉగ్రవాదులు చంపడం చాలా బాధాకరమైన విషయం అని, దానికి దీటుగా భారత ప్రభుత్వం ఉగ్రవాదుల స్థావరాలను, ఉగ్రవాదులను ఏరి పారేయడంలి జరిగిందని తర్వాత జరిగేటటువంటి పరిణామాలలో సైన్యం విజయం సాధించాలని ఆంజనేయస్వామి యొక్క ఆశీస్సులు ప్రజల ఆశీస్సులు, వారి సహకారం ఉండాలని, నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండి సైనికులందరూ వారి మార్గదర్శకంలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు స్వామివారికి కుంకుమార్చనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీవీ సుబ్బారెడ్డి, వైవి రమణ, శివరామిరెడ్డి, బాలేశ్వర్ రెడ్డి,రమేష్, గోపి, సుదర్శన్ ఎల్లయ్య ,లక్ష్మీకాంతం, కిరణ్ బలరాం, శివారెడ్డి, రవి, వడ్డే గోపాల్ మరియు రాజేష్ మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# బాధలు లేని మనిషి లేడు .

మంత్రాలయం మే10 పల్లె వెలుగు (ప్రతినిధి) బాధలులేని మనిషి లేడు. మనిషికి బాధలు, జరిగిన సంఘటనలు జ్ఞాపకం వస్తూనే ఉంటాయి. వీటిని ఆపడం కష్టమే కానీ తక్కువ చేయడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. బాగా శరీరశ్రమ చేస్తే బాగా అలసిపోతాః బాగా నిద్ర పడుతుంది. గాఢ నిద్రపోతే బాధలు కొద్దిగా మరచిపోతాం. అలాగే దేవుని ధ్యానం చేయడం ఇంకొక మార్గం. మనకున్న కష్టాలన్నీ దేవునికి నివేదించు కుంటే మనకు ఒక రకమైన ఊరట కలుగుతుంది. మనకు దేవుడు అండ ఉన్నాడన్న ధైర్యం వస్తుంది. అలాగే ప్రాణాయామం, యోగ లాంటివి కూడా మన ఆలోచనలు మన నియంత్రణలో ఉండేలా చేస్తాయి. అప్పుడుకి మన బాధలని కొద్దిగా అయినా మనం మరిచిపోవచ్చు.

# డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణరెడ్డిని సన్మానించిన యువ నాయకుడు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి.



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 10 కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్గా ఎన్నికైన సూర్యనారాయణ రెడ్డి ఈరోజు కడప జిల్లా ప్రొద్దుటూరులోని స్థానిక టూ టౌన్ బైపాస్ నందు గల యువ నాయకుడు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి కార్యాలయం నందు యువ నాయకుడు భూమి రెడ్డి సూర్య ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ..ఈ సందరరేగా భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి డిసిసి బాంక్ ఛైర్మెన్ సూర్యనారాయణ రెడ్డికి శాలువా వేసి సన్మానించారు .డీసీసీ బ్యాంకు చైర్మన్గా ఎన్నికైన సూర్యనారాయణ రెడ్డికి భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భూమి రెడ్డి సూర్య ప్రతాపరెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు

# అమ్మ అనురాగం.... సూక్ష్మ కళ... భళా



-కళారత్న చింతలపల్లె కోటేష్ అద్భుత చిత్రం

నంద్యాల ప్రతినిధి. మే 10 . పల్లె వెలుగు ):అంగుళం సైజులో అమ్మ ప్రేమ గురించి అరవై సూక్ష్మ చిత్రాలు నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు రాష్ట్ర ప్రభుత్వ కళారత్న చింతలపల్లె కోటేష్ ప్రపంచ మాతృదినోత్సవం పురస్కరించుకొని కేవలం అంగుళం పొడవు వెడల్పు గల డ్రాయింగ్ చార్ట్ పీసు మీద తల్లి ప్రేమ గురించి 60 సూక్ష్మ చిత్రాలను వాటర్ కలర్స్ తో మైక్రో బ్రష్ ద్వారా 2 గంటల సమయంలో వేశారు. ఈ చిత్రంలో బిడ్డలపై తల్లి మమకారం ఎలా ఉంటుందో చూపించారు. మనషులతో పాటు పక్షులు, పశువులు, జంతువుల్లో కూడా తల్లి బిడ్డలపై మమత ఉంటుంది కాబట్టి వాటిని కూడా చిత్రంలో చూపించారు. సృష్టిలో ప్రతి ప్రాణికి మూలకారణం అమ్మ. అందుకే అమ్మను మించినది ఏది లేదంటారు. నవమాసాలు మోసి, కని, పెంచి కంటికి రెప్పలా కాపాడుతుంది అమ్మ. అమ్మ ఒక తల్లిగా, ఒక స్నేహితునిగా, ఒక మార్గదర్శిగా, ఒక గురువుగా పుట్టినప్పటి నుండి ప్రతి అడుగులో అమ్మ నీకు తోడుగా ఉంటుంది. బిడ్డ అనారోగ్యం వున్నప్పుడు అమ్మ కంటికి కునుకు ఉండదు. ఒక మాటలో చెప్పాలంటే అమ్మ ఒక దేవత. అందుకే ఈ చిత్రంలో అమ్మను ఒక దేవతగా చూపించారు.అలాగే అమ్మ తన బిడ్డకు ఎంతో ప్రేమగా పాలు ఇస్తున్నట్లు, బిడ్డను చూసి మురిసిపోతున్నట్లు, సృష్టిలో ప్రతి జీవికి తల్లి తన బిడ్డలపై మమకారం ఉంటుంది కనుక ఈ చిత్రంలో కొన్ని పక్షులు, పశువులు, జంతువులు వాటి పిల్లలపై అనురాగం ఎలా ఉంటుందో చూపించారు. బాగా పరిశీలించి చూస్తే చిత్రంలో కనిపిస్తుంది. మనషులతో పాటు, జింకలు, ఆవులు, గేదెలు, ఏనుగు, జిరాఫీ, కుక్కలు, నక్కలు, కుందేళ్లు, బాతులు, కొంగలు, కాకులు, పావురాలు ఇలా ఎన్నో వాటి పిల్లలతో ప్రేమతో వున్నట్లు వేశారు. అమ్మ ప్రేమకు ఏది సాటిరాదు. అమ్మ గురించి ఎంత చెప్పిన తక్కువే. అమ్మ రుణం తీర్చుకోలేము. మాతృ సమానులైన మాతృమూర్తులకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు. నేను వేసిన ఈ చిత్రం మా మాతృమూర్తికి అంకితం. గతంలో అమ్మ గురించి ఎన్నో బొమ్మలు వేసాను.



అమ్మ గురించి ఎంత వ్రాసిన తక్కువే. అమ్మ గురించి ఎన్ని బొమ్మలు వేసిన తక్కువే.

# పై పాలెం వద్ద 4000 ఎకరాలు అన్యాక్రాంతం అవుతుంటే చూస్తూ ఊరుకోం

మిడుతూరు. మే 10 . పల్లె వెలుగు తాను 2009 నుండి 2014 వరకు నందికొట్కూరు శాసనసభ్యులు గా ఉన్న హయాంలో నిరుద్యోగులకు ఆసరాగా ఉండేందుకు నంద్యాల జిల్లా మిడుతురు మండలం పై పాలెం గ్రామం సమీపంలో సుమారు 4000 ఎకరాలను ఏపీఐఐసి కి కేటాయించిన భూములను బడా కంపెనీలు ఆక్రమించుకొంటున్నాయని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం పై పాలెం గ్రామ పరిసరాల్లో 4000 ఎకరాల్లో 1200 ఎకరాలను ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేసి స్వాధీనం చేసుకున్నదని లబ్బి వెంకట స్వామి ఆరోపించారు. ఈ 4000 ఎకరాలు నందికొట్కూరు నియోజకవర్గం పరదిలోని గ్రామాలకు చెందిన అన్ని వర్గాలకు చెందిన నిరుద్యోగులకు, మహిళా సంఘాల కు ఎమ్. ఎస్.ఎం.ఈ. తరహాలో అందుబాటులో భూములను ఉంచాలని లబ్బి కోరారు. 4000 ఎకరాలు అన్యాక్రాంతం అవుతుంటే చూస్తూఊరుకోము అని ప్రజలతో ఉద్యమం చేస్తాము అని లబ్బి వెంకట స్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి. మే 10 . పల్లె వెలుగు ):నంద్యాల నియోజకవర్గం గోస్పాడు గ్రామంలో నూతన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.గోస్పాడు ప్రజలను ఆ దేవుడు చల్లగా చూడాలని నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపే విధంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు నంద్యాల నియోజకవర్గం పై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , వీరసింహారెడ్డి , వీరారెడ్డి , తేలపురి సర్పంచ్ సుధామణి , కాంట్రాక్టర్ రవి , పెద్ద ఓబుల్ పతి , మద్దిలేటి , మనోహర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# కాశీ విశ్వేశ్వర స్వామి సన్నిధిలో పూజలు

సిరివెళ్ల పల్లె వెలుగు రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు దేశ భద్రత కోసం ఆపరేషన్ సిందూర్ విజయం కావాలని పహల్గాం పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదుల దాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం చేపట్టినటువంటి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని భారత సైనికులు ప్రజలు క్షేమంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ స్థానిక సిరివెళ్లలోని కాశీ విశ్వేశ్వర స్వామి సన్నిధిలో పూజలు చేసిన ఆళ్లగడ్డ తాలూకా బిజెపి సీనియర్ నాయకులు మందుల రామకృష? ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోండి





## -దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. మే 10 .పల్లె వెలుగు :డోన్ పట్టణంలో ఈ విద్యా సంవత్సరం నుండి నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కేంద్రీయ విద్యాలయ అధికారులను ఆదేశించారు. శనివారం డోన్ పట్టణంలో ఐటిఐ కాలేజీలో ఈ ఏడాది నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి అవసరమయ్యే తాత్కాలిక భవనాలను పరిశీలించారు.డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి అనుమతులు వచ్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయ భవనాలు నిర్మాణంలో లేనందువల్ల తాత్కాలి ఏర్పాటుకు ప్రభుత్వ ఐటిఐ కాలేజీ భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులు, టాయిలెట్లు త్రాగునీటి వసతి ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. డోన్ పట్టణ సమీప ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవనాల నిర్మాణానికి గుర్తించిన 9.5 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత స్థలంలో విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్ల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు.దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం - జిల్లా కలెక్టర్

అనంతరం డోన్ పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న దొరపల్లిగుట్టలో నిర్మించనున్న హౌసింగ్ కాలనీ కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ కాలనీలో 1554 గ ృహాలు మంజూరు కాగా 766 మంది లబ్ధిదారులు గ ృహాలు పూర్తి చేసుకున్నారని హౌసింగ్ ఏఈ కలెక్టర్ కు నివేదించారు. గుట్టపై గ ృహాలు మంజూరు కావడం వల్ల త్రాగునీటి వసతి, రహదారి సౌకర్యం ఇబ్బందిగా ఉన్నట్లు కలెక్టర్ కు వివరించారు. వాటర్ గ్రిడ్ ద్వారా పైప్ లైన్ వేసి శాశ్వత ప్రాతిపదికన నీటి సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి వసతితో పాటు రహదారి సౌకర్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మిగిలిన లబ్ధిదారులు ముందుకు వచ్చి గ ృహాలు నిర్మించుకునేందుకు ప్రోత్సహించాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డోన్ ఆర్డీవో నరసింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, తాసిల్దార్ నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డిప్యూటీ డిఇఓ సుధాకర్ రెడ్డి, హౌసింగ్ డిఈ క ృషా?రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బుడ్డా



నంద్యాల ప్రతినిధి. మే 10 . (పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం వారు శ్రీశైలం నియోజకవర్గ సమస్యల గురించి నియోజకవర్గ గా అభివ ృద్ధి గురించి వారుఇరువురు చర్చించుకోవడం జరిగింది.వారి వెంట రామలింగారెడ్డి , తులసి రెడ్డి ఉన్నారు.




# ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఒక ఫైర్ స్టేషన్





## గత వైసీపీ, ప్రస్తుత టీడీపీ పాలనలో అభివ ృద్ధికి తేడా గమనించండి.
## ఈ ఫైర్ స్టేషన్ మంజూరుతో మా నాన్న బైరెడ్డి కల నెరవేరింది

నంద్యాల ప్రతినిధి. మే 10 . పల్లె వెలుగు ):రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో నంద్యాల జిల్లా లోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఒక అగ్నిమాపక కార్యాలయం, ఫైర్ ఇంజన్ వాహనం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలంధించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్ డి ఆర్ ఎఫ్ నిధులు మంజూరు అయ్యాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.శనివారం నందికొట్కూరు పట్టణం బైరెడ్డి నగర్ లో కేంద్ర ప్రభుత్వ ఎన్ డి ఆర్ ఎఫ్ నిధులు రూ. 2.50 కోట్లతో నూతన అగ్నిమాపక దళ కార్యాలయ భవన నిర్మాణం కోసం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భూమి పూజ చేశారు.ప్రజల భద్రతే మా ప్రభుత్వ లక్ష్యమని, నందికొట్కూరు నియోజకవర్గంలో అగ్నిప్రమాధాల నివారణకు ఇది ముందడుగు లాంటిదని, ఎప్పటి నుంచో ఇక్కడ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని మా నాన్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కలలు కనేవారని, మా నాన్న కల ఈ రోజు నెరవేరిందనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గత వైసీపీ పాలనకు ప్రస్తుత మా టీడీపీ పాలన అభివ ృద్ధికి తేడా ప్రజలు గమనించాలని, గతంలో గడ్డివాములు అగ్నికి ఆహుతి అవుతున్నాయని రైతులు ఫోన్ ద్వారా మాకు తెలిపినా ఏమి చేయలేని పరిస్థితి, ఇప్పుడు ఆ కష్టాలకు టీడీపీ ప్రభుత్వం ఫుల్ స్థాప్ పెట్టభోతోందన్నారు. నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో అగ్ని మాపక దళం, ఫైర్ ఇంజన్ వాహనం అందుబాటులో ఉంటూ ఏ విపత్తు పరిస్థితి వచ్చినా ఎదుర్కొంటుందని, ప్రజలకు సేవలందిస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఫైర్ అధికారి ఎం. భూపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా ఫైర్ అధికారి బాలరాజు, ఆత్మకూరు ఫైర్ ఆఫీసర్ భీముడు నాయక్, జయన్న నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు డీ ఎస్ పి రామాంజీనాయక్, సి ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ మహేష్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జడ్ పి టీ సి తరిగోపుల నాగేశ్వరావు, కౌన్సిలర్ ఛాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ పంపిణీ

## మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో మే 10 పల్లె వెలుగు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరకు విచ్చేసే భక్తుల కొరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి సరఫరా కేంద్రాలలో శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆలయంలో భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జాతరకు విచ్చేసే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామని అన్నారు. గంగమ్మ తల్లి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతర, విశ్వరూప దర్శనం రోజు భక్తులు ఎక్కువ సంఖ్యలో రానుండడంతో గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంగళవారం జాతర రోజు, విశ్వరూప దర్శనం రోజు ఎవరెవరు ఎక్కడ ఉండాలి, ఎంతమంది స్టేజ్ పైన ఉండాలి, తదితర విషయాలపై ఉత్సవ కమిటీ, ఆలయ అధికారులు, పోలీసు అధికారులతో చర్చించామని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రథమ చికిత్సా కేంద్రం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. భక్తులు అమ్మవారిని సంతోషంగా దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ఎక్కడా తొందర పడకుండా ఓపిగ్గా అందరూ దర్శనం చేసుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక ృష?, డీఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆర్. ఓ. సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ మహాపాత్ర, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.



# ఛలో సిద్దేశ్వరం సభను విజయవంతం చేయండి.



నంద్యాల ప్రతినిధి. మే 10 . పల్లె వెలుగు ):ఏపీ అంటే అమరావతి.. పోలవరమే కాదు...ఇది అందరిప్రదేశ్ అని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి స్పష్టం చేశారు.రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో మే 31 న నిర్వహిస్తున్న ప్రజా బహిరంగ సభ ప్రచార కార్యక్రమాలలో భాగంగా శిరువెల్ల మండలం యర్రగుంట్ల గ్రామంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులతో శనివారం సమా వేశం నిర్వహించారు.ఈ సందరరేగా వై.యన్.రెడ్డి మాట్లాడుతూ.. పట్టిసీమ పూర్తయితే శ్రీశైలం నీళ్ళన్నీ రాయలసీమకే ఇస్తామన్న పాలకుల హామీ ఏమైందని ప్రశ్నించారు. అమరావతి కేంద్రంగా వేలకోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం మరమ్మత్తులు నోచుకోక శిథిల విగ్రహాలుగా నిలిచిన రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో క ృషా?నది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర?యం పట్ల రాయలసీమ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోందనీ...క ృషా? నదీ జలాల నిర్వహణలో అత్యంత కీలకమైనది శ్రీశైలం ప్రాజెక్టు అనీ.. మరి కెఆర్ యంబి కర్నూలులో ఏర్పాటు చేయకపోవడంపై ప్రభుత్వానికి ఉన్న అభ్యంతారాలు ఏమిటో రాయలసీమ సమాజానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాయలసీమలో మరమ్మత్తులకు నోచుకోక అస్తవ్యస్తంగా ఉన్న డిస్ట్రిబ్యూటరీస్, పంట కాలువల నిర్వహణ కోసం కేవలం 1500 కోట్లు కేటాయిస్తే వచ్చే ఖరీఫ్ సీజన్ కు పది లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరంది పదివేల కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన వస్తుందనీ ప్రభుత్వానికి అనేక రూపాలుగా నివేదించామనీ అయినా ప్రభుత్వంలో చలనం రావడం లేదని రాయలసీమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది ఉదాహరణ కాదా అని ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో మన సాగునీటి హక్కులు సాధించుకునే దిశగా, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా సిద్దేశ్వర అలుగు ప్రజా శంఖుస్థాపన వార్షికోత్సవం సందరరేగా సంగమేశ్వరంలో ప్రజా బహిరంగసభను నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమితి కార్యవర్గసభ్యులు భాస్కర్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, కమతం జయరామిరెడ్డి, లక్ష్మీప్రసాద్, సుబ్బారెడ్డి, మోహన్, శ్రీనివాసరెడ్డి మరియు యర్రగుంట్ల, పేరూరు, వెంకటాపురం, గుంప్రమానుదిన్నె, కోటపాడు, వనికిందిన్నె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అమర జవాన్ మురళీ నాయక్‌కు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 10 ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమం నేత బుట్టా శివనీలకంఠ పార్టీ శ్రేణులతో కలసి నిర్వహించడం జరిగింది. పాకిస్తాన్‌తో సరిహద్దులో విధి నిర్వహణలో ధైర్యంగా పోరాడి వీర మరణం పొందిన తెలుగు బిడ్డ, భారత సైనికుడు ఎం. మురళీ నాయక్ త్యాగానికి ఎమ్మిగనూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఘన నివాళులు అర్పించారు. మౌనప్రార్థన చేపించి జవాన్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మురళీ నాయక్ త్యాగం దేశానికి గర్వకారణం. ఆయన ధైర్య సాహసం ఈ తరం యువతకు ఆదర్శం. దేశాన్ని రక్షించడంలో తన ప్రాణం అర్పించిన వీరుడు ఆయన. ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలి. శాసనసభలో కూడా ఈ త్యాగాన్ని ప్రస్తావించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి నజీర్, కె ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి కె.ఆర్ ,విరుపాక్షి రెడ్డి, శివారెడ్డి గౌడ్,కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి,శివ ప్రసాద్, కదిరికోట సునీల్ కుమార్, పాల శ్రీనివాస్ రెడ్డి,వెంకటాపురం బజారి,డిష్ కేశవరెడ్డి,కోటకొండ నరసింహులు,గడ్డం అంజి,గురువయ్య మాభాష,అల్తాఫ్, రాజా శరత్,సుధాకర్, సోమేష్,లతా రెడ్డి, నాగేంద్ర, వాల్మీకి జయమ్మ, బజారి, వెంకటాపురం రాజు,మహబూబ్ బేగ్,పామయ్య, ప్రభాకర్,సయ్యద్ చాంద్, చంద్రశేఖర్, గౌస్, యూసఫ్, మణి మాచని రఘు,తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదంపై పోరాటంలో రష్యా పూర్తి మద్దతు: భారత్

ఉగ్రవాదంపై భారత్ సాగిస్తున్న పోరాటానికి తమ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని రష్యా మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య గతంలో కుదిరిన ఒప్పందాల మేరకు ద్వైపాక్షిక సహకారం నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపింది. ఈ నేపథ్యంలో, చర్చల దశలో ఉన్న సైనిక ఆర్డర్లను వీలైనంత త్వరగా భారత్‌కు అందజేస్తామని హామీ ఇచ్చింది. భారత రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ మాస్కో పర్యటన ముగించుకుని భారత్‌కు తిరిగి వస్తున్న సందరరేగా మీడియాతో ఈ విషయాలను పంచుకున్నారు. "వివిధ రూపాల్లోని ఉగ్రవాదంపై మేము చేస్తున్న పోరాటానికి రష్యా పూర్తి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాలకు అనుగుణంగా ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుంది" అని సంజయ్ సేథ్ పేర్కొన్నారు.మాస్కోలో జరిగిన ప్రతిష్ఠాత్మక విక్టరీ డే పరేడ్‌లో భారత ప్రతినిధిగా సంజయ్ సేథ్ పాల్గొన్నారు. అనంతరం, ఆయన రష్యా రక్షణశాఖ సహాయ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య రక్షణ, సైనిక-సాంకేతిక సహకారం సహా పలు కీలక అంశాలపై విస్త ృత చర్చలు జరిపారు. గతంలో రూపొందించుకున్న నియమావళికి కట్టుబడి, నిరంతర సంప్రదింపుల ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరుపక్షాలు ఈ సందరరేగా అంగీకారానికి వచ్చాయి.

# యుద్ధం మాకొద్దు అనివార్యమైతే ఎదుర్కొనేందుకు మేము సిద్ధం, పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో మే 10, పల్లె వెలుగు** యుద్ధం ఎవరు కోరుకోవడం లేదని, అనివార్యమైతే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తగిన అవగాహనతో ప్రతి ఒక్క పౌరులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మినిస్టరీ ఆఫ్ సివిల్ డిఫెన్స్ ఇన్ ఇండియా రూపొందించిన సమాచారాన్ని క్రోడీకరించి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తయారుచేసిన "యుద్ధం మాకు వద్దు, అనివార్యమైతే ఎదుక్కునేందుకు మేము సిద్ధం" అనే పుస్తకాన్ని శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి డాక్టర్ ఆర్.కుమరేశ్వరన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యుద్ధాన్ని ఎవరు కోరుకోరని, యుద్ధం వలన ప్రజలను, ఆర్థిక వనరులను పెద్ద మొత్తంలో కోల్పోవాల్సి వస్తుందని ఇది ఏ దేశానికైనా తీరని లోటు అన్నారు. ఏ దేశమైన చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనే కోరుకుంటుందని, యుద్ధ వాతావరణం నెలకొన్న దేశాలే కాకుండా ఇతర దేశాలు కూడా ఇటువంటి సందేశాలను అందజేస్తాయన్నారు. రెండు దేశాల యుద్ధం ప్రభావం మిగతా దేశాల మీద కూడా ఎంతో కొంత పడుతుందని ఇది అందరికీ తెలిసిందే అన్నారు. మాకు యుద్ధమే కావాలి అని మొండి వైఖరితో ముందుకు వస్తే, పొరుగు దేశాన్ని ఎదుర్కోవడానికి త్రివిధ దళాలతో పాటు, పౌరులు కూడా సైనికులుగా మారి ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఎటువంటి శిక్షణ లేని పౌరులు కూడా అవగాహన కలిగి ఉండడం ద్వారా యుద్ధ సమయంలో ఉన్న పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వీలవుతుందనే ఉద్దేశంతో, ముందస్తు జాగ్రత్తల సమాచారాన్ని పుస్తక రూపంలో ముద్రించడం జరిగిందన్నారు. ఈ బుక్లెట్ సమాచారం అన్ని



స్థాయిలోని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారికి సూచించారు.

# కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నరహరి విశ్వనాథ్ రెడ్డి

## కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నరహరి విశ్వనాథ్ రెడ్డి నియామకం



**నంద్యాల ప్రతినిధి. మే 10 . పల్లె వెలుగు ):** విధేయులకు, అనుచరులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలు భరోసా ఇస్తారన్న వాటికీ నరహరి విశ్వనాథ్ రెడ్డికీ కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవి రావడమే నిదర్శనం. ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున నంద్యాల అసెంబ్లీ ఎన్నికలలో విజయం కోసం పని చేసిన టీడీపీ యువనేత, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథరెడ్డికి ఆంధ్ర ప్రదేశ్ నుంచి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. శనివారం జారీ చేసిన ఉత్తర్వులు లలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫార్సు మేరకు ఈ కీలకమైన పదవి లభించినట్లు తెలిపారు. నరహరి విశ్వనాథరెడ్డి తెలుగు దేశంలో వివిధ పదవులతో పాటు నంద్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కౌన్సిలర్ గా పని చేశారు. గత ఎన్నికలలో మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, బైరెడ్డి శబరిల విజయం కోసం కృషి చేశారు. నంద్యాల జిల్లా లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య వర్గీయుడు గా, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ కార్యాలయం ఇంచార్జి గా పనిచేస్తున్నారు. విశ్వనాథ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లకు ధన్యవాదములు తెలుపు తున్నానన్నారు. నాకు లభించిన పదవి కి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నరహరి విశ్వనాథ్ రెడ్డి కి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల నంద్యాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

# కృష్ణవరం గ్రామంలో సమస్యలు ఆలకిస్తూ

## ఆప్యాయంగా పలకరిస్తూ అధికారులకు ఆదేశాలిచ్చిన మంత్రి కొలుసు పార్థసారధి

### ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న అంగన్వాడీ సెంటర్ కళ నెరవేర్చనున్న మంత్రి కొలుసు పార్థసారధి ఆగిరపల్లి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధి

**ఆగిరపల్లి చీఫ్ బ్యూరో మే:9 పల్లె వెలుగు** ఆగిరపల్లి మండలం కృష?వరం గ్రామంలో శనివారం ఉదయం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాలు, శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గ్రామంలోని తనను కలవడానికి వచ్చిన ప్రతీ వారిని ఆప్యాయంగా పలకరించి, వారు చెప్పే సమస్యలను సావధానంగా ఆలకించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. శనివారం గ్రామంలోని కొంతమంది వృద్ధులు తాము పేదరికంలో ఉన్నానని,కొంతమంది చేతి వృత్తి పని చేస్తున్న వారు తమకు బి, సి,కార్పోరేషన్ నుండి ఎళీళీణాలు అందించమని కోరగా, కొంతమంది తనకు స్వంత ఇల్లు లేదని, తనకు ఇల్లు మంజూరు చేయాలనీ కోరగా, తక్షణమే పరిశీలించి ఇంటి స్థలం మంజూరు చేయాలనీ రెవిన్యూ అధికారులను మంత్రి ఆదేశం చారు. ఎళీళీణాలు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి,కొంతమంది గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లేదని అంగన్వాడీ సెంటర్ నిర్మించాలని కోరగా తక్షణమే అధికారులకు ఆదేశించిన మంత్రి, కొలుసు పార్థసారధి కొంతమంది వృద్ధప్య పింఛను కావాలని కోరగా మండల అభివృద్ధి అధికారికి హర్హులైన వారికి ఫించన్లు మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు, అధికారులకు ఆదేశించిన మంత్రి పట్ల గ్రామస్తులు తమ హర్షాన్ని కృతజ్ఞతను ఆనందాన్ని వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమకు గతంలో టిడిపి ప్రభుత్వం సమయంలో పేదలకు స్థలాలు మంజూరు చేశారని , వాటిలో కొంతమంది ఇళ్ళు నిర్మించుకున్నారని, కొంతమంది ఇల్లు ప్రారంభదశలో ఉండగా, తదనంతరం వచ్చిన వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు సదరు ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని, ప్రారంభ దశలో ఇళ్ల ఉన్నవాటిని కూడా నిర్మాణ పనులు పూర్తి చేయనివ్వలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ సమస్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉందని, తాను ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, సదరు బిల్లులు చెల్లింపులకు, ప్రారంభ దశలో ఉన్న ఇళ్లకు కొత్త ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గ్రామంలో స్వంత ఇల్లు లేని పేదల వివరాలు తనకు సమర్పించాలన్నారు. మార్చి నెల తరవాత కేంద్ర ప్రభుత్వం పేదల ఇళ్ల యూనిట్ కాస్ట్ ను 4 లక్షల రూపాయలకు పెంచుతుందని, ఆ సమయంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. గ్రామంలోని కొంతమంది వృద్ధులు ఫెంక్షన్ రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే సంబంధిత అధికారులకు హర్హులైన ప్రతీ ఒక్కరికి ఫెంక్షన్ మంజూరు చేయాలని ఆదేశించిన మంత్రి కొంతమంది వృద్ధులు వృద్ధప్య పింఛను ఇప్పించవలసినదిగా కోరగా తక్షణమే అధికారులకు ఫోన్ చేసి అర్హులైన అందరికి పింఛన్లకోసం ఆన్ లైన్ చేయమని ఆదేశించిన మంత్రి పట్ల తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, వేణు,కూటమి నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.




# సుబ్బమ్మ కుటుంబానికి అండగా నిలుస్తాం

## ఇటీవల మరణించిన సుబ్బమ్మ కుటుంబాన్నీ అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



**ఆగిరపల్లి, చీఫ్ బ్యూరో మే9: పల్లె వెలుగు** ఆగిరపల్లి మండలం కృష?వరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో సుబ్బమ్మ మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. కృష?వరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకొంటుందని మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.కుటుంబ వివరాలు తెలుసుకొని ,వారిని పరామర్శించి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చారు. ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తెలిపారు,సుబ్బమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరపున అందే పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందేలా తన సహాయ సహకారం ఉంటుందన్నారు, కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.సంక్షేమ ఆర్థిక పథకాలు అందేలా నా వంతు సహాయ,సహకారాలు అందిస్తామని మంత్రి తెలిపారు.సుబ్బమ్మ కుటుంబము, పెద్దలు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేసారని అలాంటి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకొంటుందనీ భరోసా ఇచ్చారు.పేరు పేరున పలకరించి పరామర్శించిన మంత్రి కొలుసు పార్థసారధి కి సుబ్బమ్మ కుటుంబం తమ కృతజ్ఞతను హర్షాన్ని వ్యక్తం చేశారు, కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు,

# ఈశ్వరస్వామి తిరునాల్లకు ఆలయం ముస్తాబు





**కొత్తపల్లి పల్లె వెలుగు:** మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో వెలసిన శ్రీ ఈశ్వరస్వామి తిరునాల్ల మహోత్సవానికి ఆలయం శనివారం ముస్తాబు అయింది. ఈ తిరునాల్ల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఆలయానికి ముందు భాగంలో ఆకుపచ్చని పందిరితో ముస్తాబు చేశారు. ఈ నెల 10 తేదినుండి 14వ తేదివరకు తిరునాల మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు లాల్ బహదూర్ శాస్త్రి ఆధ్వర్యంలో దేవాదాయశాఖ వారు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ కార్తీక్ పెర్కొన్నారు. ఈ మహోత్సవ పూజాధి కార్యక్రమాలను గ్రామపెద్దల సమక్షంలో గ్రామస్తుల సహాయసహకారాలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్వతి పరమేశ్వరుల కళ్యాణా కార్యక్రమం 10వ తేదీ శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సవమూర్తులకు వివిధ ప్రత్యేక పూజలు, శివుడికి అభిషేకాలు, గణపతి పూజ నిర్వహిస్తారు అనంతరం రాత్రి కళ్యాణ తంతు నిర్వహిస్తారు. ప్రభోత్సవం 11 వతేది ఆదివారం ఉదయం నుంచి ఉత్సవమూర్తులకు అభిషేకాదిపూజాకార్యక్రమాలు నిర్వహించడం. సాయంత్రం సమయంలో పార్వతి పరమేశ్వరుల ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రభ వాహనంపై ఉంచి గ్రామ పుర వీధులవెంట ఊరేగింపుగా చేయడం ప్రభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు... రథోత్సవం 12 సోమవారం రోజున ఉదయంనుంచి మధ్యాహ్నం వరకు శివపార్వతులకు అభిషేకాలు, విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించడం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం రథవాహనంపై ఉత్సవమూర్తులను వేయించిప చేసి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి గ్రామ పురవీధుల వెంట రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుతారు. పారువేట13 మంగళవారం రోజున శివపార్వులతకు అభిషేకాలు, వివిధ పూజాకార్యక్రమాలు నిర్వహిస్తారు. శివపార్వతుల ఉత్సవమూర్తుల విగ్రహాలను పల్లకిలో వేయించిప చేసి గ్రామంలో ఊరేగింపు చేసి, గ్రామ శివారులోకి వెళ్లి అక్కడ పారువేట గొర్రెను వదిలి పారువేట ఉత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజైన 14 వతేది బుధవారం రోజున తీర్థావళీ, విశేష పూజాకైంకర్యాలు నిర్వహించి శ్రీ ఈశ్వరస్వామివార్ల తిరునాల ముగింపు కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.

# తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ను దర్శించుకున్న టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 10 పల్లె వెలుగు** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మను టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు ఈ.వో. శ్యామలరావు బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, గంగమ్మ ఆలయ ఈ ఓ జయకుమార్ శనివారం నాడు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వర స్వామికి తైలాభిషేకం, ప్రత్యేక పూజలు

## నియోజకవర్గ వైసిపి యువ నాయకులు మేడా మధుసూదన్ రెడ్డి





**సిద్ధవటం పల్లె వెలుగు మే 10** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుములోపల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనీశ్వర స్వామికి శనివారం ఉదయం శనిత్రయోదశి కావడంతో రాజంపేట నియోజకవర్గ వైసిపి యువ నాయకులు మేడ మధుసూదన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు, తైలాభిషేకం నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, ఆలయ పూజారులు సుబ్రహ్మణ్యం శర్మ, రామకృష? శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బనగానపల్లెలో భయం నీడన ఉద్యోగుల విధులు

### అక్రమాలకు తెరలేపిన పార్టీ అనుచరులు కార్యకర్తలు బెల్ట్ షాపులు, పేకాట శిబిరాలు, అక్రమ మైనింగ్ రేషన్ బియ్యం వ్యాపారం , వాటి జోలికి వెళ్తే ఎక్కడ తామకు మూడుతుందోనని భయాందోళన చెందుతున్న అధికారులు..

**బనగానపల్లె మే 10 పల్లె వెలుగు** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లోని ప్రభుత్వ ఉద్యోగులు భయం నీడన విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతగా సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను అరికట్టాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు కళ్ళేదుటే అవి కొనసాగుతున్నప్పటికీ ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో భయం నీడన విధులు నిర్వర్తిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అక్రమాలు ఒక్కొక్కటిగా ఇలా ఉన్నాయి గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న మద్యం షాపుల వద్ద అనధికారిక సిట్టింగ్ రూములను ఏర్పాటు చేసి మద్యాన్ని తాపిస్తున్నారు. దీనిపై సంబంధిత అబ్కారీ శాఖ వారు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఈ విషయంపై సీఐ తాకి భాషను వివరణ కోరగా వాటి విషయంలో ఏమీ చేయలేమని భయంతో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నామని వాపోయారు. బనగానపల్లె కేంద్రంగా రవ్వలకొండపై జరుగుతున్న అక్రమ మైనింగ్ ను అడ్డుకునే వారే లేరు ఇక్కడ కొండపై గ్రావెల్ను ఇష్టారాజ్యంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే మైనింగ్ అధికారులు అటువైపు వెళ్లడం మానేశారు. కోవెలకుంటలో పేకాట శిబిరాలు నడుస్తున్నాయి వీటిపై సంబంధిత పోలీసులు శిబిరాలను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకునే పరిస్థితిలో లేరు. ఎవరిని పట్టుకుంటే ఎవరికి చెప్పి తమకు ఇబ్బందులు కలగ చేస్తారేమోనని భయపడుతున్నారు బనగానపల్లె కేంద్రంగా రేషన్ బియ్యం వ్యాపారం యదేఛగా నడుస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు విజిలెన్స్ వారు అటువైపు వెళ్లడం మానేశారు. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ సంపాదన ధ్యేయంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలు జరుగుతున్నప్పటికీ ఉద్యోగులు తమకేమీ పట్టనట్లు విధులు నిర్వహించడం గమనార్హం.

# 20న జరుగు సమ్మెతో పాలక ప్రభుత్వాలకు బుద్ధి చెబుదాం.





## -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు.

**బేతంచెర్ల మే10( పల్లె వెలుగు ).** మే 20న జరగబోవు దేశవ్యాప్త సమ్మెతో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం అని నంద్యాల జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు పిలుపునిచ్చారు. బేతంచర్ల లారీవర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు నాయకులు వై. ఎల్లయ్య వైబి.. వెంకటేశ్వర్లు అధ్యక్షతన లారీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శనివారం నాడు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు మాట్లాడుతూ 8 గంటల పని విధానం కోసం ఆనాడు మన పూర్వ కార్మికులు బలోపితమైన ఉద్యమ పోరాటం చేసి,ప్రాణ త్యాగాలు చేసి సాధించిన కార్మిక హక్కుల చట్టాలను మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం,విదేశాల్లో ఉన్న నల్ల డబ్బులు వెలికి తీసి, దేశంలో ఉన్న దారిద్రతను తొలగిపోయే విధంగా చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన తర్వాత కార్మికులపై, రైతులపై విషపూరితమైన కుట్రలు చేస్తూ, కార్మికులను రైతులను పూర్తిగా అణచివేసే విధంగా చట్టాలు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. అంతేకాకుండా వక్ఫోర్డు భూములపై దొడ్డిదారిన పార్లమెంటులో బిల్లు ఆమోదం చేసుకొని,ముస్లిం మైనార్టీ ఆస్తుల ఆక్రమణకు,చట్టాలు చేయడం సరైనది కాదని అన్నారు. ఈనాడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కులమత విద్వేషాలను రెచ్చగొడుతూ సోదర భావంతో ఉంటున్నటువంటి భారతీయుల మధ్య మతతత్వ రాజకీయాలు స ృష్టించి,పరిపాలన చేయడం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నాటకీయ పరిపాలనకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా వత్తాసు పలకడం చాలా దారుణమని అన్నారు. కార్మిక హక్కుల చట్టాలకు సవరణ బిల్లు ఉపసంహరించుకునేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఈనెల 20వ తేదీన జరగబోతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె తో పాలక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. కనుక అన్ని వర్గాల ప్రజలను, యువజన సంఘాలను, కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా వై ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బి రామాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వైబి వెంకటేశ్వర్లు, ఎస్ కాజా, శ్రీనివాసులు, నాగమహేశ్వర్ రెడ్డి ,హరిప్రసాద్, సంజీవ నాయుడు, చల్లా మద్దిలేటి స్వామి, రామక ృష?, వీరితోపాటు డి రాజు, పెద్దన్న, రాముడు, నారాయణ, జలంధర్, తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

# భాకరాపేటలో నాకాబంది కార్యక్రమం



**సిద్ధవటం పల్లె వెలుగు మే 10** మండలంలోని భాకరాపేట గ్రామంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో శనివారం"కార్డన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందరరేగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ అనుమానస్పద వ్యక్తుల గ ృహాలు,వాహనాలు తనిఖీ చేశామని సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, చోరీల నియంత్రణ పై జాగ్రత్తలు అవగాహన కల్పించామని ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనబడితే సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సై మహమ్మద్ రఫీ, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ







**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు )కుప్పం:** మే 10 : కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు శనివారం తెలిపారు. బీఎస్సీ లో జి భవాని9.30 పాయింట్స్, ఎం అర్చన 9.02 పాయింట్స్, బి బి ఏ లో శ్రీ వర్ష 9.02 పాయింట్స్, ఏం ప్రత్యక్ష 9.0 పాయింట్స్, బీకాం ( సి ఎ ) లో పి నిత్య లక్ష్మి 8.91 పాయింట్స్, బి పి దివ్యశ్రీ 8.85 పాయింట్స్, బీఎస్సీలో ఆర్ భువనేశ్వరి 8.91 పాయింట్స్, ఎల్ గుణవతి 8.47 పాయింట్స్, ఎస్ విగ్నేష్ 8.92 పాయింట్స్, కే ప్రవళిక 8.63 పాయింట్స్, విద్యార్థులు ఉత్తీర? సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. అదేవిధంగా ఫిజిక్స్ లో 8 మంది విద్యార్థులు 10కి 10 పాయింట్స్, కాస్ట్ కంట్రోల్ టెక్నిక్స్ లో ముగ్గురు విద్యార్థులు 10కి 10 పాయింట్స్, మేనేజ్మెంట్ అకౌంటింగ్ లో ఒకరు పదికి పది పాయింట్స్ సాధించారని కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలి





## ఏపీ వీఆర్ఏ వెలేఅర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య

**బద్వేల్ మే 10 పల్లె వెలుగు :** కడప జిల్లా బద్వేల్ రెవిన్యూ డివిజన్ పరిధి లో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)లకు ప్రభుత్వం వీఆర్ఏల విద్యార్హతలు మేరకు సీనియార్టీ ప్రకారం లిస్టు తయారుచేసి అటెండర్. వాచ్ మెన్ పోస్టులు నియామకాలు చేయాలని ఏపీ వీఆర్ఏ వెలేఅర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని కోరారు.బద్వేల్ పట్టణం లోని ఎన్జీవో హోం నందు రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరిక ృష? అధ్యక్షతన ఏర్పాటుచేసిన వీఆర్ఏ లు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ దీరెకాలికంగా అపరిస్క ృతంగా వీఆర్ఏల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తిష్ట వేసి ఉన్నాయని ఉద్యోగుల అభీష్టం మేరకు ఏర్పడిన కూటమి ప్రభుత్వం వీఆర్ఏలకు తక్షణమే ప్రమోషన్లు కల్పించి ఊరట కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం యొక్క స్పందన కొరకు వీఆర్ఏలు ఎదురుచూస్తున్నారని. బద్వేలు రెవిన్యూ డివిజన్ కేంద్రం నూతనంగా ఏర్పడడంతో పాటు డివిజన్ లోని అన్ని తాహాశీల్దార్ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న అటెండర్ వాచ్ మెన్ పోస్టుల నందు వీఆర్ఏలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం త్వరలో అధికారులను స్వయంగా కలిసి వినతి పత్రాలు ఇవ్వాలని ఈ బ ృహత్తరమైన కార్యక్రమం నకు వీఆర్ఏ లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సురేష్. కడప జిల్లా అధ్యక్షులు కే పుల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగసుబ్బయ్య యాదవ్. జిల్లా ఉపాధ్యక్షులు సి.మణికుమార్. బద్వేల్ మండలం అధ్యక్షులు ఆర్ గురవయ్య మండల కార్యదర్శి రాజేష్ కుమార్ మండల ఉపాధ్యక్షురాలు నాగరాణి. ఏరియా గౌరవ అధ్యక్షులు వి.వీరశేఖర్. ఎఐటియుసి ఏరియా కార్యదర్శి పి.వి. రమణ. ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి.బాలు.దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు పడిగే వెంకటరమణ. వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు. వీఆర్ఏలు లావణ్య ప్రియాంక మాణిక్యమ్మ మద్దెల సుబ్బయ్య. వెంకటసుబ్బయ్య యాదవ్. నారాయణ.సంపత్ కుమార్. కర?. చెన్నయ్య. తదితరులు పాల్గొన్నారు,

# మాలల ఆశాజ్యోతి పీవీ రావు



**కొత్తపల్లి పల్లె వెలుగు:** మాల జాతి ముద్దు బిడ్డ, మాలల ఆశాజ్యోతి పోతుల విఘ్నేశ్వర రావుఅని మలమహానాడు మండల నాయకుడు గనమల మల్లయ్య అన్నారు. శనివారం మండలంలోని జి.వీరాపురం గ్రామంలో మలమహానాడు వ్యవస్థాపకుడు పీవీరావు 76 జయంతిని జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎన్నోపోరాటాలు చేసిన మాలల నేత అన్నారు. ఎస్సీలు అందరు కలిసి కట్టుగా ఉండాలనే ఆయన ఆశయాన్ని ప్రతి ఒక్కరం పాటించాలని కోరారు. కార్యక్రమంలో మలమహానాడు నాయకులు కళ్యాణ్, వెంకటరమణ, ఓబులేసు, లింగస్వామి, శేషన్న, ప్రవీణమ్మ, శ్యామలమ్మ, పద్మమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# కొలిమిగుండ్లలో నాటు సారా ప్యాకెట్లు స్వాధీనం



**బనగానపల్లె మే 10 పల్లె వెలుగు** బనగానపల్లె ఎక్సైజ్ పరిధిలోని కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద సూర్యనారాయణ అనే వ్యక్తి వద్ద నుండి 500 నాటు సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడమైనదని ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి తెలిపారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ నాటు సారా స్థావరాలపై దాడులను నంద్యాల డీపీవో రవి కుమార్ ఆదేశాల మేరకు ఏయిఎస్ రాముడు ఆధ్వర్యంలో బనగానపల్లి మరియు నంద్యాల స్క్వాడ్ లు కలసి కొలిమిగుండ్ల మండల%శీ% లో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద తలారి సూర్య నారాయణ ,కల్వటాల గ్రామ నివాసి వద్ద 500 నాటుసారా పాకెట్స్ రామాపురం కు చెందిన మెట్ట దస్తగిరమ్మ నుండి 500 నాటుసారా పాకెట్స్ స్వాధీనం చేసుకొని. కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు . అదే సమయంలో ఇరువురికి నాటుసారా సప్లై చేసిన వారి మీద కూడా వ కేసు నమోదు చేసినట్లు ఆమె వివరించారు.దీంతో ఆదివారం మొత్తం 100 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొనడమైనది. ఈ సందరరేగా ఏ ఇ ఎస్ రాముడు నవోదయం 2.0 లో భాగంగా దాడులను ఉద ృతం చేసి సారా రహిత గ్రామాలుగా మార్చడం ప్రభుత్వ ఉద్దేశమని అని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఈ నెల 11న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో 3 గంటలకు భారీ ర్యాలీ...



**ములుగు జిల్లా ప్రతినిధి మే 10 పల్లె వెలుగు** ఏటూరు నాగారం : ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో భారత సైన్యం మొదలుపెట్టిన ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఈ నెల 11వ తేదీన భారీ ర్యాలీ చేపట్టనున్నట్టు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తెలపడం జరిగింది ఆదివారం నాడు సాయంత్రం 3. గంటలకు ఏటూరు నాగారం లోని అమరవీరుల స్తూపం నుండి ఓడ వాడ అభయ ఆంజనేయ స్వామి గుడి దాక వరకు సాగనున్న ఈ ర్యాలీకి కాకులమర్రి లక్ష్మణ్ బాబు నేత ృత్వం వహించనున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆపరేషన్ సిందూర్ ను ప్రతి ఒక్కరూ బలపరచాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని లిలక్ష్మణ్ బాబు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మన తెలుగు బిడ్డ మన వీర సైనికుడు మురళి నాయక్ మన దేశం కోసం యుద్ధం చేసి వీరమరణం పొందాడు వారికి నివాళులు అర్పిస్తూ అందులో భాగంగా భారత సైన్యానికి మద్దతుగా నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజలు, కులాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా మతాలకు అతీతంగా యువత పెద్ద ఎత్తున తరలి రావాలని లిలక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు.

# ఘనంగా హేమారెడ్డి మల్లమ్మ జయంతి

**నారాయణఖేడ్ మే/10/ పల్లె వెలుగు** హేమరెడ్డి మల్లమ్మ జయంతిని నారాయణఖేడ్ బసవ మండపంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందరరేగా లింగాయత్ నాయకులు కత్తే శివకుమార్, అక్క మహాదేవి మహిళా మండలి అధ్యక్షురాలు నాగేశ్వరి పూజ నిర్వహించి, పూలంగి పూలమాల వేసి నీవాళ్లు అర్పించారు.. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. తిమ్మారెడ్డి మల్లమ్మ 14వ శతాబ్దంలో జన్మించారని, ఆమె శివ భక్తురాలు (శ్రీశైల మల్లికార్జున) బసవన్న మార్గాన్ని అనుసరించారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం అందరం క ృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో శంకర్రావు పటేల్, భద్రప్ప, నాగిశెట్టి, జయలక్ష్మి, బసవరాజ్, బాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# భారత్ దెబ్బకు దిగొచ్చిన పాక్! ఉద్రిక్తతలకు తెరపడటంలో డీజీఎంవోలదే కీలక పాత్ర

పహల్గామ్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యకు భారత్ దీటుగా జవాబివ్వడంతో పాకిస్థాన్ వెనక్కి తగ్గింది. భారత సైన్యం చేపట్టిన ప్రతీకార చర్యల తీవ్రతకు తట్టుకోలేక, ఉద్రిక్తతలు తగ్గించాలంటూ పాక్ చేసిన అభ్యర్థనకు భారత్ సానుకూలంగా స్పందించింది. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) స్థాయి అధికారుల మధ్య జరిగిన కీలక సంప్రదింపుల ఫలితంగా కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. తద్వారా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణానికి తాత్కాలికంగా తెరపడింది.

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం, భారత భద్రతా దళాలు నియంత్రణ రేఖ వెంబడి కఠినమైన ప్రతీకార చర్యలు చేపట్టాయి. ఈ దాడులతో ఉక్కిరిబిక్కిరైన పాకిస్థాన్, తొలుత ప్రతిదాడులకు యత్నించినప్పటికీ, భారత సైన్యం ధాటికి నిలవలేకపోయింది.

# అమ్మ మనసు మంచు కంటే పవిత్రం.

## - దామగట్ల లో మాత ృ దినోత్సవ వేడుకలు
## - గులాబీలతో స్వాగతం పలికిన తల్లులు



**నందికొట్కూరు మే 10 పల్లె వెలుగు )** అమ్మ ప్రేమ మంచు కంటే పవిత్రమైనదని, స ృష్టికి మూలం అమ్మ అని అంగన్వాడీ కార్యకర్త ఏ.రత్నకుమారి తల్లులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని దామగట్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం మూడవ సెంటర్ నందు ముందస్తు మాత ృ దినోత్సవము సందరరేగా తల్లికి వందనం అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తల్లిదండ్రులు గులాబీ పూలతో చిన్నారులకు స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ తనువు చాలించే వరకు పిల్లల ఎదుగుదల, బాబు కోరుకునేది అమ్మే నని తెలిపారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు ప్రభుత్వం అందించే పౌష్టికి ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరు స్వధినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ ఆదేశాల మేరకు ముందస్తు మాత ృ దినోత్సవ వేడుకలు జరిపినట్లు అంగన్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల తో పాటు బాలింతలు, గర్భవేతులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో విత్తన పసుపు దగ్ధం

## సుమారు మూడు లక్షల పైగా నష్టం



**మహానంది, మే 10 పల్లె వెలుగు:-** ప్రమాదవశాత్తు నిప్పంటుకొని విత్తన పసుపు కొమ్ములు దగ్ధమైన ఘటన మహానంది మండలం అల్లినగరం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది.అల్లినగరం గ్రామానికి చెందిన రైతులు మానుకింది ఈశ్వరయ్య,బోయ సూరి,బోయ రవి,ప్రసాద్ లు విత్తనం పసుపు ను గ్రామం సమీపంలోని విద్యుత్ కార్యాలయం ఎదురుగా మండే పోసుకొని,ఆకు కప్పుకోని భద్రపరచుకున్నారు.విత్తనం పసుపు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని రైతులకు తీవ్ర నష్టం కలిగించింది.నిప్పు అంటుకున్న పసుపును స్థానికులు గమనించి రైతులకు,అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న అగ్ని మాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అర్పివేశారు.సంబంధిత రైతులు గత కొద్ది రోజుల క్రితమే రెండు నుంచి మూడు లక్షలు మేర పెట్టుబడి పెట్టి విత్తన పసుపును కొనుగోలు చేశామన్నారు.ప్రభుత్వము స్పందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.



# చికిత్స పొందుతూ వివాహిత మృతి

## -భర్త వేధింపులు తాలలేక ఆత్మహత్య యత్నం



**కొత్తపల్లి పల్లె వెలుగు** భర్త వేధింపులు తాలలేక ఆత్మహత్య యత్నం చేసుకొని చికిత్స పొందుతూ ఓ వివాహిత మ ృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఆర్.జయశేఖర్ తెలిపిన వివరాల ' మేరకు మండలంలోని గువ్వలకుంట్ల గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన బండినాయిని పాలెం కు చెందిన శివపురం రామక ృష? అనే వ్యక్తికి 8 ఏళ్ల క్రితం నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామానికి చెందిన లక్ష్మీ (24)తో వివాహం అయింది. వీరికి ఇద్దరు. 7.5 సంవత్సరాలు ఉన్న కుమారులు ఉన్నారు. అయితే కొంతకాలంగా కుటుంబ కలహాలతో తరచూ లక్ష్మీని వేధించేవాడు. ఈ భర్త పెడుతున్న వేధింపులు తాలలేక తీవ్ర మనోవేధనకు గురైంది లక్ష్మీ శుక్రవారం రాత్రి ఇంటి ముందు కల్లాపి చల్లుతూ కల్లాపీ రంగుప్యాకెట్లను నీటిలో కలుపుకొని త్రాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మ ృతి చెందినట్లు ఎస్ఐ వెల్లడించారు. మ ృతురాలి తల్లి రమణమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# మహానందీశ్వరుని సేవలో గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్



**మహానంది, మే 10 పల్లె వెలుగు–** మహానంది పుణ్యక్షేత్రంలో గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఏఈఓ మధు,వేదపండితులు స్వాగతం పలికారు.వారు శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారికి అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం కళ్యాణ మండపంలో ఏఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి జ్ఞాపిక అందజేయగా,వేదపండితులు వేద ఆశీర్వచనము అందించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# శ్రీ శ్రీ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర పరిసరాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 10 పల్లె వెలుగు**శ్రీ శ్రీ శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను పరిశీలించిన జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు శనివారం జాతర సంబంధించిన బందోబస్తు ఎర్పాట్లు తిరుపతి డిఎస్పి భక్తవత్సంతో కలిసి పరిశీలించారు. రోజుకు ఎంత మంది భక్తులు వస్తున్నారుఅనేదాని పై డిఎస్పిని అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్ లను ఏర్పాట్లను పరిశీలించిభక్తులతో మాట్లాడారు. డ్రోన్ కెమెరా తో ట్రాఫిక్ సమస్యలను పరిశీలించి... వేంటనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. జాతరకు వస్తున్న భక్తులకు అమ్మవారిని దర్శించుకొని క్యూలైన్వలో త్వరగా వెళ్ళె విధంగా చర్యలు తీసుకొవాలని సిబ్బంది ని ఆదేశించారు.అనంతరం దేవాలయం కమిటి సభ్యులతో మాట్లాడి.. ఎమైన సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు.ఇతర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శ్రీ భక్తవత్సలం డిఎస్పి తిరుపతి టౌను రామక ృష? చారి డిఎస్పీ ట్రాఫిక్ శ్రీ శ్రీనివాసులు సిఐ ఈస్ట్ పోలీస్ స్టేషన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఈ నెల 12న తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - తిరువూరు డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## - కలెక్టరేట్‌లోనూ అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 10 పల్లె వెలుగు** ఈ నెల 12వ తేదీ సోమవారం తిరువూరు డివిజన్ లోని మండలాలకు చెందిన ప్రజల సౌకర్యార్థం తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) జిల్లా స్థాయి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని తిరువూరు డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాస్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతోందని.. అయితే ఈసారి తిరువూరు డివిజన్ ప్రజల సౌకర్యార్థం తమకు సమీపంలోనే ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరువూరు బస్టాండ్ వెనుక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉదయం 10 గంటల నుండి అర్జీల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు. తిరువూరు డివిజన్ తో పాటు మిగిలిన ప్రాంతాల ప్రజలు కూడా తిరువూరులో అర్జీలు సమర్పించవచ్చని.. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో కూడా అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎప్పటి మాదిరిగానే డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

# ఆపరేషన్ సింధు విజయసందర్భంగా గా వీరాపునాయునిపల్లి బీజేపీ మండలంధ్యక్షుడు తులసి నాయుడు నరేష్ నాయుడు లు గుడిలో ఘనంగా పూజలు...



**వీరపునాయునిపల్లి పల్లె వెలుగు ప్రతినిధి మే 10** దేశం బాగుండాలి దేశాన్ని రక్షించే సైనికులు బాగుండాలి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, మన శత్రుదేశం పాకిస్థాన్ మట్టి కరి పించాలని ద ృఢ నిశ్చయంతో ఉన్న ఇండియన్ ఆర్మీకి, దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడే సైనికులు కు మనో ధైర్యాన్నిచ్చే విధంగా దేశ ప్రజలంతా మీతోనే ఉన్నారు అనే ఒక చక్కటి సందేశం పంపించడానికి భారతీయ జనతా పార్టీ ప్రతి దేవాలయంలో పూజలు నిర్వహించి సైనికులకు మనోస్థైర్యాన్ని కలిగించాలని చేపట్టిన కార్యక్రమం లో భాగంగా కడప జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బొమ్మనా సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వీరాపునాయునిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా పూజలు నిర్వహించి బిజెపి కార్యకర్తలు నినాదాలు చేశారు.

# అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి మే 10** స్థానిక :జమ్మలమడుగు లో పెద్దపసుపుల గ్రామం నందు నివాసం ఉంటున్న రాగి పెంచలయ్య అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం 11:00 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ట్రెజరర్ భార్గవ్ సాయి, టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,సెక్రటరీ నరేంద్ర కుమార్,నక్క గురు రాజశేఖర్, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యుడు సుమన్ బాబు మరియు సహకరించిన గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వ ృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.. 82972 53484, 9182244150.

# హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం

హైదరాబాద్ మహానగరం ప్రతిష్ఠా'త్మక 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలకు వేదికైంది. నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ అందాల పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వసుందరి కిరీటం దక్కించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా 110కి పైగా దేశాల నుంచి వచ్చిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. మన దేశం తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ఈ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తూ అందరి ద ృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సంస్క ృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగింది. 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతాలాపనతో పోటీలు అధికారికంగా మొదలయ్యాయి. ఈ సందర్భేగా 250 మంది కళాకారులు ప్రదర్శించిన పేరిణి న ృత్యం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. పరిచయ కార్యక్రమంలో భాగంగా వివిధ దేశాల నుంచి వచ్చిన పోటీదారులు తమ తమ విభిన్న వస్త్రధారణలతో ర్యాంప్‌పై హొయలొలికించారు. తెలంగాణ సంస్క ృతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ృషా?రావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్–2024 విజేత క్రిస్టినా

# ఈనెల 12,13 న శ్రీ అంకాల పరమేశ్వరి దేవి వార్షికోత్సవ వేడుకలు



**మహానంది మే 10 పల్లె వెలుగు –** శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి 12వ వార్షికోత్సవం పురస్కరించుకొని శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.వారు మాట్లాడుతూ 12వ వార్షికోత్సవం సందర్భేగా శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారికి ఈనెల 12 వ తేది సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు,చండీ హెూమము,13 వతేదీ మంగళవారం రోజు ఉదయం 7 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారికి బోనాల సమర్పణ,సాయంత్రం అమ్మవారికి వైభవంగా గ్రామోత్సవం వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు.వార్షికోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.గ్రామ ప్రజలందరూ విశేష పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ చెన్నకేశవ స్వామికల్యాణం.



**శిరివెళ్ల : పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల స్వామి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తన్మయత్వంతో తిలకించారు.తిరుమల తిరుపతి దేవస్థానము నుండి వేద పండితులు కళ్యాణ మహెూత్సవానికి హాజరై స్థానిక అర్చక స్వాముల ఆధ్వర్యంలో శాస్త్రోకంగా కల్యాణ వేడుక నిర్వహించారు. మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తి చేశారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని సాయంత్రం ఉత్సవమూర్తుల శోభాయాత్ర గ్రామోత్సవం మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల వేడుకగా సాగింది. కళ్యాణ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి గ్రామ పెద్దలు ప్రముఖులు ప్రజలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల సందర్భేగా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేసీ వేడుకలను అత్యంత ఆధ్యాత్మిక వైభవ్వేతంగా నిర్వహించారు.

# క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసిన పోలీసు సిబ్బంది...

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 10 పల్లె వెలుగు** ఆళ్లగడ్డలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఆర్ఆర్



అకాడమీ క్రీడాకారులకు శనివారం ఆళ్లగడ్డ టౌన్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కోకిల కోటేశ్వరరావు,( కోటి) గురుప్రసాద్ లు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఆళ్లగడ్డకు చెందిన సీనియర్ క్రీడాకారుడు సోముల రమణారెడ్డి వద్ద గతంలో శిక్షణ పొందిన హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు క్రీడాకారులకు తమవంతుగా కోడిగుడ్డు అరటిపండు బ్రెడ్ బటర్ లను తమవంతుగా అందజేశారు. ఈ సందర్భేగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆళ్లగడ్డలో క్రీడలను అభివ ృద్ధి చేసిన ఘనత రమణారెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అకాడమీ కోచ్ సుబ్బరాయుడు క్రీడాకారుల కోసం చేస్తున్న క ృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ శేషు పనింద్ర, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# పోరాటాలకు స్ఫూర్తి 'ఎర్రజెండా,

**జూపాడుబంగ్లా మే 10 పల్లె వెలుగు** త్యాగాలకు నిలయం, పోరాటాలకు సూర్తే ... ఎర్రజెండా మాత్రమేనని మే 20 జరిగే దేశవ్యాప్త స్వారత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ మరియు ఏఐసీసీటియు మండల నాయకులు టి నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ జెండాను మండల నాయకులు టి నరసింహులు ఆవిష్కరించారు. శనివారం జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పి. వెంకటేశ్వర్లు సుగరాజు చెరుకు చెర్ల గాబ్రియల్ పాల్గొని మాట్లాడారు ఎనిమిది గంటల పని విధానం పిఎఫ్ ఈఎస్ఐ సమ్మెకు హక్కు పని భద్రత తదితర చట్టాలు మేడేస్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాడే సాధించుకోవడం జరిగిందన్నారు. బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చింద న్నారు. అనేకమంది అమరవీరుల ప్రాణాల బలిదానముతో పని గంటలు సాధించుకున్న దినము మేడే అని అన్నారు. ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ ఐక్యతతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక కర్షేక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు . పోరాడితే పోయేదేమీ లేదని... బానిస బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదాన్ని కార్మికులందరూ సూర్తిగా తీసుకొని కార్మికులు అందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసిటి యు నాయకులు సుబ్బరాజు, వేల్పురా ఏసన్న, సోమప్ప, లింగన్న, ఎస్ మా భాష, అన్వర్ భాష, ఏసేపు, తిమ్మప్ప, క ృష?, తదితరులు పాల్గొన్నారు.









# భారత సైన్యానికి మనమంతా సంఘటితంగా ఉంటూ సంపూర్ణ మద్దతు ప్రకటిద్దాం.

## శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు

**భీమవరం చీఫ్ బ్యూరో మే 10 పల్లె వెలుగు** యుద్ధం ముఖ్యం కాదు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించడమే మన లక్ష్యం అని శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష?రాజు తెలిపారు శనివారం జువ్వలపాలెం రోడ్డులోని అడ్డ వంతెన మూర్తి రాజు విగ్రహం నుండి నుండి టాటా విగ్రహం వరకు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మరియు ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష?ంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం శాసనసభ్యులు మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా అధికారులు, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, స్వఛరేద సంస్థల ప్రతినిధులు, ప్రజలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందఠరేగా శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష?ంరాజు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా ఉగ్రవాదులు సామాన్య ప్రజలను, మిలటరీ అధికారులను పొట్టన పెట్టుకున్నారని ఎంతో శాంతియుతంగా ఉన్నా దాన్ని అలుసుగా తీసుకొని ఇటీవల జరిగిన పెహల్గామ్ దాడిలో మతం పేరుతో 22 మంది పర్యాటకులను విచక్షణారహితంగా కాల్చి చంపారన్నారు. ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ప్రధానమంత్రి ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు ప్రతీకార చర్యలు తీసుకున్నారని, దానికి మనమంతా ప్రధానమంత్రికి, భారత సైన్యానికి తమ సంపూర? మద్దతు ఇవ్వాలన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదులను అంతమొందించడం జరిగిందని. యావత్ ప్రపంచం మనకు మద్దతుగా నిలిచింది అన్నారు. మనకు యుద్ధం ముఖ్యం కాదని సమస్యను శాంతియుతంగా పరిష్కరించడమే మన ఉద్దేశం అన్నారు. ఇంకా యుద్ధం మొదలు కాలేదని ఒకవేళ యుద్ధం ప్రారంభమైతే విజయం మనదే అన్నారు. భారత సైన్యానికి మనోధైర్యం కల్పించడానికి భీమవరం, ఉండి నియోజకవర్గాల స్థాయిలో ఈరోజు పెద్ద ఎత్తున సమైక్యత ర్యాలీ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి ర్యాలీలు భవిష్యత్తులో నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ, ముస్లింలు అనే బేధ భావం లేదన్నారు. ఈ క్లిష్ట పరిస్థితులలో యావత్ భారతదేశం సైన్యానికి అండగా ఉన్నామన్న ధైర్యాన్నిద్దామన్నారు. ఈ సందఠరేగా వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మనమందరం భారతీయులం, భారతదేశంపై ఎటువంటి దాడులు జరిగిన ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నో రకాలుగా ఇబ్బంది పెడుతున్న పాకిస్తాన్ తీవ్రవాదాన్ని అంతమొందించాలని, ఇందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతు ఇవ్వాలన్నారు. ఈ ర్యాలీలో అడిషనల్ ఎస్పీ వి.భీమరావు, ఎక్సైజ్, అగ్నిమాపక శాఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు







# గోవిందపల్లె అభివృద్ధికి కృషి చేస్తా

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. మే 10 . పల్లె వెలుగు** ):ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. శనివారం ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లెలో శ్రీ ఉమామహేశ్వర స్వామివారి ఆలయ పున: ప్రతిష్టలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తో విశేష పూజలు చేయించి, తీర్థ ప్రసాదాలు అందించి ఆలయ మర్యాదలతో సన్మానం చేశారు. అనంతరం గ్రామస్థులు, టీడీపీ నాయకులతో ఎంపీ శబరి సమావేశమై గోవిందపల్లె గ్రామాభివృద్ధికి సహకరిస్థానని హామీ ఇచ్చారు.

# నేడు కనకనపల్లిలో కన్నడ ప్రేమాభిషేక సామాజిక నాటక ప్రదర్శన

## కళనాయకుడి పాత్రలో తెదేపా బీసీ సెల్ తాలూకా ఉపాధ్యక్షుడు మంజు తారక్



**అమరాపురం పల్లె వెలుగు మే 10:** మండల పరిధిలోని ఆలద పల్లి పంచాయతీ కనకనపల్లి గ్రామం నందు నాటక రచయిత కేటి అల్లి నాగరాజు నిర్దేశనంలో ప్రేమాభిషేక (దుష్టర దౌర్జన్య) అను కన్నడ సామాజిక నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మడకశిర తాలూకా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కనకనపల్లి మంజు తారక్ మా ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ నాటక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పే స్వామి హాజరవుతారన్నారు. ఈ నాటక ప్రదర్శనలో కళ నాయకుడిగా తాను నటించడం జరుగుతుందని, కావున తాలూకా లోనే కాకుండా కరా?టక సరిహద్దు ప్రాంతాల నుంచి సామాజిక నాటక అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులు కలను ప్రోత్సహించి నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా నడలుడం లో శ్రీ ఆంజనేయస్వామి ఊరేగింపు



**అమరాపురం పల్లె వెలుగు మే** మండల పరిధిలోని వలస పంచాయతీ, నడులుడం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దినచర్ కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్వామివారిని పురవీధుల గుండా గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం భక్తాజులు డిజె సౌండ్ వాయిద్యాలతో నాట్య ప్రదర్శనలతో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి మొక్కులు మధ్యాహ్నం 2 గంటల నుంచి అన్న ధాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భక్తి భజన కీర్తనలు ఏర్పాటు చేశారు. 11న ఆదివారం స్వామి వారికి 101 ఏడే పూజ అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున వలస, విరుపసముద్రం, నడులుడం గ్రామాల ప్రజలతో పాటు, యావన్మ%శీ%ది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా నిర్వాహకులు, గ్రామస్తులు కోరారు. ఉదయం నుంచి రోజంతా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలస మాజీ సర్పంచ్ ఎల్.శివరుద్రప్ప, సర్పంచ్ నాగవేణి హితే%శీ%ద్ర, నడులుడం గ్రామ ఆలయ పర్యవేక్షకులు చిత్ర శేఖర్, వలస నాగేంద్రప్ప మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత్-పాక్ కాల్పుల విరమణ... ప్రపంచ నేతలు ఏమన్నారంటే...!

గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడులకు తెరదించుతూ భారత్, పాకిస్థాన్ దేశాలు కీలక నిర?యం తీసుకున్నాయి. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు అధికారికంగా వెల్లడైంది. అణ్వస్త్ర దేశాలైన ఈ పొరుగు దేశాల మధ్య తాజా పరిణామంపై ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు, శాంతియుత చర్చలకు ఇది మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. ఈ ఒప్పందం వెనుక అమెరికా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయంపై స్పందిస్తూ, "అమెరికా మధ్యవర్తిత్వంతో రాత్రంతా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం, భారత్ మరియు పాకిస్థాన్ తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని

# బాధిత కార్యకర్తలను పరామర్శించిన

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ



**ఎమ్మిగనూర్ పల్లె వెలుగు మే 10** ఎమ్మిగనూరు పట్టణంలోని 10వ వార్డు కార్యకర్త శ్రీ ఉదయ్ అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివనీలకంఠ వ్యక్తిగతంగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే, 29వ వార్డు కార్యకర్త శ్రీ నరసింహులు ప్రమాదవశాత్తూ చేయి విరిగి ఎమ్మిగనూరు మెడికేర్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బుట్టా శివనీలకంఠ , హాస్పటల్‌కు వెళ్లి స్వయంగా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితునికి తగిన వైద్య సేవలు అందేలా చూసేందుకు అనుగుణమైన సూచనలు చేశారు. పార్టీ తరపున పూర్తి మద్దతుగా ఉండనున్నామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, పార్టీ ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న రాములమ్మను ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకు న్న ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 10** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల మండల పరిధిలోని పెద్దనెలటూరు గ్రామ టీడీపీ నాయకులు వెంకట్రాముడు భార్య రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ పరంగా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వీర సైనికుడి త్యాగాన్ని "దేశం"మరిచిపోదు వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 10** భారత్ - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశ రక్షణ విధుల్లో ఉండగా పాక్ సైనిక కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ త్యాగాన్ని భారతజాతి ఎన్నడు మరిచిపోదని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సీనియర్ పాత్రికేయులు షబ్బీర్ శంకర్ , రజాక్, కే ఎండి ఫారుక్‌త్రికేయుల బృందం చేపట్టిన క్యాండిలైట్స్ ర్యాలీలో కదిరికోట ఆదెన్న పాల్గొన్నారు. సోమప్ప సర్కిల్లో ఉంచిన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ.వీరోచిత పోరాటంలో తనువు చాలించిన మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# భారత్ పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ కి నివాళులర్పించు



**(శ్రీశైలం మే 10 పల్లె వెలుగు )**భారత పాకిస్తాన్ యుద్ధం లో వీర మరణం పొందిన మనవీర జవాన్ మురళి నాయక్ కి ఫోటో కు పూల మాల వేసి శ్రద్ధాంజలి తెలియజేయడమైనది (10/05/2025) శ్రీశైలం లో శ్రీ సిద్దరామప్ప షాపింగ్ కాంప్లెక్స్ లోని వ్యాపారస్తులు మరియు నాయకులు శ్రీశైలం బీజేపీ మాజీ మండలం అధ్యక్షులు మాయాలూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# మాలల ఆశాజ్యోతి పివి రావు



**బనగానపల్లె మే 10 పల్లె వెలుగు** మాలల ఆశాజ్యోతి పీవి రావు అని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి అన్నారు. శనివారం పివి రావు 73వ జయంతి సందఠరేగా బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందఠరేగా దస్తగిరి మాట్లాడుతూ 1952 సంవత్సరం తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో జన్మించారని వృత్తి రీత్యా ఐఆర్ఎస్ జిల్లా స్థాయి అధికారి అయితే మాలల కోసం ఉద్యోగమునకు లెక్కచేయకుండా రాజీనామా చేసి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో తన జీవితమును త్యాగం చేసిన మహానుభావుడని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుర్రం లక్ష్మి రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు ముక్కామల బెన్నీ మండల నాయకుడు కే శివుడు మాల బాలు తదితర మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు

# అహోబిలేశుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 10 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి శనివారం అహోబిలం క్షేత్రాన్ని సందర్శించి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహా జయంతి వేడుకలలో పాల్గొని ఎగువ అహోబిలంలో జరుగుతున్న శ్రీ స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ వేద పండితులు ఆయనకు శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వైకాపా నాయకులు పాల్గొన్నారు



# కొద్దిసేపట్లో స్వగ్రామం చేరుకోనున్న వీర జవాన్ మురళి నాయక్ మృతదేహం



**బెంగళూరు చీఫ్ బ్యూరో మే 10 పల్లె వెలుగు** ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ మృతదేహం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. మరో కొద్ది నిమిషాల్లో జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివ స్తున్నారు.జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు రేపుఆదివారంస్వగ్రామం కల్లితండాలో జరుగనున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెూంమంత్రి వంగలపూడి అనిత,మంత్రి నారా లోకేష్ హాజరుకాను న్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించ నున్నారు. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటుంబసభ్యు లను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో కల్లితండా లో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నా రు. అలాగే అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీఐపీలు పాల్గొననున్నారు. వీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

# ఎలాగైతేనేం... భారత్-పాక్ యుద్ధం ఆపాను:

భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్ స్పందించారు. ఈ విషయంలో ఓ శుభవార్త అందిందని, తాను చేసిన శాంతి ప్రయత్నాలు ఫలవంతమయ్యాయని వెల్లడించారు. భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల విషయంలో తాము జోక్యం చేసుకోబోమని అమెరికా ఉపాధ్యక్షుడు చెప్పడం సరికాదని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ తాను పట్టువిడవకుండా అమెరికాలోని రిపబ్లికన్లు, డెమొక్రటిక్ పార్టీల నేతలతో పాటు, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల నాయకులతోనూ నిరంతరం సంప్రదింపులు జరిపానని పాల్ తెలిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగానే ఉద్రిక్తతలు చల్లబడే దిశగా, శాంతియుత వాతావరణం నెలకొనే దిశగా ఎట్టకేలకు శుభవార్త అందిందని పేర్కొన్నారు.

# పాలనాంశాలపై సమీక్ష



## శ్రీశైలాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి తీర్థయాత్ర పూర్తి సంతృప్తినివ్వాలి
## పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన
## ఉద్యోగులందరూ జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలి
## విధినిర్వహణలో పారదర్శకత ఉండాలి.
## పనులలో పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలు ఉండాలి.
## -కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు

**శ్రీశైలం మే 10 పల్లె వెలుగు** శ్రీశైలక్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి కూడా తమ తీర్థయాత్ర పూర్తి సంతృప్తినివ్వాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అన్నారు. భక్తులకు వసతి కల్పన, సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదవితరణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ఆ విధంగా సిబ్బంది అందరు కూడా కృషి చేయాలన్నారు. పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా (10.05.2024) కార్యనిర్వహణాధికారి దేవస్థాన పరిపాలనా సంబంధి అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభాగాధికారులందరు కూడా ఎప్పటికప్పుడు వారివారి విభాగాల సిబ్బందికి తగు దిశానిర్దేశం చేస్తూ సమన్వయంతో విధులను నిర్వర్తింపజేయాలన్నారు. ఏ ఉద్యోగి కూడా తన విధినిర్వహణలో అలసత్వంతో ఉండకూడదన్నారు. ఉద్యోగులందరు కూడా జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా విధినిర్వహణలో పారదర్శకత ఎంతో ముఖ్యమన్నారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకనుగుణంగా ఆయా మౌలికసదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ విభాగంవారు శాస్త్రీయ అంశాల ఆధారంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అదేవిధంగా రాబోవు అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్షేత్రాభివృద్ధికి సంబంధించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అన్ని నిర్మాణ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలకు నాణ్యమైన మెటీరియలును వాడాలన్నారు. అదేవిధంగా పనులలో తప్పనిసరిగా పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ముఖ్యంగా ఆయా పనులలో ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో మరిన్ని శౌచాలయాలను నిర్మించాలన్నారు. విమానశ్రయాలలో ఉండేవిధంగా ఈ శౌచాలయాలు ఉండాలన్నారు. అనంతరం ఇటీవల పూర్తి చేయబడిన ఇంజనీరింగ్ పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, సమీపభవిష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు. అన్నప్రసాదవితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయా వంటకాలలో కూరగాయలను విరివిగా వాడాలన్నారు. ముఖ్యంగా అన్నప్రసాదవితరణలో ప్రతీ వంటకం కూడా ప్రతీ భక్తుడికి అందేవిధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. భక్తులు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం క్షేత్రపరిధిలోని పంచమఠాలు, మల్లమ్మమందిరం, గో సంరక్షణశాల, ఉద్యానవనాలు మొదలైనవాటిని దర్శించేవిధంగా భక్తులలో మరింత అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఉద్యానవనాలలో కూడా మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఉద్యానవనాలలోని నడకదారులలో బండపరుపులకు అవసరాన్నిబట్టి మరమ్మతులు చేయాలన్నారు. ఉద్యానవనాల చుట్టూ ఉన్న కటాంజనాలకు ఎప్పటికప్పుడు పెయింటింగ్ పనులు చేపడతుండాలన్నారు. ఆయా ఉద్యానవనాలలో మరియు తోటలలో మరిన్ని వృక్షజాతులను, ఔషధమొక్కలను, పండ్లమొక్కలను నాటాలన్నారు. ముఖ్యంగా శ్రీస్వామిఅమ్మవార్లకు కైంకర్యానికి వినియోగించే పూలమొక్కలను అధికసంఖ్యలో నాటాలన్నారు. అదేవిధంగా క్షేత్రపరిధిలో బిల్వం మొక్కలను ఎక్కువగా పెంచాలన్నారు. రాబోవు వర్షాకాలం ముగిసేలోగా క్షేత్రంలో కనీసం 3వేల మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు



రూపొందించుకోవాలన్నారు. మొక్కలునాటే కార్యక్రమం ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. దేవతావృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, పూలమొక్కలు, పండ్లమొక్కలు, సుందరీకరణ మొక్కలు ఆయా ప్రదేశాలలో నాటేవిధంగా సమగ్రమైన ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా మొక్కలు నాటాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ మొత్తం మొక్కలలో 30శాతం మేరకు దేవతావృక్షాలను నాటాలన్నారు. క్షేత్రపరిధిలోని పార్కింగు ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలలో నీడనిచ్చే చెట్లు నాటాలన్నారు. వలయరహదారికి ఇరువైపులా కూడా మరిన్ని నీడనిచ్చే మొక్కలను నాటాలన్నారు. రుద్రాపార్కులోని ఏకశిలా రుద్రదేవుని విగ్రహం ఎదురుగా రాతినందిని నెలకొల్పేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యానవనాలలో చిన్నపిల్లలు ఆడుకునేందుకు మరిన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఉద్యానవనాలలో తిరగలి, రోకలి, కవ్వం, సన్నెకల్లు మొదలైన గృహోపకరణాల నమూనాలను ఉద్యానవనాలలో ఏర్పాటు చేయాలన్నారు. దీనివలన మన పూర్వజీవనాధారాలపై చిన్నపిల్లలలో అవగాహన కలుగుతుందన్నారు. గోశాలలో శుచి, శుభ్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీనివలన గోశాలలో పవిత్రత వాతావరణం నెలకొంటుందన్నారు. ముఖ్యంగా గోవులకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటికి కాలానుగుణంగా టీకా మందులను వేయించాలని ఆదేశించారు. గోవుల సంరక్షణకు అవసరమైన ఔషధాలన్నింటిని తగినతంగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీకార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ. అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఇంఛార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు ప్రజా సంఘాల నాయకుల బహిరంగ లేఖ



**అనంతపురం అర్బన్ మే 10 నంది దినపత్రిక ప్రతినిధి** అనంతపురం జిల్లా ఓపీడీఆర్, జలసాధన సమితి, రాయలసీమ విద్యావంతుల వేదిక, భారత కార్మిక సంఘాల సమాఖ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు సీఎంకు బహిరంగ లేఖ రాశారు. అనంతపురంలోని టవర్ క్లాక్ వద్ద లేఖను వారు విడుదల చేశారు. హంద్రీనీవా లైనింగ్ పనులు ఆపాలని, కాలువ ఆధునికీకరణ చేయాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.

## సొంతం గ్రామానికి చేరుకున్న మురళీ నాయక్ మృతదేహం



**కల్లి తండా అనంతపురం జిల్లా మే 10 నంది తెలుగు దినపత్రిక ప్రతినిది** గోరంట్ల మండలంలోని కల్లి తండాకు వీర జవాన్ మురళీ నాయక్ మృతదేహం చేరుకుంది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత బెంగళూరు నుంచి జవాన్ పార్థివ దేహంతో బయలుదేరిన ప్రత్యేక వాహనం రాత్రి 9:30 గంటల తర్వాత స్వగ్రామానికిచేరుకుంది. గోరంట్ల మండలంతోపాటు చుట్టుపక్కల. ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చి మురళీ నాయక్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

## ఫేక్ న్యూస్ షేర్ చేస్తే చర్యలు: జిల్లా ఎస్పీ జగదీశ్




సోషల్ మీడియా యూస్ ఎంత ఉందో ఆంతే మిస్ యూస్ అంతే ఉంది వాస్తవాలను చెక్ చేసుకోకుండా సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, పోస్టులు పెట్టి ఇబ్బందులు పడొద్దని జిల్లా ఎస్పీ జగదీశ్ ప్రజలకు సూచించారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసే ముందు వాస్తవమో కాదో నిర్ధారించుకోవాలని తెలిపారు. ఆ తర్వాతనే సోషల్ మీడియాలో షేర్ చేయాలని సూచించారు. ఫేక్ న్యూస్లు షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ములుగు జిల్లా బ్యూరో : మే 10( పల్లె వెలుగు )** ములుగు మండల కేంద్రానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనతో వారి కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ములుగు గ్రామానికి చెందిన గొర్రె మల్లేశ్(35) బంధువుల వివాహానికి వెళ్లాడు. పెళ్లి వద్ద ఏటూరునాగారానికి చెందిన బంధువు నూనేటి లక్ష్మణ్ తో కలసి మల్లంపల్లి వరకు వెళ్లి పని ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బండ రాయిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. మల్లేశ్ పరిస్థితి విషమంగా ఉండడంతో హనుమకొం డలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## భూక్య జంపన్న ఆధ్వర్యంలో శారద హాస్పిటల్ నేతృత్వంలో వైద్య శిబిరం



**ములుగు జిల్లా బ్యూరో : మే 10( పల్లె వెలుగు )** ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో డా,, పోరిక .ప్రశాంత్ (శారద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ) నేతృత్వంలో డాక్టర్ల బృందం డా,,తిరుపతి రావు అప్టికల్ ఆఫీసర్, నవీన్ ఫార్మసిస్ట్,,మౌనిక ఏ ఎన్ ఎమ్ గారిచే ఈ రోజు ములుగు మండలం బరిగలాని పల్లి గ్రామంలోని ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.. ఈ వైద్య శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో వృద్ధులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి తమ తమ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించారు.. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ వివిధ రకాల టెస్టులు చేయడం జరిగింది అలాగే వివిధ రకాల అనారోగ్య బాధితులకు వారి వారి తగిన మందులను డాక్టర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది.. అలాగే ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు భూక్య జంపన్న కృతజ్ఞ తలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో భూక్య జంపన్న పాటు మేపా అధ్యక్షులు విరబోయిన రాజేం దర్ బాదావత్ రాజ్ కుమార్ విక్రమ్ యాదవ్ మట్టేవాడ రాజు డాంగి సురేందర్ పాల్గొన్నారు..

## సరిహద్దుల్లో కాల్పులు... బీఎస్ఎఫ్ ఎస్సై వీరమరణం

జమ్ముకాశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉద్రిక్త పరిస్థితులు మరోసారి నెలకొన్నాయి. ఆర్ఎస్ పురా సెక్టార్‌లో జరిగిన కాల్పుల్లో సరిహద్దు భద్రతా దళానికి (బీఎస్ఎఫ్) చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇంతియాజ్ దేశం కోసం ప్రాణాలర్పించారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం ప్రకారం, సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇంతియాజ్ ఆర్ఎస్ పురా సెక్టార్‌లోని ఒక బీఎస్ఎఫ్ సరిహద్దు ఔట్‌పోస్ట్‌కు నేతృత్వం వహిస్తున్నారు. ఆ సమయంలో, సరిహద్దు ఆవలి నుంచి దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఆయన ధైర్యంగా ప్రతిఘటించారు. విధి నిర్వహణలో భాగంగా శత్రువులతో పోరాడుతూ, అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి మహమ్మద్ ఇంతియాజ్ అమరుడయ్యారని బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. దేశ రక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంది. అమర జవాన్ ఇంతియాజ్ పార్థివదేహానికి జమ్మూలోని పలౌరాలో గల ఫ్రాంటియర్ హెడ్ క్వార్టర్స్‌లో పూర్తి సైనిక లాంఛనాలతో నివాళులర్పించే కార్యక్రమం జరగనుంది.

## మంగపేట మండలంలో రోడ్లపై ఇసుకలారీల నిలుపుదలను అరికట్టండి

**ఈ విషయంలో స్థానిక మంగపేట తాహాసిల్దార్, ఎస్సై ప్రత్యేక చొరవ తీసుకోవాలి**
**ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి విజ్ఞప్తి**



**ములుగు జిల్లా బ్యూరో : మే 10, పల్లె వెలుగు )** మంగపేట మండలంలో ఇసుక లారీల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై లారీలను నిలపడం వల్ల మండల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్కడక్కడ రోడ్లకు రెండు వైపులా లారీలను నిలుపుదల చేయడంతో ఇతర ప్రయాణికులు చాలా అవస్థలు పడుతున్నారని, రాత్రిపూట లారీలు తాకడంతో చాలా గేదేలు చనిపోతున్నాయని, ఇసుక లారీల వల్ల మండలంలో రోడ్ల పరిస్థితి చూస్తే చాలా భయాందోళనకరంగా ఉందని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంలో అధికారులు కూడా అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల సౌకర్యార్థం తగు చర్యలు తీసుకోవల్సిన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని, ప్రమాదాలను అరికట్టాలని, ఈ విషయంలో స్థానిక మంగపేట మండల తాహసిల్దార్, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని త్వరలో గౌరవ ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గార్ల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్.. తీవ్రంగా స్పందించిన భారత్



భారతదేశం, పాకిస్థాన్ మధ్య కుదిరిన ఒక అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆరోపించారు. రాత్రి 11 గంటలకు కొద్దిసేపటి ముందు ఆయన ఒక సంక్షిప్త మీడియా సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. పాకిస్థాన్ చర్యలకు భారత సాయుధ దళాలు తగిన రీతిలో బదులిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. "గత కొన్ని గంటలుగా, ఈ సాయంత్రం మనం కుదుర్చుకున్న అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోంది," అని విక్రమ్ మిస్రీ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన అన్నారు. "ఇది ఈరోజు ముందుగా కుదిరిన అవగాహనను పూర్తిగా ఉల్లంఘించడమే," అని ఆయన నొక్కి చెప్పారు. ఇరు దేశాల మధ్య సయోధ్యకు ఈ పరిణామాలు విఘాతం కలిగిస్తాయని ఆయన పరోక్షంగా సూచించారు. భారత సాయుధ దళాలు పాకిస్థాన్ వైపు నుంచి జరుగుతున్న ఈ ఉల్లంఘనలకు "తగిన రీతిలో సమాధానం ఇస్తున్నాయని" మిస్రీ తెలిపారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు భారత్ కట్టుబడి ఉందని, అయితే తమ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేసారు. "ఈ ఉల్లంఘనలను తక్షణమే సరిదిద్దాలని పాకిస్థాన్‌కు పిలుపునిస్తున్నాము," అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. విక్రమ్ మిశ్రీ చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు, హెచ్చరికలపై పాకిస్థాన్ నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు. ఈ తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ఆగిరపల్లి, చీఫ్ బ్యూరో మే 9: పల్లె వెలుగు** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరపల్లి మండలం కృష?వరం గ్రామానికి చెందిన అన్నే అప్పారావు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి అన్నారు, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ప్రత్యేకంగా ఆర్థిక సహాయం అందిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు,అప్పారావు కుటుంబం గత కొంత కాలంగా తెలుగుదేశం పార్టీ కి గ్రామానికి ఎన్నో సేవలు చేసారని అలాంటి కుటుంబాన్ని ప్రభుత్వం, పార్టీ అండ దండలుగా నిలుస్తుందని మంత్రి తెలిపారు,కుటుంబానికి ప్రభుత్వం తరపున వివిధ ఆర్థిక, సంక్షేమ పథకాలు అందేలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

## డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ .




**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 10పల్లె వెలుగు** డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను శనివారం నాడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పంచాయతీరాజ్ కింద నిధులు మంజూరు చేసి ఆళ్లగడ్డ నియోజకవర్గన్ని అభివృద్ధి చేయాలని పవన్ కళ్యాణ్ ను కోరిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఈ సందర్భంగా డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు పలు విషయాలపై చర్చించారు.

# గంగమ్మకు వెంకన్న సారె

గంగ జాతరను పురస్కరించుకుని వేంకటేశ్వరస్వామి చెల్లెలుగా ప్రసిద్ధికెక్కిన తాతయ్యగుంట గంగమ్మకు టీటీడీ ఆనవాయితీగా అందజేసే మేల్‌చాట్, పసుపు, కుంకుమ (సారె) శనివారం సాయంత్రం ఆలయానికి చేరుకుంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు సాయంత్రం 4గంటలకు స్థానిక గోవిందరాజ స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు అందజేశారు. అక్కడి నుంచి కర్నాలవీధి, గాంధీరోడ్డు, బండ్ల వీధి, పెద్దకాపు వీధి మీదుగా అమ్మవారి సారె ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకుంది. ఊరేగింపు ముందు కళాకారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకన్నాయి. పలువురు లయబద్ధంగా నాట్యం చేస్తూ ఊరేగింపునకు జాతర కళను తెచ్చిపెట్టారు. ఎమ్మెల్యే కుమారుడు ఆరణి మదన్, అన్న కుమారుడు శివలు న ృత్యం చేసి సందడి చేశారు. కాగా, శనివారం భక్తులు దొరవేషంలో అమ్మవారిని దర్శించుకున్నారు. కైకాల కులస్థులు దొర వేషాన్ని, చాకలి కులస్థులు మంత్రి వేషాన్ని వేశారు.



**నేడు మాతంగి వేషం**

గంగజాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం మాతంగి వేషాన్ని భక్తులు ధరిస్తారు. తలకు పసుపుగుడ్డను జడలా కట్టి కొప్పుముడివేసి దానికి మల్లెపూలను చుట్టుకుంటారు. ?శరీరమంతా గంధం పూసుకుని తెల్ల చీర, లేదా పసుపు చీర కట్టుకుని రవిక తొడుక్కుంటారు. మెడలో పూలహారం వేసుకుంటారు. ఒడిబాల కట్టుకుని అందులో అక్షింతలు, దువ్వెన, భరిణి, రవిక, పసుపు, కుంకుమలు పెట్టుకుంటారు. మాతంగి వెయ్యికళ్ల దేవతని ముఖానికి, ఒళ్లంతా నల్లని ఎర్రని బొట్లు పెట్టుకుంటారు. పలకలు వాయిస్తూ, కొమ్ములు ఊదుతూ ఉంటే మాతంగి వేషగాళ్లు లయబద్ధంగా చిందులు వేస్తూ వచ్చి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. తాతయ్యగుంట గంగమ్మకు మంత్ర మహేశ్వరి శ్రీశక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతి వజ్రపు తిలకాన్ని బహూకరించారు. శనివారం సారె సమర్పించిన ఆమె రూ.2లక్షల విలువైన వజ్రపు తిలకాన్ని ఈవో జయకుమార్‌కు అందజేశారు.

## వైభవంగా స్వామివార్లకు సదస్యం




ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఉపాలయంలో ఉన్న శ్రీరమాసత్యనారాయణస్వామి దివ్య కల్యాణో త్సవంలో భాగంగా శనివారం స్వామివారికి నిత్యార్చన, అమ్మవారికి కుంకుమ పూజ, సాయంత్రం నిత్య ఉపాసన, బలిహరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం స్వామివారికి సదస్యం కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. ర్యాలి ఉమా కమండలేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శివుడికి అభి షేకాలు, అమ్మవారికి కుంకుమార్చన అనంత రం రాత్రి మహదాశీర్వచనం, నీరాజన మంత్ర పుష్పం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో భక్తజనం పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి బీహెచ్‌వీ రమణమూర్తి ఏర్పాట్లు నిర్వహించారు.

# దేశమే ముందు

**దేశానికి కష్టమొస్తే కలిసి నడవాలి.. ప్రపంచాన్ని పీడిస్తున్న ఉగ్రవాదం**

**త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం**

**కాల్పుల విరమణ శుభపరిణామం**

**కేంద్రానికి అండగా ఉంటాం: బాబు**

**కుల మతాల ఐక్యతే బలం: పవన్**

**రాజ్‌భవన్‌లో సర్వమత సమావేశం**

**పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం**



"దేశానికి కష్టమొస్తే సంఘటితంగా ఉండటంతోపాటు కలిసికట్టుగా నడవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా దేశానికి కష్టమొస్తే దేశమే ముందు అనేది అందరి నినాదం కావాలి." అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 'ఇంటర్ ఫెయిత్'(సర్వమత) కార్యక్రమం నిర్వహించారు. ఈ సీందరరేగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదమని, దేశ అనిశ్చితికి.. ఆర్థిక ఇబ్బందులకు ఉగ్రవాదం, తీవ్రవాదం కారణమవుతున్నాయని పేర్కొన్నారు. "పహల్గాం ఉగ్రదాడి కేవలం పర్యాటకులపై జరిగింది కాదు. దేశ శాంతిసుస్థిరతలపై జరిగిన దాడి. కులమతాలకు అతీతంగా ఇలాంటి చర్యలను ఖండించాలి. దేశం కోసం పోరాడి మురళీనాయక్ వీరమరణం పొందటం బాధాకరం. మతవిద్వేషాలు లేని రాష్ట్రం మన ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం. ఎట్టకేలకు రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రకటన ఈ సమావేశం జరిగే సమయంలో రావడం శుభపరిణామం. కాల్పులు విరమిద్దామని పాకిస్థాన్ కోరడంతో భారత్ అంగీకరించింది. కేంద్రం ఏ నిర?యం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది." అని చంద్రబాబు అన్నారు.

**ఐక్యత చాటుదాం: పవన్ కల్యాణ్** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. దేశానికి కష్టమొస్తే అందరం ఐక్యంగా ఉంటామని చాటేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. "కష్టకాలంలో అందరూ ఐక్యంగా ఉండటమే మన బలం. ఏదైనా సమస్య వస్తే దేశంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ముందుకొస్తారు. అదే ఈ దేశ గొప్పతనం. ఎదుటివారు దాడి చేస్తే వాటిని ఎదుర్కోనేందుకు యుద్ధం తప్పదు. మన సైన్యానికి మనమంతా అండగా ఉండాలి." అని తెలిపారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. "ఏ మహిళలను ముష్కరులు కన్నీళ్లు పెట్టించారో అదే మహిళాశక్తిని ప్రపంచానికి చాటేందుకు ఇద్దరు మహిళా అధికారులను ముందుపెట్టి పాకిస్థాన్‌పై పోరు నడిపించడం గర్వించదగ్గ విషయం." అని అన్నారు.

**త్యాగాలు చిరస్మరణీయం: గవర్నర్** అన్ని మతాలవారు కేంద్ర ప్రభుత్వానికి, సైన్యానికి సంపూర? మద్దతు ప్రకటించడం చాలా సంతోషకర పరిణామమని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు. డీజీపీ హరీశ్ కుమార్‌గుప్తా.. భద్రతాదళాల సన్నద్ధతను వివరించారు. పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీ నాయక్‌కు మౌనం పాటించి నివాళులర్పించారు.

**జాతీయ రక్షణ నిధికి అయ్యన్న విరాళం**

**నెల జీతం రూ.2.17లక్షలు అందజేసిన స్పీకర్**

జాతీయ రక్షణ నిధికి తన నెల వేతనం రూ.2.17లక్షలను విరాళంగా(ఆన్‌లైన్‌లో) అందజేసినట్టు ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్ల సంక్షేమానికి తన వంతు సాయంగా అందజేసినట్లు చెప్పారు. ఉగ్రవాద నిర్మూలనకు దేశ సాయుధ దళాలు చేస్తున్న పోరాటం ప్రతి భారతీయుడిలోనూ సూర్తిని రగిలిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## వీర జవాన్ల మాత ృమూర్తులకు పోలీసుల పాదసేవ



దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో పోరాటం చేస్తున్న సైనికుల తల్లిదండ్రులను కర్నూలు జిల్లా కోడుమూరు పోలీసులు ఘనంగా సన్మానించారు. కోడుమూరుకు చెందిన జవాన్లు సునీల్‌బాబు, వినోద్ ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా సరిహద్దుల్లో పోరాటం చేస్తున్నారు. మరో జవాన్ సునీల్ తన సెలవులు రద్దు చేసుకుని యుద్ధ క్షేత్రానికి బయలుదేరి వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు సీఐ తబ్రేజ్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆ జవాన్ల తల్లిదండ్రులకు శాలువా కప్పి, సెల్యూట్ చేశారు. సీఐ తబ్రేజ్, ఎస్ఐ ఎర్రిస్వామి ఆ ముగ్గురు జవాన్ల మాత ృమూర్తులు ఆదిలక్ష్మి, నాగమణి, లక్ష్మీదేవి పాదాల ను కడిగి పాదసేవ చేశారు.

# అన్నింటికి ఒక్కరేనా..?

**అన్ని పనులు వార్డెనే చేసుకోవాలి..**

**విద్యార్థులపై చదువులతోపాటు వంట, క్లీనింగ్ పనుల భారం**



సాంఘిక సంక్షేమ శాఖ వసతి గ ృహాల్లో (హాస్టల్స్) సిబ్బంది కొరత వేధిస్తోంది. ఫలితం గా ఇటు విద్యార్థులు, అటు వార్డెన్స్ ఇబ్బందు లు పడుతున్నారు. ఈ హాస్టల్స్‌లో ఒకటి నుంచి ఇంటర్, డిగ్రీ వరకు చదువుకునే విద్యా ర్థులు ఉంటారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల హాస్టల్స్‌లో ఒక వార్డెన్, కుక్, కమాటి, వాచ్‌మెన్‌లు ఉన్నారు. కాని ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీ రింగ్, నర్సింగ్ తదితర వ ృత్తి విద్యా కోర్సులు చదివే విద్యార్థుల హాస్టల్స్‌లో మాత్రం వార్డెన్ ఒక్కరే వున్నారు. ఆ నాలుగు పనులు ఈ వార్డె నే చూసుకోవాల్సి రావడంతో విద్యార్థులు, వార్డె న్స్ ఇబ్బంది పడుతున్నారు. కుక్, కమాటీలు లేకపోవడంతో కొందరు వార్డెన్‌లు హాస్టల్స్ విద్యార్థుల నుంచి కొంత మొత్తం సేకరించి వంట మనుషులను ఏర్పాటు చేశారు. కుక్‌లు దొరకని చోట వార్డెన్‌లే వంట చేస్తూ విద్యార్థు లతో పనులు చేయిస్తున్నారు. ఒకవైపు కళాశా లల్లో చదువు, ఇతర అంశాలలో ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు హాస్టల్స్‌లో పనులు, ఇతర వేధింపులతో సతమతం అవుతున్నారు. మహిళల హాస్టల్స్‌లో చదివే విద్యార్థినులకు చదువులతోపాటు హాస్టల్స్ పనుల భారం తోడైంది. ఈ క్రమంలో కొందరు మధ్యలోనే హాస్టల్స్‌ను వదిలి వెళ్లాల్సి వస్తోంది. అన్ని ప్రభుత్వ వ్యవస్థలలో అవుట్ సోర్సింగ్ ద్వారా నియామకాలు జరిగినట్లే ఎస్సీ హాస్టల్స్‌లోను సిబ్బందిని నియమించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎస్సీ కళాశాలల వసతి గ ృహాల్లో విద్యార్థుల సౌకర్యం కోసం సిబ్బందిని నియమించాలి. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యనందించాలి' అని మండపాకకు చెం దిన కె.బాబూరాజేంద్రప్రసాద్ కోరుతున్నారు.

**ఇది రాష్ట్రవ్యాప్త సమస్య** జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో 35 వసతి గ ృహాలను నిర్వహిస్తు న్నారు. వాటిలో కళాశాల విద్యార్థులకు 13 ఉన్నాయి. 686 మంది విద్యార్థులకు గాను, 334 మంది యువకులు, 352 మంది బాలి కలు వున్నారు. వీరంతా ఇంటర్, డిగ్రీ, పాలి టెక్నిక్, ఇంజనీరింగ్ కోర్సులు చదువుతున్న వారు. వాటిలో ఒక్క వార్డెన్ మాత్రమే ఉం టారు. చిన్న పిల్లల హాస్టల్స్‌లో వార్డెన్‌తో పాటు ఇతర సిబ్బంది వుంటారు. ఇది రాష్ట్రవ్యాప్త సమస్య.

# ఇస్లాం పేరిట పాక్ మారణహోమం



**ఆ దేశానికి ఇస్లాం పేరు పలికే అర్హత లేదు**

**భారత భూమి కోసం ప్రాణాలర్పిస్తాం**

**మజ్లిస్ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ**

ఇస్లాం శాంతి, సామరస్యానికి ప్రతిరూపం అని, పాకిస్థాన్ మాత్రం ఇస్లాం పేరుతో మారణహోమం స ృష్టిస్తోందని, దీనికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హెచ్చరించారు. పవిత్ర మాసంలో చిన్నపిల్లల్ని, అమాయకుల్ని చంపే పాకిస్థాన్‌కు.. ఇస్లాం పేరు పలికే అర్హత లేదన్నారు. అమాయకుల్ని, చిన్న పిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని పేర్కొన్నారు. ఇస్లాం పేరుతో పాక్ అబద్ధపు ప్రచారం చేస్తోందని, మారణహోమం స ృష్టిస్తోందని విమర్శించారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్యర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటైన ఉర్దూ జర్నలిస్టుల అవార్డుల ప్రదానోత్సవంలో ఒవైసీ మాట్లాడారు. పాకిస్థాన్ విధానాలను తాము ఎప్పుడో తిరస్కరించామని పేర్కొన్నారు. పాకిస్థాన్ దాడులు చేస్తే అంతకుమించి భారత్ దాడి చేస్తుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు. ఆ దేవుడి దయతో మనం ఈ భారత భూమిపై జన్మించామని.. ఈ భూమి కోసమే ప్రాణాలు అర్పిస్తామని చెప్పారు. పాకిస్థాన్ దుశ్చర్యలను ప్రతి ఒక్క భారతీయుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భారతదేశం నుంచి విడిపోయిన తరువాత పాకిస్థాన్.. ఇక్కడి హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూసిందన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు అతికిరాతకంగా అమాయకులను హతమార్చారని, దీనికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారన్నారని పేర్కొన్నారు. పాకిస్థాన్ ఆర్మీ భారత పౌరులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. భారత్‌లోని ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, భారత సైనికులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ ఇస్తున్నది రుణం కాదని, అది మిలిటెంట్ ఫండ్ అని ఆరోపించారు. రుణ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవార్డుల ప్రదానోత్సవంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ తదితరులు పాల్గొన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ తన భూభాగాన్ని ఉగ్రవాదం కోసం ఉపయోగించినంత కాలం ఇరు దేశాల మధ్య శాశ్వత శాంతి ఉండదని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. పాక్ దురాక్రమణ చర్యలను నిలిపే వరకు తాను భారత సాయుధ దళాలకు అండగా ఉంటానని ఎక్స్ వేదికగా ఆయన స్పష్టం చేశారు. పాక్ దాడిలో అసువులు బాసిన ఆర్మీ జవాన్ ఎంమురళీ నాయక్, ఏడీడీ రాజ్ కుమార్ థాపాకు నివాళులర్పించారు. కాల్పుల విరమణతో సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. కాల్పుల విరమణ భారత ప్రధాని ప్రకటించి ఉంటే సమంజసంగా ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

## మన ఎస్-400, బ్రహ్మోస్ మిస్సైల్ స్థావరాలకు ఎలాంటి నష్టం కలగలేదు: సోఫియా ఖురేషి

**పాకిస్థాన్ తప్పుడు ప్రచారాన్ని బహిర్గతం చేసిన భారత విదేశాంగ శాఖ**

**వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలకు నష్టంపై పాక్ వాదనలు అసత్యం అని వెల్లడి**

**మీడియాకు వివరాలు తెలిపిన కల్నల్**

**సోఫియా ఖురేషి**

భారత సైన్యానికి తీవ్ర నష్టం వాటిల్లిందంటూ పాకిస్థాన్ సాగిస్తున్న దుష్ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. తమ ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు ధ్వంసమయ్యాయని, పలు వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలపై దాడులు జరిగాయని పాకిస్థాన్ చేస్తున్న వాదనలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. ఉగ్రవాద శిబిరాలపై భారత్ జరిపిన దాడుల అనంతరం ఇరు దేశాల మధ్య కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయాలని ఒప్పందం కుదిరిన నేపథ్యంలో పాకిస్థాన్ ఈ తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, "పాకిస్థాన్ తమ జేఎఫ్-17 విమానాలతో మా ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను ధ్వంసం చేసినట్లు చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవం. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్ వంటి మా వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని వారు చేస్తున్న ప్రచారం కూడా కల్పితమే" అని తెలిపారు.



చండీగఢ్, వ్యాస్‌లలోని భారత ఆయుధాగారాలు దెబ్బతిన్నాయన్న పాక్ వాదనలు కూడా పూర్తిగా అబద్ధమని ఆమె కొట్టిపారేశారు. అంతేకాకుండా, భారత సైన్యం మసీదులను ధ్వంసం చేసిందంటూ పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను కల్నల్ ఖురేషి తీవ్రంగా ఖండించారు. "భారత్ ఒక లౌకిక దేశమని, మా సైన్యం రాజ్యాంగ విలువలకు అద్దం పడుతుందని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని ఆమె అన్నారు. ప్రెస్ ఇనార్మేషన్ బ్యూరో (పీఐబీ)కు చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం కూడా భారత సాయుధ బలగాలపై పాకిస్థాన్ చేస్తున్న పలు వాదనలను ఇప్పటికే ఖండించింది.

## కాల్పుల విరమణ... అయినా పాక్ ను నమ్మొద్దంటున్న నేతలు

భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలు చల్లారాయి. ఇరు దేశాల సైనిక దళాల మధ్య భూమి, గాలి, సముద్ర మార్గాలన్నింటిలోనూ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరింది. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి అధికారుల మధ్య జరిగిన సంభాషణ అనంతరం ఈ కీలక నిర?యం తీసుకున్నారు. ఈ ఒప్పందం సాయంత్రం 5 గంటల నుంచి తక్షణమే అమల్లోకి వచ్చింది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా సరే... పాకిస్థాన్ ను మాత్రం నమ్మొద్దని పలువరు భారత రాజకీయనేతలు అభిప్రాయపడ్డారు. పాక్ ను ఓ కంట కనిపెడుతుండాలని సూచించారు.

సిద్ధరామయ్య (కరా?టక ముఖ్యమంత్రి): కాల్పుల విరమణను స్వాగతిస్తూనే, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "భారత్, పాకిస్థాన్ రెండూ అంగీకరిస్తే మంచిదే. అయితే, మనం అప్రమత్తంగా ఉండాలి... కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపై ద ృష్టి సారించాలి" అని అన్నారు.

# 15 ఏళ్లుగా ఒక్కరికే కాంట్రాక్టా?

**ఎక్సైజ్‌శాఖలో విచిత్ర పరిస్థితి.. మద్యం సీసాలపై లేబుళ్లు వేసే కాంట్రాక్టు నిరవధికంగా ఓ వ్యక్తికే**

**ఆ సేవలు అందిస్తున్న ప్రభుత్వ సంస్థలున్నా పట్టించుకోని వైనం**

**కొందరు ఉన్నతాధికారుల పాత్రపై తీవ్ర ఆరోపణలు**



మద్యం సీసాల మీద అతికించే లేబుల్ (ఎక్సైజ్ ఒఅడెసివ్ లేబుల్-హీల్స్) కాంట్రాక్టును ఆబ్కారీ శాఖ 15 ఏళ్లుగా ఒకే వ్యక్తికి ఇవ్వటం చర్చనీయాంశంగా మారింది. సదరు వ్యక్తి పనితీరులో ఎటువంటి లోపాలున్నా, ప్రస్తుత అవసరాలకు తగినట్లు సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయకపోయినా, నిబంధనల ప్రకారం వ్యవహరించకపోయినా.. ఆయన గురించి పట్టించుకునే వారు లేరు. 2010లో ఎక్సైజ్ శాఖలో అడుగుపెట్టిన ఆయన 15 ఏళ్లుగా చక్రం తిప్పుతున్నారని ఆ శాఖలో చెప్పుకుంటున్నారు. సాధారణంగా టీజీ ఆన్‌లైన్, ఎన్‌ఐసీ వంటి సంస్థలు ఆన్‌లైన్, సాఫ్ట్‌వేర్ వంటి అంశాల్లో ప్రభుత్వ అవసరాల కోసం పని చేస్తుంటాయి. ప్రభుత్వ సంస్థలు కాబట్టి, భద్రత పరంగా కూడా అవి అనుమానాలకు తావులేని విధంగా సేవలందించే అవకాశం ఉంది. ఎక్సైజ్ శాఖలో లేబుల్స్ కాంట్రాక్టును కూడా ఈ సంస్థలకు అప్పగించేందుకు అవకాశం ఉంది. టీజీ ఆన్‌లైన్ ఈ తరహా సేవలను ఇప్పటికే అందిస్తోంది కూడా. కానీ.. ఎక్సైజ్ శాఖలో కొందరు ఉన్నతాధికారులు తమ స్వార్థం కోసం ప్రభుత్వ సంస్థలను కాదని, ప్రైవేటు వ్యక్తుల మీదనే ఆధారపడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు కంపెనీలు తక్కువకు కోట్ చేశాయని తొలుత కాంట్రాక్టు ఇచ్చినా.. తర్వాత కాలంలో ఏదో నిబంధన అడ్డుపెట్టుకుని మళ్లీ ధర పెంచేస్తున్నాయి. ఇదంతా లోపాయికారీగా నడుస్తోంది. ప్రస్తుతం మద్యం సీసాలకు లేబుళ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ 2010లో బీవోటీ (బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్) ప్రాతిపదికన ఎక్సైజ్‌శాఖలోకి వచ్చారు. తనే సాఫ్ట్‌వేర్ అందించడంతోపాటు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు చేసి, వాటిని ప్రభుత్వానికి మూడేళ్లలో అప్పగించేలా ఒప్పందం చేసుకున్నారు. కానీ, ఈ ఒప్పందాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పొడిగిస్తూనే ఉన్నారు. 2022లో టెండర్‌కు వెళ్లాలనుకున్నా.. దాన్ని ఆపేసి సదరు వ్యక్తినే కొనసాగించారు. మరోవైపు, ఒప్పందం ప్రకారం ఎక్సైజ్‌శాఖలో ఉండే ఉద్యోగులకు హీల్ లేబుల్స్ సాంకేతికత, నిర్వహణపై ఆ కాంట్రాక్టరు శిక్షణ ఇవ్వకపోయినా పట్టించుకోలేదు. నిర్వహణపరమైన లోపాలున్నా అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఈ లేబుళ్ల అందజేతపై అధికారులు టెండర్లు పిలిచారు. హీల్ లేబుల్స్, సాంకేతిక పరిజ్ఞానం ఇవ్వటానికి ఆసక్తి ఉన్న ఏజెన్సీలు ప్రతిపాదనలు పంపాలని ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ పిలిచారు. ఏప్రిల్ 30వ తేదీలోపు ప్రతిపాదనలు పంపాలని కోరారు. దేశవ్యాప్తంగా ఇలాంటి సేవలు అందించే ఏజెన్సీలు 15 లోపే ఉన్నాయి. అయితే, ఈ ఏజెన్సీలు ప్రతిపాదనలు పంపినా.. ఏదో ఒక సాకుతో వాటిని పక్కన పెట్టి.. పాత కాంట్రాక్టరుకే మళ్లీ కట్టబెట్టేందుకు ఉన్నతాధికారులు సిద్ధమైనట్లు సమాచారం.

**ఒక లేబుల్ మీద 22 పైసల లాభం** రాష్ట్రంలో ఏటా సగటున 4 కోట్ల కేసుల లిక్కర్, 5 కోట్ల కేసుల బీర్లు విక్రయిస్తారు. 4 కోట్ల లిక్కర్ అంటే.. ఒక కేసులో 24 సీసాల చొప్పున సుమారు 96 కోట్ల సీసాలకు స్టిక్కర్లు వేయాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో బీర్ సీసాలకు లేబుల్ వేయడం లేదు. వాటికి కూడా ఈ ఏడాది నుంచి వేయాలని అధికారులు ప్రతిపాదనలు చేశారు. అది అమలైతే 5 కోట్ల కేసుల బీర్లు.. ఒక్కో కేసుకు 12 సీసాల చొప్పున సుమారు 60 కోట్ల సీసాలకు లేబుల్ వేయాల్సి ఉంటుంది. ప్రతి లేబుల్‌కు ప్రభుత్వం 30 పైసలు చెల్లిస్తుంది. అందులో పన్నులు పోను ప్రతి లేబుల్ మీద కాంట్రాక్టరుకు 22 పైసలు మిగులుతుంది. లిక్కర్, బీరు సీసాలన్నింటినీ కలుపుకుంటే ఈ కాంట్రాక్టు విలువ ఏటా దాదాపు రూ.80 కోట్లు.

# ఏపీలో ఈ-వ్యర్థాల సేకరణకు లైన్ క్లియర్! స్వచ్ఛ ఆంధ్ర, రీ సస్టెయినబిలిటీల ఒప్పందం



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, ప్రాసెసింగ్ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. వ్యర్థాల నిర్వహణ, ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ రంగంలో ప్రముఖ సంస్థ అయిన రీ సస్టెయినబిలిటీ రెల్దాన్‌తో స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్ (ఎస్‌ఏసీ) కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %ు% అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ చర్యలు చేపట్టింది. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచనున్నారు. స్థానిక సమాజాలకు అధికారం ఇస్తూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల్ని శాస్త్రీయంగా సేకరించి, వేరు చేసి, పర్యావరణానికి హాని కలగని విధంగా వినియోగిస్తారు. బాధ్యతాయుత ఈ-వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఎస్‌ఏసీ 5,000 చదరపు అడుగుల గిడ్డంగి వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సమన్వయం చేస్తుంది. సేకరణ కోసం స్వయం సహాయక సంఘాల్ని ప్రోత్సహిస్తుంది. రీ సస్టెయినబిలిటీ రెల్దాన్ తన సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత సమర్థవంతమైన వనరుల పునరుద్ధరణ పద్ధతుల ద్వారా ఈ-వ్యర్థాల్ని నియమాల ప్రకారం, పారదర్శకంగా, సమర్థంగా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం తొలుత విజయవాడలో ప్రత్యేక ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రంతో మొదలవుతుంది. ఆ తర్వాత దశలవారీగా రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు విస్తరిస్తారు. మున్సిపాలిటీలు, ప్రభుత్వ సంస్థలతో కలిసి సమగ్ర ప్రణాళికతో ఈ-వ్యర్థాల్ని సేకరిస్తారు. ఎస్‌ఏసీ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కమిషనర్ %ు% డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ వంటి ప్రముఖుల సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ, "సర్క్యులర్ ఎకానమీ, పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే మార్గదర్శకంగా నిలిపేందుకు ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన ముందడుగు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కేవలం మౌలిక వసతులే కాకుండా పర్యావరణ బాధ్యత, కొత్త ఆవిష్కరణల ఆలోచనల్ని ప్రోత్సహిస్తున్నాం" అని అన్నారు. రీ సస్టెయినబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ సీఈవో మసూద్ మాలిక్ స్పందిస్తూ.. "విసిరేసిన ఎలక్ట్రానిక్స్‌ను వ్యర్థాలుగా కాకుండా సంపదగా భావించే పర్యావరణహిత భవిష్యత్తు కోసం ఈ సహకారం ఒక ప్రారంభం. బాధ్యతాయుత రీసైక్లింగ్, సమర్థవంత వనరుల పునరుద్ధరణ ద్వారా సహజ వనరుల వెలికితీతపై ఒత్తిడిని తగ్గించి, తక్కువ కాలుష్యంతో కూడిన ఆర్థిక వ్యవస్థను నిర్మించవచ్చు. పర్యావరణాన్ని రక్షించేందుకు, వనరుల్ని తిరిగి ఉపయోగంలోకి తెచ్చేందుకు ఎస్‌ఏసీతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది" అని అన్నారు.

# అవినీతి విజిలెన్స్ పై ఆర్టీసీ వేటు

**కడప జోన్‌లో వీ అండ్ ఎస్‌వో రెహమాన్ సస్పెన్షన్.. సహకరించిన 9 మంది సిబ్బందిపైనా చర్యలు**

**విజయవాడలో 'సరదా బుల్లోడు' వీఆర్‌కు**

**వత్తాసు పలికిన ఏడీపైనా విచారణ, చర్యలకు రంగం సిద్ధం**

టాప్ గేర్‌లో అవినీతికి పాల్పడుతోన్న విజిలెన్స్ అధికారులు, సిబ్బందిపై ఆర్టీసీ యాజమాన్యం చర్యలు చేపట్టింది. కింది స్థాయి సిబ్బందిని వేధించి, పీడిస్తోన్న అధికారిని సస్పెండ్ చేసింది. ఈ అవినీతిలో భాగస్వాములై వసూళ్లకు పాల్పడిన విజిలెన్స్ హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను సైతం ఇంటికి పంపించింది. చిన్న ఉద్యోగి నుంచి వితంతువు వరకూ ఎవ్వరినీ వదలకుండా నగదు కవర్లు, నోట్ల కట్టలు తీసుకుంటున్న విజిలెన్స్ అధికారుల్ని భరించలేక కింది స్థాయి సిబ్బంది ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన విజిలెన్స్ మహిళా అధికారి కడప, బెజవాడలో అంతా సవ్యంగా ఉందంటూ నివేదిక ఇచ్చారు. దీంతో బాధితుల ఆవేదనను 'కంచె.. మేస్తోంది' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక ప్రముఖంగా ప్రచురించింది. స్పందించిన యాజమాన్యం నెల్లూరుకు చెందిన మరో అధికారితో పకడ్బందీ విచారణ జరిపించడంతో కడప జోన్ విజిలెన్స్ అధికారుల అరాచకాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి నెలా మామూళ్లు, సెలవు పెడితే డబ్బులు, ఆలస్యమైతే చర్యలు.. రద్దు చేసేందుకు లంచం, ఆఖరికి వితంతువును బ్లాక్ మెయిల్ చేసి రూ.5 లక్షలు గుంజిన వైనం ఆధారాలతో సహా నిరూపితమైంది. ఫోన్లో డబ్బులు అడిగిన వాయిస్ రికార్డుల నుంచి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిన స్క్రీన్ షాట్లు ఆధారాలుగా జతచేసి యాజమాన్యానికి నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా కడప జోన్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ముజిబుర్ రెహమాన్‌ను ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు సస్పెండ్ చేశారు. ఆయనకు సహకరించి అవినీతి అక్రమాల్లో భాగస్వాములైన హెడ్ కానిస్టేబుళ్లు కేవీ రెడ్డి(పులివెందుల), జీవీ గిరి రమణ (గుత్తి), ఆర్.శంకరయ్య(రాజంపేట), కానిస్టేబుళ్లు ఎన్‌పీఎల్ఎన్‌వీ ప్రసాద్(కడప), యూఎన్ఎస రెడ్డి (కదిరి), ఎ.మనోహర్(నంద్యాల), కేఆర్‌సీ రెడ్డి(నంద్యాల), ఆర్ఎంఎస్ నాయక్(కడప బస్టాండ్), పి.శ్రావణ్‌కుమార్(ఆర్టీసీ కడప జోనల్ వర్క్‌షాప)లను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వీరి అవినీతిలో భాగస్వామి అయిన వైద్యురాలు అపర?పైనా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకుంది. ఇదిలాఉండగా విజయవాడ జోన్‌లో ఇదేతరహా వ్యవహారాలు చేస్తోన్న ఎస్‌జేఏ దేవదాసన్ బాధితులు తమగోడు 'ఆంధ్రజ్యోతి' ద ృష్టికి తీసుకొచ్చారు. మద్యం బాటిళ్లకు సైతం ఆయన వేధిస్తున్న తీరు ఆధారాలతో సహా లభించడంతో 'సరదా బుల్లోడు' శీర్షికన వార్త ప్రచురితమైంది. విచారణకు ఆదేశించిన యాజమాన్యం పలు ఆధారాలు లభించడంతో దేవదాసన్‌ను పోస్టు నుంచి తప్పించి ఆర్టీసీ హౌస్‌లో వెయిటింగ్‌లోకి పంపింది. ఏపీఎసఆర్టీసీ చరిత్రలో విజిలెన్స్ అధికారులపై ఇంత భారీస్థాయిలో ఎన్నడూ చర్యలకు ఉపక్రమించని యాజమాన్యం తాజాగా తీసుకున్న నిర?యం పెద్ద చర్చనీయాంశమైంది.

**విజిలెన్స్‌పై ఫిర్యాదుల వెల్లువ..**

మనిషికి కళ్లు, చెవులు ఎంత ముఖ్యమో.. ఒక సంస్థకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతే ముఖ్యం. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా జరిగే సంస్థల్లో ఆ విభాగం మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రతి నెలా రూ.500కోట్ల ఆదాయం ఆర్జించే ఏపీఎసఆర్టీసీలో అదేమీ కనిపించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఐజీ ర్యాంకు ఐపీఎస్ అధికారి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు అధిపతిగా ఉండేవారు. జోన్ల వారీగా డీఎస్పీ ర్యాంకు అధికారులు విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్లుగా ఉండేవారు. అప్పట్లో ప్రతి చిన్న లోపం గుర్తించి నివేదికలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపితే తక్షణమే చర్యలుండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. ఒక అడిషనల్ ఎస్పీ నేత ృత్వంలో విజిలెన్స్ విభాగం నిద్రపోతోంది.

**ఏడీకి రూ.3.50 లక్షలు..**

ఏపీఎస్‌ఆర్టీసీ విజిలెన్స్‌లో ఏడీగా పనిచేస్తున్న మహిళా అధికారిపైనా అవినీతి ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. కడప జోన్‌లో వచ్చిన ఫిర్యాదులపై విచారణకు వెళ్లిన ఆమె అవినీతి అధికారులకు క్లీన్ చిట్ ఇచ్చి చిక్కుల్లో పడ్డారు. పక్కా ఆధారాలు సమర్పించినా ఎందుకు చర్యలు తీసుకోలేదనే చర్చ ఆర్టీసీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. దీంతో యాజమాన్యం విచారణకు ఆదేశించింది. ఒక ఉద్యోగి తొలగింపు వ్యవహారంలో ఆమె రూ.3.5 లక్షలు తీసుకున్నట్లు ఆధారాలు లభించినట్లు తెలిసింది. జిల్లాల్లోని అధికారుల నుంచి మామూళ్లు తీసుకున్నారనే ఆరోపణలపైనా విచారణాధికారులు ఆధారాలు సేకరించి నివేదికతోపాటు యాజమాన్యానికి ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఆమెపై నేడో, రేపో చర్యలు తప్పవనే ప్రచారం ఆర్టీసీ వర్గాల్లో వినిపిస్తోంది.

## వీఐటీ వ్యవస్థాపకుడు.. విశ్వనాథన్‌కు అమెరికా వర్సిటీ డాక్టరేట్



దేశవ్యాప్తంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్య విస్తరణలో విశేష సేవలందించినందుకుగాను 'వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(వీఐటీ) వ్యవస్థాపకులు, చాన్స్‌లర్ డాక్టర్ జి.విశ్వనాథన్‌కు అమెరికాలోని రోచెస్టర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆర్‌ఐటీ) గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శుక్రవారం న్యూయార్క్‌లోని ఆర్‌ఐటీలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ డేవిడ్ సి.మున్సన్, ఉపాధ్యక్షుడు డాక్టర్ ప్రభు డేవిడ్.. విశ్వనాథన్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ వారికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఐటీ ఉపాధ్యక్షుడు శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ కాంచన భాస్కరన్, అంతర్జాతీయ సంబంధాల డైరెక్టర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా విశ్వనాథన్ అమెరికాకు చెందిన మూడు ప్రఖ్యాత యూనివర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. 2009లో వెస్ట్ వర్జీనియా వర్సిటీ, 2024లో స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్ గౌరవ డాక్టరేట్లు ఇవ్వగా, తాజాగా ఆర్‌ఐటీ మరో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

## సైన్యానికి అమ్మవారి దీవెనలుండాలి: కిషన్‌రెడ్డి



దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికులకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని, వారికి ఆత్మస్థైర్యం, శక్తి, విజయం కలగాలని బషీర్‌బాగ్ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు జరిపించారు. "గతంలో పాకిస్థానీ ఉగ్రవాదులు చంపేవాళ్లు.. మనం చచ్చేవాళ్లం. కానీ ఇప్పుడు ప్రధాని మోదీ నాయకత్వంలో చర్యకు రెట్టింపు ప్రతిచర్యగా మన సైనికులు ధైర్యం, సాహసంతో వెళ్లి పాకిస్థాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణ కేంద్రాలను మట్టుబెట్టారు." అని తెలిపారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా... అన్ని వర్గాల వారు మన సైనికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వారికి మద్దతుగా ప్రజలంతా గ్రామగ్రామాన, మండల, జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాలని కిషన్ రెడ్డి కోరారు.

## తిరుమలలో ఆపరేషన్ గరుడ



తిరుమలలో సామాన్యులు బస చేసే యాత్రికుల వసతి సముదాయం-3(పీఏసీ)లో ఆక్టోపస్ బలగాలు శనివారం 'ఆపరేషన్ గరుడ' పేరుతో మాక్‌డ్రిల్‌ను నిర్వహించాయి. అనుకోకుండా ఉగ్రవాదులు భక్తులను బంధి స్తే వారిని ఎలా రక్షించాలి, ఉగ్రవాదులను ఎలా అంతమొందించాలనే అంశాలపై అవగాహనకు ఈ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ముందుగా ఉగ్రవాదుల వేషధారణలో నలుగురు 'పాకిస్థాన్ జిందాబాద్, జీహాద్' అం టూ ఆయుధాలతో భవనంలోకి ప్రవేశించారు. వెంటనే విజిలెన్స్ సిబ్బంది ఆక్టోపస్ బేస్‌క్యాంపకు సమాచారమిచ్చారు. వారు ఆయుధాలతో ఘటనాప్రాంతానికి చేరుకున్నారు. ముందుగా భవనం బ్లూప్రింట్‌ను పరిశీలించి బ ృందాలుగా విడిపోయారు. భవనం వెనుకభాగం నుంచి 2 బ ృందాలు, ముందు నుంచి మరో బ ృందం భవనంలోకి ప్రవేశించాయి. క్షణ?ంగా తనిఖీ చేస్తూ ముందుకు సాగిన క్రమంలో 3 హాళ్లలో నక్కి ఉన్న ఉగ్రవాదులను అంతం చేశారు. సుమారు గంటన్నరపాటు ఈ డ్రిల్‌ను నిర్వహించారు.

## కశ్మీర్ నుంచి ఢిల్లీకి ఏపీ విద్యార్థులు


**ఏపీ భవన్‌కు చేరుకున్న 41 మంది**

భారత్, పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో కశ్మీర్‌లో చదువుతున్న ఏపీ విద్యార్థులు తిరిగి వచ్చేస్తున్నారు. 41 మంది విద్యార్థులు శనివారం ఢిల్లీలోని ఏపీ భవన్‌కు చేరుకున్నారు. వీరిలో ఐదుగురు ఏపీలోని తమ స్వస్థలాలకు పయనమయ్యారు. కశ్మీర్ నుంచి ఢిల్లీ చేరుకున్న విద్యార్థులకు ఏపీ భవన్ వసతి, భోజన, రవాణా సదుపాయాలను కల్పిస్తోంది. పాక్ సరిహద్దు రాష్ట్రాల్లోని తెలుగు వారికి సాయం చేసేందుకు ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయం కోసం 011-23387089, 9871999430, 9871999053 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని అధికారులు సూచించారు.



# ఉగ్రభూత పీచమణచగా

"పొరుగుదేశం నుంచి వచ్చి మన ఇంట్లో మనల్ని కొట్టి వెళితే చర్చలు అంటూ ప్రేమలేఖలు రాయడమేమిటి? మన మంత్రి అమెరికా వెళ్లి మా మీద దాడి జరిగిందని అక్కడ ఏడవడమేమిటి? ఎవరికి ఎలా సమాధానం చెప్పాలో అలాగే చెప్పాలి!"... గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక టీవీ షోలో చేసిన వ్యాఖ్యలు ఇవి! "అంతర్జాతీయ ఒత్తిళ్లను కూడా ద ృష్టిలో పెట్టుకోవాలిగా!" అని టీవీ వ్యాఖ్యాత అన్నప్పుడు "వంద కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంపై ఒత్తిళ్లు ఏమిటి?" అని కూడా మోదీ బదులిచ్చారు. ఇప్పుడు దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ దేశ భద్రతను తన చేతుల్లోకి తీసుకున్నారు. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధం చేసి ప్రతి దాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరు ఇంటా బయటా ఆయన ప్రతిష'ను అమాంతం పెంచింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరూ ప్రతీకార వాంఛతో రగిలిపోయారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతి దాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనం! అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించిందా... లేదా మరేదైనా రూపంలో శరణుకోరిందా అనేది ప్రస్తుతానికి తెలియదు కానీ... శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామమే! అయితే... పాకిస్థాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం స ృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతుడిగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. నాడు ఇందిర.. నేడు మోదీ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన రాత్రి పాకిస్థాన్ గడ్డపై తిష'వేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందరాలేలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. మన దేశం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసింది. అప్పుడే పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిరపేంచింది. మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెండుసార్లు పాకిస్థాన్‌తో, ఒకసారి చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. 1971 తర్వాత భారత్%--%పాక్ మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటం, స్వల్ప స్థాయిలో దాడులు చేసుకోవడం మినహా పూర్తి యుద్ధం జరగలేదు. 1971లో జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు అరవై ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా పూర్తిగా తెలియదు. అప్పుడు దేశ మంతటా బ్లాక్ ఔట్ పాటించారు. సైరన్ మోతలతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతికారు. అప్పుడు దివంగత ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉండగా ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉన్నారు. ఇద్దరూ శక్తిమంతమైన నాయకులే! 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ప్రపంచ దేశాలపై ఎల్లకాలం అమెరికా పెత్తనం చేయడమేమిటి? మనమెందుకు ఆ పని చేయకూడదు? అని చైనా తలపోస్తోంది. అమెరికాను తప్పించి ఆ స్థానంలో తాను పెద్దన్న పాత్రను పోషించాలని చైనా భావించడం వల్ల అమెరికాకూ చైనాకూ పొసగడం లేదు. మరో వైపు భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా... శుక్రవారంనాడే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. అంతర్జాతీయంగా ఎవరి ప్రయోజనాలు వారికి ఉంటాయి. రష్యా%--%ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా ఉభయ దేశాలూ నష్టపోయాయి. రష్యాకు తిరుగులేని సైనిక శక్తి, ఆయుధ సంపద ఉన్నప్పటికీ... పశ్చిమ దేశాలు, ముఖ్యంగా అమెరికా అండతో ఉక్రెయిన్ ఎదురొడ్డి నిలబడగలుగుతోంది. రష్యాతో తలపడటానికి అవసరమైన సహాయం కోసం ఉక్రెయిన్ తమ దేశంలోని సహజ వనరులు, ముఖ్యంగా ఖనిజ సంపదపై హక్కులను అమెరికాకు ధారాదత్తం చేయాల్సి వచ్చింది. మరోవైపు రష్యా కూడా పూర్వం ఉన్నట్టుగా ఆర్థికంగా పటిష'ంగా లేదు. మొత్తం మీద ఈ యుద్ధం వల్ల బలవంతుడు, బలహీనుడు కూడా నష్టపోయారు%--%నష్టపోతున్నారు. ఆర్థిక... వాణిజ్య... యుద్ధం! యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమతులు కూడా పెరిగాయి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండో పర్యాయం బాధ్యతలు చేపట్టిన తర్వాత వివిధ దేశాలపై




సుంకాలను పెంచడంతో ప్రపంచ దేశాలు అల్లాడిపోయాయి. ప్రపంచీకరణ ఫలితం ఇది. గతంలో ఉంటే తినేవాళ్లం, లేకుంటే పస్తులు ఉండేవాళ్లం. ఇప్పుడు పరిస్థితి వేరు. అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. త ృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలనుకుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. కులమతాలతో సంబంధం లేకుండా దేశ ప్రజల భావోద్వేగాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. దుష్ట కుట్రల పాక్... ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కూడా బావుకుంటున్నది ఏమీ లేదు. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు మనల్నే కాటేస్తుంది. పాకిస్థాన్‌కు కూడా ఈ పరిస్థితి ఎదురవుతోంది. భారత్ చర్యలవల్ల బంగ్లాదేశ్ పేరిట తమ భూభాగాన్ని కోల్పోవలసి రావడంతో పాక్ ప్రజలకు మన దేశంపై కోపం ఉంది. దీన్ని ఆసరాగా తీసుకొని ఉగ్ర సంస్థలు పుట్టుకొచ్చాయి. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు స ృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష' వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. పాకిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం కంటే మిలటరీనే శక్తిమంతమైనది. సైన్యాన్ని ధిక్కరించి పాక్ ప్రధానమంత్రులు పదవిలో కొనసాగలేరు. గతంలో ఎంతో మంది సైన్యాధ్యక్షులు ప్రధానమంత్రులను తొలగించి పాలనా పగ్గాలు చేపట్టడం చూశాం! అదే సమయంలో ఉగ్రవాద సంస్థలను కాదని స్వతంత్రంగా వ్యవహరించే పరిస్థితి సైన్యానికి కూడా లేదు. సైన్యాన్ని ఉగ్రవాదులు తమ అదుపులో పెట్టుకోగా, ప్రభుత్వాలను సైన్యం తన అదుపులో పెట్టుకుంటోంది. స్థూలంగా పాక్ పరిస్థితి ఇది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ప్రపంచ దేశాలు, ముఖ్యంగా భారత్ కోరుతున్నట్టు ఉగ్రవాదులకు సహాయ సహకారాలను నిలిపివేసే పరిస్థితి పాక్ ప్రభుత్వాలకు ఉందా? అంటే లేదు అనే చెప్పాలి. ఉగ్రవాదులను కట్టడి చేయాలనుకుంటే ఆ ప్రభుత్వాలకు మనుగడ ఉండదు. కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి ఉంది. ఫలితంగా పాకిస్థాన్ అన్ని విధాలుగా కునారిల్లుతోంది. ఆ దేశం ఆర్థికంగా దివాలా అంచున ఉంది. బయటి నుంచి ఆర్థిక సాయం అందని పక్షంలో పాక్ కుప్పకూలిపోతుంది. అయినా, ఉగ్రవాదులను ధిక్కరించలేని స్థితి. పాక్‌లో ప్రజా ప్రభుత్వం నిమిత్తమాత్రం. ఆర్థిక సంక్షోభం ఒకవైపు %--% అంతర్గత పోరు మరోవైపు ఆ దేశాన్ని కుంగదీస్తున్నప్పటికీ ఉగ్రవాదులకు పట్టదు. మతపరమైన ఉన్మాదంతో ఊగిపోతున్నారు. పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం భూ భాగమైన బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడాలని కోరుకుంటోంది. ఇందుకోసం బలూచీలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. ఆమె కంట కన్నీరొలికితే... మనది పుణ్య భూమి! ఇప్పుడు మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేశారు. పురాణాల నుంచి నేటి వరకు స్త్రీల కన్నీటి కారణంగానే యుద్ధాలు జరిగాయి. నాడు ద్రౌపది వల్ల పాండవులు%--%కౌరవుల మధ్య కురుక్షేత్ర యుద్ధం, సీత కోసం రామ రావణ యుద్ధం జరిగాయి. పుణ్య స్త్రీ కన్నీటికి ఎంతో మహిమ ఉంటుందని నమ్మే దేశం ఇది. ఇప్పుడు పసుపు కుంకుమలు పోగొట్టుకున్న ఆడపడుచులకోసం 'ఆపరేషన్ సిందూర్' మొదలైంది. పహల్గాంలో ఉగ్రవాదుల చర్య అత్యంత హేయమైనది. అందువల్లే ఈ దారుణాన్ని ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. పాక్‌కు మద్దతు ఇస్తున్న చైనా కూడా ఈ దుశ్చర్యను ఖండించక తప్పలేదు. ప్రపంచ చరిత్రలో ఉగ్రవాదంగానీ, తీవ్రవాదంగానీ సఫలమైన దాఖలాలు లేవు. బుల్లెట్లను, హింసను నమ్ముకున్న వారు వాటికే బలయ్యారు. అల్‌ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌కు ఏ గతి పట్టిందో చూశాం! ఐసిస్‌ను ప్రారంభించిన వారికి కూడా అదే గతి పట్టింది. ఈ రెండు సంస్థలూ తమ హింస ద్వారా కొంతకాలం పాటు ప్రపంచానికి కంటి మీద కునుకు లేకుండా చేశాయి. చివరకు కాలగర్భంలో కలసిపోయాయి. ఈ రెండు సంస్థలూ, వాటి అధిపతులతో పోల్చితే మసూద్ అజర్‌లాంటి వాళ్లు ఎంత? హింసను నమ్ముకున్న తీవ్రవాదం పరిస్థితి కూడా ఇదే! శ్రీలంకలో తమిళులు అధికంగా నివసించే జాఫ్నా తదితర ప్రాంతాలను తమిళ ఈలం పేరిట విడగొట్టాలన్న డిమాండ్‌తో ఎల్టీటీఈని ప్రారంభించిన ప్రభాకరన్ చివరకు సైన్యం చేతిలో హతుడయ్యారు. ఆత్మాహుతి దళాల సంస్కృతిని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. ఎల్టీటీఈకి చెందిన ఆత్మాహుతి దళమే మన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీని పొట్టనబెట్టుకుంది. ఖలిస్థాన్ ఉద్యమాన్ని ప్రారంభంలో పరోక్షంగా ప్రోత్సహించిన ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చివరికి ఖలిస్థాన్ వాదాన్ని నరనరాన జీరి?ంచుకున్న తన సొంత అంగరక్షకుల తుపాకీ నుంచి వెలువడిన తూటాలకే బలయ్యారు. పాకిస్థాన్‌లో కూడా మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో వంటి వారు ఉగ్రవాదుల తుపాకీ గుళ్లకు బలయ్యారు. తీవ్రవాదాన్నే తీసుకుందాం! ఐదు దశాబ్దాల క్రితం అప్పుడు నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తీవ్రవాదాన్ని నమ్ముకుని మావోయిస్టు పార్టీ పురుడు పోసుకుంది. కాలక్రమంలో ఎంతో మంది ఎమ్మెల్యేలు, మంత్రులను హతమార్చారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం అనే సిద్ధాంతానికి తావు ఉండటం లేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై యుద్ధం ప్రకటించింది. దీంతో ప్రధాన జనజీవన స్రవంతికి దూరమై అడవులకే పరిమితమైన మావోయిస్టులకు ఊపిరి సలపడం లేదు. తమ ఉనికిని కాపాడుకునేందుకు శాంతి చర్చల ప్రతిపాదనను తెరమీదకు తెస్తున్నారు. ఆరు నెలల పాటు కాల్పుల విరమణకు సైతం సిద్ధం అని ప్రకటించాల్సిన పరిస్థితి. అయినా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మావోయిస్టులపై పోరాటాన్ని ఆపే పరిస్థితి లేదు. ఉగ్రవాద సంస్థలైనా, తీవ్రవాద సంస్థలైనా అంతిమంగా కనుమరుగు కావాల్సిందే! ఉగ్రవాదులు, తీవ్రవాదుల ఆలోచనల్లో హేతుబద్ధత ఉండదు. వారి వాదన తర్కానికి అందదు. ఉగ్రవాదులనే తీసుకుందాం. పవిత్ర యుద్ధం 'జీహాద్' అంటూ భారత్ పైకి తుపాకులు ఎక్కుపెట్టారు. మత ప్రాతిపదికన చేసే యుద్ధం పవిత్రమైనది ఎలా అవుతుంది? హింసను నమ్ముకోమని ఇస్లాం చెప్పలేదే! అమాయకులను పొట్టనపెట్టుకోమని అల్లా చెప్పలేదే? సాటి మానవుడిని ప్రేమించమని, సాయపడమనే ఏ మతమైనా చెబుతుంది. ఖురాన్ కూడా ఇదే చెబుతుంది. మరి ద్వేషానికి తావెక్కడ? పహల్గాంలో జరిగిందేమిటి? ఉగ్రవాదుల చేతిలో చనిపోయినవారు చేసిన పాపం ఏమిటి? వారు ఏ హాని చేశారు? మతం అడిగి మరీ చంపడమా? ఈ దుశ్చర్యను ఇస్లాం సమర్థిస్తుందా? ఎన్నటికీ కాదు! నిజంగా ఇస్లాంను ఆచరించేవారు ఇతరులకోసం ప్రాణాలను ఇస్తారు కానీ ప్రాణాలను తీయరు. ఉగ్రవాదులకు వారి నాయకులు నూరిపోస్తున్నది ఏమిటి? 'పవిత్ర యుద్ధంలో మీరు చనిపోతే స్వర్గానికి వెళతారు. అక్కడ అందగత్తెలు మీ సొంతం. సకల భోగాలూ అనుభవించవచ్చు' అని చెబుతారు. హిందూ మతంలో కూడా స్వర్గంలో రంభ, ఊర్వశి, మేనకలు ఉంటారని చెబుతారు. అలా అని అమాయకులను చంపితే వారు మీకు సొంతం అవుతారని ఎవరూ చెప్పడం లేదే! ఖురాన్‌లో కూడా అమాయకులను చంపితే స్వర్గం ప్రాప్తిస్తుందని చెప్పలేదు. రంజాన్ మాసంలో ముస్లింలు తమ సంపాదనలో పది శాతం పేదలకు దానం చేయాలని ఖురాన్‌లో చెప్పారు. అంటే భూమిపై పుణ్య కార్యాలు చేసినప్పుడే స్వర్గ ప్రాప్తి లభిస్తుందనే కదా చెప్పింది! అన్నెం పున్నెం ఎరుగని వారిని చంపితే స్వర్గం కాదు కదా, భూమిపైనే నరకం ప్రాప్తిస్తుంది. జమ్మూ కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల కంటే స్వర్గం అందంగా ఉంటుందా? భూతల స్వర్గాన్ని కళ్లెదురుగా పెట్టుకొని ఉందో లేదో తెలియని స్వర్గం కోసం పాకులాడటం మూర?త్వం కాదా? జమ్మూ కశ్మీర్‌లో శాంతిభద్రతలు అదుపులోకి రావడం వల్ల మన దేశం నుంచే కాకుండా విదేశాల నుంచీ పర్యాటకులు తరలివస్తున్నారు. కళ్లెదుటే కనువిందు చేస్తున్న కశ్మీరీ అందాలను ఆస్వాదించడానికి వస్తున్న పర్యాటకుల వల్ల స్థానిక ముస్లింలు లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. పహల్గాం సంఘటనతో ఉపాధి కోల్పోయిన వారిలో ముస్లింలే అధికంగా ఉన్నారు కదా? ఉగ్ర మూకలు వారి కుటుంబాలను ఆదుకుంటాయా? ఉగ్రవాదం అనే మతిలేని చర్యలకు పాల్పడుతూ, అమాయకులను పొట్టనపెట్టుకుంటూ అర్థంతరంగా ప్రాణాలను కోల్పోతున్నది కూడా ఉగ్రవాదులే. జమ్మూ కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లో శాంతి, సామరస్యం వెల్లివిరిస్తే ప్రపంచ నలుమూలల నుంచీ పర్యాటకులు వస్తారు. స్విట్జర్లాండ్‌కు బదులుగా ఈ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. పర్యాటకుల సంఖ్య పెరిగే కొద్దీ స్థానిక ప్రభుత్వాలకు ఆదాయం పెరిగి, ఆ ప్రాంతాన్ని స్వర్గధామంగా అభివ ృద్ధి చేయవచ్చు. అప్పుడు స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి కదా? అలాంటప్పుడు ఉందో లేదో తెలియని స్వర్గం కోసం హింసను నమ్ముకోవడం ఏమిటి? భారత్%--%పాక్ ఒక్కటిగా నిలిస్తే ప్రపంచాన్నే శాసించగలవు. శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగవచ్చు. అలా జరిగే అవకాశం ఉన్నందునే బ్రిటిష్ పాలకులు పోతూ పోతూ ఉభయ దేశాలలో మత విద్వేష బీజాలు నాటారు. ఇప్పుడు ఆ విద్వేషాలే కాలనాగులై మాతృ దేశాలకే అపకారం చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో మ ృతి చెందిన ఉగ్రవాదులకు పాక్ సైన్యం అధికారికంగా అంత్యక్రియలు జరిపించి ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబడింది. అంత్యక్రియలకు హాజరు కాని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఉగ్రవాదుల నుంచి హుకుం వచ్చి ఉంటుంది. దాయాది దేశాల మధ్య యుద్ధం ఎందుకని ప్రశాంతంగా ఆలోచిస్తే ఏ సమస్యా ఉండదు. పాకిస్థాన్‌ను ఇప్పుడు ఉగ్రవాదులు పాలిస్తున్నారు. కాబట్టే విచక్షణారహితంగా వ్యవహరిస్తున్నారు.

# ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం

**ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన కారు**

**మంటలు చెలరేగి కారులో ఇద్దరు వ్యక్తుల సజీవదహనం**

**ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరి మృతి**

**పెద్ద అంబర్‌పేట్ ఔటర్ జంక్షన్ సమీపంలో ఘటన**



పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగురోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు కారులో సజీవదహనమయ్యారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మ ృతి చెందాడు. శుక్రవారం అర్ధరాత్రి పెద్ద అంబర్‌పేట్ ఔటర్ జంక్షన్ గండిచెరువు రోడ్డు బ్రిడ్జి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తాడ్‌బన్ బహదూర్‌పుర హెచ్‌బీ కాలనీకి చెందిన వ్యాపారి రితేశ్‌కుమార్ అగర్వాల్ కుమారుడు దీపేశ్‌కుమార్ (23) శుక్రవారం రాత్రి 11 గంటలకు స్నేహితులను కలిసి వస్తానని ఇంట్లో చెప్పి టాటా కార్వ్ కారు తీసుకుని బయటకు వెళ్లాడు. వీటీసీ విజయనగర్ కాలనీకి చెందిన సంచయ్(22), మూసాపేట్‌కు చెందిన ప్రియాన్ష్ మిట్టల్(23)తో కలిసి కారులో బయలుదేరారు. వీరు ఓఆర్ఆర్ మీదుగా శంషాబాద్ నుంచి ఘట్‌కేసర్ వైపునకు వస్తూ.. అర్ధరాత్రి 2 గంటలకు పెద్ద అంబర్‌పేట్ ఔటర్ జంక్షన్ సమీపంలోని గండిచెరువు రోడ్డు బ్రిడ్జి వరకు చేరుకున్నారు. ఆ సమయంలో ఓ బొలెరో వాహనం ఓఆర్ఆర్‌పై రోడ్డు పక్కన ఆగి ఉంది. దీపేశ్ దీనిని గమనించకపోవడంతో అతడు నడుపుతున్న కారు.. బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బొలెరో 100 మీటర్ల దూరం వరకు ముందుకు దూసుకెళ్లింది. ఆ వెంటనే కారులో నుంచి మంటలు చెలరేగి రెండు వాహనాలకు అంటుకున్నాయి. కారు ముందు సీట్లో కూర్చున్న దీపేశ్, సంచయ్ అందులో ఇరుక్కుపోవడంతో మంటల్లో సజీవదహనమయ్యారు. మంటల్లో కారు తగులబడుతుండడాన్ని గమనించిన వాహనదారులు కారు వెనుక సీట్లో ఉన్న ప్రియాన్ష్‌ను బయటకు లాగి.. ఎల్‌బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మ ృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. కాగా, మంటల్లో రెండు వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. అయితే ఈ ప్రమాద ఘటనకు ముందు అక్కడ ఓ పండ్ల వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టినట్లు, దీంతో ఆ వాహనదారుకు సహాయం చేసేందుకు బొలెరో డ్రైవర్ వాహనాన్ని పక్కన ఆపి వెళ్లినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లిక్కర్ బాస్‌ల కోసం సిట్ వేట

**3 రాష్ట్రాల్లో ముమ్మర గాలింపు.. అజ్ఞాతంలోనే**

**ధనుంజయ్ రెడ్డిధనుంజయ్‌రెడ్డి,**

**కృష?మోహన్‌రెడ్డి, గోవిందప్ప**

**హైకోర్టులో ముందస్తు బెయిల్‌పై విచారణ 13న**

**దీంతో నేడు సిట్ ముందుకు రావడం డౌటే**

వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో బాస్‌ల కోసం సిట్ అధికారులు వేట కొనసాగిస్తున్నారు. ఈ కేసులో అత్యంత కీలకమైన ముగ్గురి కోసం సిట్ అధికారులు ముమ్మరంగా గాలిస్తున్నారు. మాజీ సీఎం జగన్‌కు బంటుగా వ్యవహరించిన క ృష?మోహన్‌రెడ్డి, అప్పటి కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, భారతీ సిమెంట్స్ ఆర్థిక లావాదేవీలు చక్కబెట్టే ఆడిటర్ బాలాజీ గోవిందప్ప కోసం ప్రత్యేక బ ృందాలు మూడు రాష్ట్రాల్లో వెతుకుతున్నాయి. ఏపీ, తెలంగాణ, కరా?టకలో ఎక్కడ దాక్కున్నారనే విషయంపై సమాచారం సేకరిస్తున్నారు. రూ.3వేల కోట్లకు పైగా జరిగిన ఈ మద్యం కుంభకోణంలో ఈ ముగ్గురినీ ఆదివారం విచారణకు రమ్మని సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లో వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఉదయం నోటీసులు అందజేశారు. ఈ కుంభకోణంలో కింగ్ పిన్‌గా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి, విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డితో కలిసి అన్ని స్థాయిల్లోనూ వీరు చర్చలుజరిపారు. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు సేకరించిన సిట్ అధికారులు రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి(ఏ-31), జగన్ ఓఎస్డీ క ృష?మోహన్ రెడ్డి(ఏ-32), ఆడిటర్ బాలాజీ గోవిందప్ప(ఏ-33)ను నిందితుల జాబితాలో చేర్చారు. దీంతో అప్రమత్తమైన ముగ్గురూ మొదట హైకోర్టును ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించారు. అయితే, వారికి ఆయా కోర్టుల్లో ఎలాంటి ఉపశమనం లభించలేదు. దీంతో సిట్ అధికారులు ఎప్పుడైనా అరెస్టు చేయొచ్చనే అనుమానంతో మరోసారి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ నెల 13న హైకోర్టులో పిటిషన్‌పై విచారణ ఉన్నందున 11న సిట్ ముందుకు వస్తారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురి కోసం గాలిస్తున్న సిట్ అధికారులు శనివారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. వనస్థలిపురంలోని నారాయణరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడకు వెళ్లారు. అదేవిధంగా బంజారా హిల్స్‌లోని రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీధర్ రెడ్డి ఇంట్లోనూ సోదాలు చేశారు. పంజాగుట్టలోని ధనుంజయ్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన ఇంట్లో ఉన్నారా.? అని ఆరా తీశారు. గుంటూరు జిల్లా తాడేపల్లి, కడప, బెంగళూరులోనూ లిక్కర్ బాస్‌ల గురించి ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ ముగ్గురు నోరు విప్పితే అంతిమ లబ్ధిదారు విషయం వెలుగులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ పెద్దలు ఆ ముగ్గురినీ అజ్ఞాతంలోకి పంపినట్లు సిట్ వర్గాలు అనుమానిస్తున్నాయి.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com